తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
3-6-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 123, పేజీలు : 12 వెల : 6.50





శుక్రవారం గుంటూరు యంత్రసేవా పథకంలో భాగంగా ట్రాక్టర్ నడుపుతున్న సిఎం జగన్

# గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చాం

≫ పేరుతో ప్రారంభించామని తెలిపారు. ఆ పరిధిలో 3,800 ట్రాక్టర్లు, 391 కంబైన్డ్ హార్వెస్టర్లను, 22,580 ఇతర యంత్రాలను వ్యవసాయ పనిముట్లు ఇంతకుముందు పంపిణీ చేశామన్నారు. ఇవాళ చేస్తున్న ఈ కార్యక్రమం ద్వారా మిగిలిన మరో 3,919 ఆర్బీకే స్థాయిలో , 100 క్లస్టర్ స్థాయి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో 2,562 ట్రాక్టర్లు, 100 కంబైన్డ్ హార్వెస్టర్లతోపాటు 13,573 ఇతర యంత్రాలను కూడా ప్రతి ఆర్బీకే స్థాయిలో అందుబాటులో ఉండేలా ఇవాళ జెండా ఊపి ప్రారంభించటం జరిగిందన్నారు. ప్రతి ఆర్బీకే స్థాయిలో రూ.15లక్షలు కేటాయించి, అక్కడ ఎటువంటి యంత్రాలు కావాలో ఆ రైతులను నిర్ణయించమని చెప్పి, వారు ఎంపిక చేసిన దాని ప్రకారం , వారి అవసరాల మేరకుయంత్రాలను తీసుకువచ్చామన్నారు. అదేవిధంగానే 491 క్లస్టర్ స్థాయిలో వరి బాగా పండుతున్న చోట కంబైన్డ్ హార్వెస్టర్లను తీసుకువచ్చామని తెలిపారు. ఒక్కో క్లస్టర్ స్థాయిలో రూ.25లక్షలు ఖర్చు చేసి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. రూ.1,052 కోట్లు ఖర్చుచేసి ఆర్బీకేల పరిధిలో ఇవన్నీ తీసుకొచ్చామని వివరించారు. గ్రూపులుగా ఫామ్ అయిన రైతులు కేవలం 10శాతం డబ్బులు కడితే చాలని, 40శాతం ప్రభుత్వ సబ్సిడీ కింద ఇచ్చి, మిగిలిన 50శాతం లోన్ల కింద ఆర్బీకేల పరిధిలో ఉన్న రైతులకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. దీని కోసం ఆర్బీకే స్థాయిలో ఏరైతు అయినా వాడుకునేందుకు వీలుగా అతితక్కువ అద్దెతో ఇవన్నీ వారికి అందుబాటులోకి ఉండేందుకు వైఎస్సార్ యంత్రసేవా యాప్ను కూడా అందుబాటులోకి తెస్తున్నామన్నారు. వీటివలన 15రోజులు ముందుగానే యంత్రాలు బుక్ చేసుకోవచ్చని,యంత్రసేవలుఆర్బీకే పరిధిలో అందుబాటులోకి వచ్చాయన్నారు. మళ్లీ అక్టోబర్లో 7లక్షలమంది రైతులకు మంచి చేస్తూ వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు (స్ప్రేయర్లు, టార్పాలిన్లు, వీడర్లు పంపిణీ చేయనున్నామని పేర్కొన్నారు.

**గుంటూరులో సీఎంకు ఘనస్వాగతం:** శుక్రవారం గుంటూరుకు విచ్చేసిన సిఎం జగన్కు పోలీసు పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన హెలిపాడ్వద్ద ఘన స్వాగతం లభించింది.. మంత్రులు విడదల రజని, మేరుగ నాగార్జున, అంబటి రాంబాబు, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ, ఎంపిలు నందిగం సురేష్, లావు శ్రీకృష్ణదేవరాయలు,గుంటూరు జడ్పీ చైర్పర్సన్ హెనీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్రెడ్డి, గుంటూరురేంజ్ ఐజి జి.పాల్రాజ్, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, లేళ్ల అప్పిరెడ్డి, కెఎస్ లక్ష్మణరావు, కల్పలతారెడ్డి, చంద్రగిరి ఏసురత్నం, ముసునూరు హనుమంతరావు, గుంటూరు మేయర్కావటి మనోహర్నాయుడు,రాష్ట్ర సమాచార కమిషన్ కమ్యూనర్ వర్ధన్, ఎమ్మెల్యేలు మేకతోటి సుచరిత,మొహమ్మద్ ముస్తఫా,మద్దాలి గిరిధర్, అన్నాబత్తుని శివకుమార్, ఆళ్ల రామకృష్ణారెడ్డి, నంబూరి శంకరరావు, కిలారి వెంకట రోశయ్య, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, డిసిఎమ్మెస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు సజీల, బాల వజ్రబాబు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, వైకాపా నేతలు మోదుగుల వేణుగోపాల్రెడ్డి, కత్తెర సురేష్, గులాం రసూల్, నూరి ఫాతీమా పుష్పగుచ్చాలు అందించి సిఎంకు సాదరంగా స్వాగతం పలికారు. చుట్టుగుంట సభాస్థలి వద్ద డిప్యూటీ సిఎం, మైనారిటీశాఖ మంత్రిఅంజాద్ బాషా, శాసనసభ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి,వ్యవసాయశాక ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ హరికిరణ్,శాసనమండలి సభ్యుడు తలశిల రఘురామ్, జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, అడిషనల్ ఎస్పీ సుప్రజ తదితరులు స్వాగతం పలికారు.

# ప్రత్యేక కార్యాచరణ

≫ పాలిటెక్నిక్, జీఎజెడ్,వాన్ హాల్ లారెన్స్టన్ యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్,డిపార్టుమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్మెంట్ భాగస్వామ్యాన్ని తీసుకున్నట్లు వివరించారు.మరో 23 ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యం వారితో ఎంఓయూలకు సిద్ధమయ్యామన్నారు.మరో 35 సంస్థలతో చర్చలు నడుస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమవరంగా తెలిపారు.ల్యాబ్ ఏర్పాట్లు, పాఠ్యప్రణాళికలో వీరి సహకారం తీసుకుంటు న్నామన్నారు.ఎంఓయూలకు సిద్ధమైన వాటిలో డెల్, హెచ్పీ,టీసీఎస్, ఐబీఎం,బియోకాన్,టాటా తదితర కంపెనీలు ఉన్నాయన్నారు.ప్రపంచం మారుతుందన్నారు.సమాచార సాంకేతిక రంగంలో మార్పులు వస్తున్నాయి.వాణిజ్యరంగంలో పోటీతత్వం పెరుగుతుంది.ఈ పరిస్థితిని తట్టుకుని మనం శక్తివంతంగా నిలబడాలంటే నూతన ఆవిష్కరణలు,ఆలోచనా విధానాలు,సృజనాత్మక అవసరమన్నారు.నైపుణ్యతను వృద్ధి చేసుకోవడానికి విద్యార్థి,యువతకు మంచి శిక్షణ అవసరమన్నారు.ఆ దిశలో అన్ని అవశ్యక కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి ఇప్పటి వరకు ఈ దిశలో మనం ఎలా అడుగులు ముందుకు వేస్తున్నామనే అంశంపై నిరంతరం పునసమీక్ష జరగాల్సి వుందన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ద్వారా సమాచారాలు ద్వారా లభించిన వివరాల మేరకు సీఎం జగన్ అధికార యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు.ఆ క్రమంలోనే నైపుణ్యాభివృద్ధి కళాశాలలను అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు చేపట్టిన కార్యచరణ వేగవంతంగా అమలు చేయాలని సూచిస్తున్నారు.ఈ కళాశాలలు అందుబాటులోకి వస్తే ఉపాధి,ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని సీఎం అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు.ఈ దిశలో మౌలిక సదుపాయాలు,పాఠ్యప్రణాళికలు తక్షణ ప్రతిపాదిక పూర్తి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆయా రంగాలకు చెందిన అధికారులకు నేరుగా ఆదేశాలు జారీ చేసారు.స్కిల్,కమ్యూనికేషన్ టెక్ ప్లేస్ ప్లేస్ సంబంధించి చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చిన ప్రత్యేకంగా శిక్షణతీసుకునే వనిలేకుండా ,డిగ్రీలో లక్ష్య పాఠ్యాంశాలకు అనుగుణంగా విద్యార్థి అవస రమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి వీలు చిక్కుతుందన్నారు.. రాష్ట్రంలో రానున్న నాలుగేళ్లలో గణనీయంగా ఉపాధి,ఉద్యోగావకాశాలను మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశలోనే మనం ఒక కార్యచరణ ప్రణాళికను రూపొందించుకున్నామన్నారు. పారిశ్రామికాభివృద్ధి దృక్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.నూతన పారిశ్రామిక విధానాన్ని ఉపాధి అవకాశ కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత,పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచుకుని మాత్రమే రూపకల్పన చేసామన్నారు.ఈ ప్లాన్ కర్తవంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పన దిశలో ప్రభావితంగా ఉంటుందన్నారు.ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడులు ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు సీఎం జగన్కు తెలిపారు.మౌలిక సదుపాయాలు,నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు,మనకు ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుందా మన్నారు,రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ముందుకు నడిపిద్దామని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.టెక్నికల్గా పలు ఇన్నోవేషన్స్ జరగాలన్నారు.ఆ దిశలో విద్యార్థుల ఆలోచనా సరళిలో మార్పుకు కళాశాల విద్యలో పాఠ్యప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు.హైఎండ్ స్కిల్స్తో పాటు ప్రతి కాలేజీలో ఏసీలు,ప్లంబింగ్,భవన నిర్మాణం తదితర పనులపైన యువతకు శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసారు.

# పోలవరం పూర్తి

≫ అనుసంధానంతో రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్ళు ఇచ్చే వీలుందన్నారు.రూ.64వేల కోట్లు ఖర్చుతో సాగునీటి ప్రాజెక్టు చెపట్టామన్నారు.తమ హయంలోనే పోలవరం ప్రాజెక్టు 72శాతం పూర్తి చేసామన్నారు.సమస్యలన్నింటిని పరిష్కరిస్తూ ప్రాజెక్టును పరుగెత్తించామన్నారు.ప్రతి సోమవారం పోలవరంగా మార్చామన్నారు.టీడీపీ అధికారంలో ఉండి ఉంటే 2020 జూన్ నాటికి పోలవరం పూర్తయ్యేదన్నారు.2025కు ప్రాజెక్టు పూర్తవుతుందని చెబుతున్నారంటే ప్రాజెక్టు నిర్మాణం పట్ల సీఎం జగన్కు ఎంత శుద్ధి ఉందో ఆలోచించాలన్నారు.వచ్చే ఎన్నికల్లో తామే అధికారంలో వస్తామన్నారు.ఈ సమావేశంలో ఆయా అంశాలకు సంబంధించి తమ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధికి సంబంధించిన పత్రాలను, మేనిపెస్టోను ప్రదర్శించారు.



శుక్రవారం గుంటూరు యంత్రసేవా పథకంలో పంపిణీ కోసం బారులు తీరిన ట్రాక్టర్లు

# గూడ్సును ఢీకొన్న కోరమాండల్ ఎక్స్ప్రెస్

**న్యూఢిల్లీ, జూన్ 2:** ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో శుక్రవారం రాత్రి కోల్కత్తానుంచి వస్తున్న కోరమాండల్ ఎక్స్ప్రెస్ ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొనడంతో నాలుగు భోగీలుపట్టాలు తప్పాయి. అదే క్రమంలో అటుగా వస్తున్న యశ్వంత్పూర్ఎక్స్ప్రెస్ పట్టాలు తప్పిన బోగీలను ఢీకొనడంతో నాలుగు బోగీలు దెబ్బతిన్నాయి. షాలిమార్ కోరమాండల్ ఎక్స్ప్రెస్కు పదిబోగీలకుపైగా దెబ్బతినడం, యశ్వంత్పూర్ ఎక్స్ప్రెస్లో నాలుగు బోగీలు ధ్వంసం కావడంతో 50 మంది చనిపోయారు. మరో 350 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు.గూడ్స్ను ఢీకొని పట్టాలు తప్పిన కోరమాండల్ను కోల్కత్తాకు వస్తున్న యశ్వంతపూర్ఎక్స్ప్రెస్ పట్టాలు తప్పిన బోగీలను ఢీకొనడంతో భారీ ప్రమాదం సంభవించింది. మొత్తం ఈప్రమాదంలో 50 మందికిపైగా మృతిచెందగా మరికొందరి పరిస్థితి విషమించింది. రెండు రైళ్లలోను ఇంజన్తోపాటు ఎక్కువ సంఖ్యలో బోగీలు దెబ్బతిన్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. షాలిమార్ చెన్నై కోరమాండల్ఎక్స్ప్రెస్ పట్టాలు తప్పిన బోగీలను యశ్వతపూర్ హౌరా ఎక్స్ప్రెస్ ఢీకొనడంతో ఈ ఘోరప్రమాదం సంభవించింది. ఒడిశాలోని బాలాసోర్లో శుక్రవారం రాత్రి ఏడుగంటలకు ఈ ప్రమాదం జరిగింది. పదినుంచి 12 కోచ్లవరకూ షాలిమర్ కోరమాండల్ ఎక్స్ప్రెస్ బోగీలు పట్టాలు తప్పాయి. బాలేస్వర్ సమీపంలోనే ఇవి ట్రాక్పక్కకు ఒరిగిపోయాయి. మరికొద్ది సమయం తర్వాత యశ్వంతపూర్నుంచి హైరా వస్తున్న ఎక్స్ప్రెస్ ఈ పట్టాలు తప్పిన బోగీలను ఢీకొడంతో నాలుగు కోచ్లు పట్టాలు తప్పినట్లు రైల్వే ప్రతినిధి అమితాబ్శర్మ వెల్లడించారు. ఒక ప్రయాణీకుల రైలు రవాణా గూడ్స్ను ఢీకొన్నది. ఈ ప్రమాదంలో మొత్తం 50 మందికిపైగా గాయాలపాలయినట్లు తేలింది. వీరందరినీ స్థానిక ఆసుపత్రికి తరలించారు. కోరమాండల్ఎక్స్ప్రెస్ గూడ్స్ రైలుతో ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. నాలుగు కోచ్లు పట్టాలు తప్పాయి. కోల్కత్తానుంచి చెన్నైకు ఈ కోరమాండల్ వెళుతోంది. ఒడిశా అగ్నిమాపకశాఖ చీఫ్ సుధాంశు సారంగి ప్రమాదస్థలానికి చేరుకుని రక్షణ కార్యక్రమాలు పర్యవేక్షిస్తున్నారు. వైద్యకళావాలల ఆసుపత్రులు, బాలాసోర్ పరిసరాల్లోని ఆసుపత్రులకు గాయాలపాలయిన క్షతగాత్రులను తరలిస్తున్నారు. ఎన్డిఆర్ఎఫ్కు చెందిన వందమందికిపైగా ప్రతినిదులు, రాష్ట్ర ఎస్డిఆర్ఎఫ్ సభ్యులు మరికొందరు ట్రాక్లపై పడిపోయిన బాధితులను వెలికితీస్తున్నారు. కొన్ని బోగీలను భారీ యంత్రాలతోకోసి పట్టాలనుంచి కిందికి దించుతున్నారు. ప్రమాదానికి సంబంధించి హౌరా, కెజిపి, బిఎల్ఎస్, ఎస్హెచ్ఎం, మద్రాస్ ప్రాంతాల్లో హెల్ప్లైన్లు ప్రారంభించారు.కాగా ఈప్రమాదం రాత్రి 7.20 గంటలప్రాంతంలో బాహనగ బజార్స్టేషన్వద్ద జరిగింది. పడిపోయిన రైలు బోగీలకింద అనేక మంది చిక్కుకుపోయి ఊపిరాడక గాయాలతో మృతిచెందారు. రెండురైళ్లకు చెందిన బోగీలను వేరుచేసి ముందు బోగీలకింద చిక్కు కున్నవారిని వెలికితీస్తున్నారు. ఈప్రమాదం రాత్రి ఏడున్నర గంటలకే జరగడంతో మృతుల సంఖ్య కొంతమేర తగ్గింది. అదే అర్థరాత్రిసమయంలో అయి ఉంటే వందలాదిమంది ప్రాణాలు కోల్పోయేవారని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు.

**మృతులకు పదిలక్షల ఎక్స్గ్రేషియో:** ఈ రైలు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఎక్స్గ్రేషియోప్రకటించారు. మృతులకు పదిలక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రెండు లక్షలు, స్వల్ప గాయాలు అయిన వారికి 50 వేలు చొప్పున పరిహారంప్రకటించారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించేందుకు పెద్దసంఖ్యలో అంబులెన్స్లను పంపించారు. బాలేశ్వర్లో ఎమెర్జన్సీ కంట్రోల్రూమ్ను రైల్వే అధికారులు ఏర్పాటుచేసారు. బాధితుల సమాచారం కోసం అత్యవసర కేంద్రంకు ఫోన్చేయాలనిఅధికారులు తెలిపారు. 0678226 2286కు ఫోన్చేసి సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. సుమారు 60 అంబులెన్స్లు ప్రమాద స్థలానికి తరలించినట్లు సమాచారం. బాలేశ్వర్లోని వైద్యకళాశాలలు ఆసుపత్రులను అధికారులు అప్రమత్తంచేసారు. సమీపంలో ఉన్న ఆసుపత్రులన్నింటికీ మృతదేహాలు, తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను తరలించారు. బెంగాల్, ఒడిశా ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలమీదుగా రాకపోకలు సాగించే ఈ రైలు షెడ్యూలుప్రకారం ప్రతిరోజూ షాలిమార్లో మధ్యాహ్నం 3.20 గంటలకు బయలుదేరుతుంది. సంత్రగాచి జంక్షన్, ఖరగ్పూర్జంక్షన్, బాలేశ్వర్, భద్రక్, జాస్పూర్ కెరోడ్, కటక్, భువనేశ్వర్,ఖుర్దారోడ్, బ్రహ్మపూర్, విశాఖపట్టణం, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు విజయవాడమీదుగా మరుసటిరోజు సాయంత్రం 4.50 గంటలకు చెన్నై సెంట్రల్కు చేరుతుంది.

**రాష్ట్రపతి ముర్ము, ప్రధానిమోడీల సంతాపం**

బాలేశ్వర్: ఒడిశాలోజరిగిన రైలు దుర్ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతోపాటు ప్రధాని నరేంద్రమోడీలుప్రగాఢ సంతాపం ప్రకటించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ఖర్గే రాహుల్ గాంధీతో సహా పలువురుప్రముఖులు దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. ఈఘటన దురదృష్టకరమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ప్రమాద ఘటన తనను కలిచివేసిందని ప్రధానిమోడీ అన్నారు. క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని ప్రార్థించారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసకున్నారు.సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు మంత్రి వివరించారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:02/06/23

DAY - SINGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 743345
2nd Prize Rs.7000/- 71715
3rd Prize Rs.3500/-
06426 08344 19433 26465 33846
55766 64117 77333 81053 81364
4th Prize Rs.200/-
1545 2258 2596 4594 6821 8477 8914
9131 9776 9977
5th Prize Rs.100/-
3406 3502 5806 6135 6559 7492 7926
7966 8258 8913
6th Prize Rs.50/-
0040 2194 3783 5431 6302 7424 9321
0200 2309 3957 5437 6387 7472 9337
0306 2330 3998 5521 6440 7599 9361
0581 2394 4239 5773 6556 7821 9413
0635 2427 4250 5794 6580 7895 9469
0670 2505 4290 5813 6649 7920 9737
0710 2656 4445 5833 6726 8020 9741
0842 2945 4515 5889 6734 8151 9807
0865 2949 4639 5940 6756 8303 9882
0899 3495 4716 5988 6768 8329 9961
1074 3532 5067 6020 7065 8719
1405 3636 5138 6063 7102 8823
1584 3683 5155 6235 7277 8895
1696 3733 5212 6237 7380 8911
1745 3757 5251 6296 7396 9132

DAY - KUIL SERIES Dr No:189
1st Prize Rs.100000/- 376982
2nd Prize Rs.7000/- 15691
3rd Prize Rs.3500/-
08176 31926 42372 59069 66924
67871 73222 76362 79800 90878
4th Prize Rs.200/-
0110 2290 5243 6140 6685 6851 7302
7712 7949 9340
5th Prize Rs.100/-
0153 0474 0829 1391 3357 4197 6903
8121 8156 8847
6th Prize Rs.50/-
0000 1465 2309 4374 5719 7004 8331
0165 1512 2344 4436 5746 7048 8480
0224 1546 2399 4497 5747 7118 8844
0247 1549 2580 4630 5868 7213 8886
0361 1654 2940 4801 5915 7353 9107
0436 1821 3050 4837 5998 7385 9411
0441 1838 3451 5035 6038 7565 9680
0560 1846 3633 5051 6231 7612 9841
0710 1907 3698 5241 6405 7636 9863
0808 2087 3895 5474 6435 7637 9936
1045 2091 3944 5496 6459 7850
1075 2147 3945 5527 6499 7896
1199 2153 3992 5534 6900 7916
1254 2159 4206 5638 6913 7999
1455 2297 4372 5678 7000 8017

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:02/06/23

DAY - ROSA SERIES Dr No:189
1st Prize Rs.100000/- 939758
2nd Prize Rs.7000/- 30591
3rd Prize Rs.3500/-
11342 25210 25895 37034 41614
45631 50864 55029 62490 84777
4th Prize Rs.200/-
0176 3511 3891 5462 6045 6322 7763
7831 8070 9988
5th Prize Rs.100/-
0082 0839 1174 1336 1833 4737 4833
4905 4938 7968
6th Prize Rs.50/-
0004 1178 2976 4152 5423 6724 8657
0308 1380 3004 4477 5517 6746 8686
0328 1437 3011 4519 5661 7184 8840
0333 1591 3082 4540 5747 7302 8856
0437 1600 3104 4621 5859 7423 8905
0567 1690 3122 4746 6098 7456 8940
0624 1719 3366 4776 6210 7653 9016
0653 1778 3516 4808 6230 7666 9196
0668 1896 3743 4855 6345 7733 9392
0693 2159 3763 4922 6404 7841 9662
0756 2441 3823 4950 6431 7937
0767 2560 4137 4991 6519 7967
0804 2648 4138 5092 6579 8348
0900 2820 4139 5113 6644 8435
0932 2906 4146 5383 6700 8620

DAY - DEAR SERIES Dr No:189
1st Prize Rs.100000/- 538471
2nd Prize Rs.7000/- 90734
3rd Prize Rs.3500/-
11399 20692 28672 49350 57296
71682 79796 83418 88354 90711
4th Prize Rs.200/-
0109 1480 1863 2345 2429 3681 5063
8004 8296 8918
5th Prize Rs.100/-
3409 4088 4230 5409 5732 6470 6555
7441 7989 9389
6th Prize Rs.50/-
0031 1277 3876 5300 6245 7290 8519
0100 1330 3997 5384 6337 7337 8669
0153 1483 4090 5427 6360 7393 8698
0234 1560 4116 5469 6363 7501 8730
0321 1634 4136 5670 6403 7638 8898
0461 1934 4143 5715 6502 7700 8955
0507 1983 4146 5915 6528 7747 9310
0574 2204 4265 5957 6545 7952 9474
0607 2374 4550 5968 6611 7973 9490
0700 2593 4647 5978 6726 8074 9611
0701 2687 4705 6032 6848 8141
0782 2738 4807 6121 6851 8152
0803 2881 5244 6126 7016 8257
1112 2942 5253 6139 7079 8408
1152 3743 5267 6195 7201 8422

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:02/06/23

DAY - THANGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 546584
2nd Prize Rs.7000/- 12365
3rd Prize Rs.3500/-
00156 08764 13837 16319 16725
28508 56312 74695 83900 95586
4th Prize Rs.200/-
1192 1428 1738 2089 2162 2175 2203
2949 8773 8890
5th Prize Rs.100/-
0029 1219 1279 1734 2413 3411 3586
6347 7749 8595
6th Prize Rs.50/-
0097 1490 3288 4447 6127 7936 9502
0135 1537 3303 4559 6527 7977 9581
0152 1656 3400 4811 6628 8146 9606
0259 1870 3505 4909 6823 8232 9615
0284 1963 3538 4929 6975 8256 9641
0673 2042 3778 5106 7072 8332 9746
0708 2332 3844 5248 7178 8482 9851
0722 2453 3920 5383 7216 8837 9865
0738 2546 3998 5405 7249 8910 9886
0922 2562 4154 5409 7297 8938 9947
1041 2696 4155 5495 7336 8956
1161 2741 4272 5696 7392 9013
1202 2873 4295 5870 7560 9150
1274 3171 4325 5934 7798 9269
1430 3247 4413 5998 7888 9370

DAY - VAIRAM SERIES Dr No:48
1st Prize Rs.50000/- 825436
2nd Prize Rs.7000/- 34637
3rd Prize Rs.3500/-
15044 24769 27637 28512 31678
41869 52452 86046 89548 91735
4th Prize Rs.200/-
0492 0493 2232 2632 2709 3837 4620
5704 8927 9232
5th Prize Rs.100/-
0942 2596 4195 5134 5174 5670 6273
6720 7121 8852
6th Prize Rs.50/-
0003 2372 4115 5365 6727 8161 9119
0125 2383 4186 5414 6787 8298 9206
0322 2550 4209 5473 6789 8390 9363
0456 2564 4316 5552 7053 8466 9432
0594 2975 4448 6006 7111 8568 9469
0983 3190 4474 6185 7213 8612 9590
1004 3420 4696 6314 7308 8642 9617
1222 3516 4730 6317 7453 8708 9810
1622 3520 4743 6365 7471 8788 9840
1784 3583 4810 6376 7611 8789 9903
1948 3622 4845 6377 7802 8861
2075 3625 4857 6398 8050 8896
2110 3706 5021 6458 8057 8915
2254 4035 5135 6651 8082 9010
2353 4080 5323 6715 8150 9012

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:02/06/23

DAY - NALLANERAM SERIES Dr No:189
1st Prize Rs.50000/- 263518
2nd Prize Rs.7000/- 81455
3rd Prize Rs.3500/-
15376 15942 27848 34627 35652
52379 56955 64845 72961 84014
4th Prize Rs.200/-
1933 1987 4106 5460 5823 7942 8205
8219 8263 8548
5th Prize Rs.100/-
0446 2512 3657 3825 4780 5784 6183
6526 6741 8442
6th Prize Rs.50/-
0004 1642 2954 4637 5841 7003 9083
0017 1803 3088 4884 5954 7012 9150
0056 1813 3122 4904 6056 7045 9155
0089 1963 3366 4913 6319 7434 9200
0387 1986 3416 4979 6358 7670 9551
0516 2026 3519 5074 6415 7961 9560
0734 2285 3587 5094 6434 8095 9626
0742 2297 3943 5134 6635 8248 9730
0850 2309 4024 5348 6654 8352 9809
1275 2311 4154 5367 6739 8452 9817
1353 2313 4171 5452 6783 8497
1505 2345 4190 5471 6808 8935
1541 2399 4285 5525 6828 8944
1572 2651 4481 5730 6829 8948
1603 2660 4607 5764 6930 8995

DAY - MANI SERIES Dr No:48
1st Prize Rs.50000/- 741119
2nd Prize Rs.7000/- 98101
3rd Prize Rs.3500/-
13727 19694 30782 54860 63383
64213 67162 83506 93238 94847
4th Prize Rs.200/-
2402 2568 4341 8302 8382 8729 8880
8977 9583 9831
5th Prize Rs.100/-
0498 0506 0518 3470 3940 4148 6851
7151 8637 9953
6th Prize Rs.50/-
0014 1103 2925 4781 6273 7605 9175
0037 1134 3256 4894 6314 7612 9227
0152 1146 3376 4940 6496 7877 9255
0265 1179 3495 5051 6555 8020 9343
0561 1536 3601 5232 6607 8027 9352
0574 1762 3776 5293 6641 8489 9372
0646 1921 3788 5432 6690 8538 9785
0652 2140 3829 5524 6948 8583 9844
0693 2424 3839 5611 7126 8739 9924
0747 2581 4108 5638 7261 8872 9936
0821 2688 4109 5826 7276 8918
0908 2783 4270 5972 7359 9014
0981 2890 4404 5992 7447 9054
1073 2902 4490 6198 7508 9104
1096 2903 4589 6222 7521 9143

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:02/06/23

DAY - KUMARAN SERIES Dr No:189
1st Prize Rs.50000/- 846240
2nd Prize Rs.7000/- 37358
3rd Prize Rs.3500/-
19855 27663 33018 39529 43449
52755 53531 55772 66207 68046
4th Prize Rs.200/-
0713 1836 3692 4403 5845 5952 6568
8568 8788 9204
5th Prize Rs.100/-
0066 1348 2230 3393 6785 6957 7246
7899 8020 9535
6th Prize Rs.50/-
0101 1631 3189 4963 6418 8219 9186
0245 1675 3545 5052 6739 8259 9241
0453 1735 3760 5056 6797 8341 9418
0607 1919 3786 5118 6947 8376 9424
0617 1963 4007 5134 7030 8397 9425
0639 2202 4123 5305 7401 8463 9496
0808 2568 4355 5491 7541 8464 9575
0822 2607 4364 5594 7846 8560 9727
0874 2613 4398 5934 8008 8677 9934
1042 2734 4520 5946 8038 8828 9983
1046 2801 4764 6052 8079 8860
1094 2859 4792 6134 8125 8866
1252 2884 4818 6234 8177 8900
1316 2932 4844 6335 8197 8972
1375 3085 4845 6345 8199 8986

DAY - VISHNU SERIES Dr No:189
1st Prize Rs.50000/- 158338
2nd Prize Rs.7000/- 42410
3rd Prize Rs.3500/-
07875 19456 35814 56946 60333
63786 71713 80629 81613 87913
4th Prize Rs.200/-
0430 0848 1280 1709 1795 6082 7030
7953 8793 9995
5th Prize Rs.100/-
0575 4237 5502 5885 6275 8003 8018
8030 9292 9387
6th Prize Rs.50/-
0041 1716 2835 4727 6494 7805 8711
0135 1735 3193 4730 6530 7896 8864
0215 1751 3205 4866 6648 7936 8866
0237 1892 3348 4916 6666 7979 8907
0302 1987 3377 5104 6770 8035 9507
0329 2002 3401 5251 6817 8051 9565
0592 2108 3713 5302 6842 8093 9719
0840 2136 4030 5399 7044 8283 9792
0944 2240 4056 5410 7096 8314 9898
1245 2320 4144 5556 7137 8384 9922
1341 2360 4166 5665 7285 8435
1397 2544 4379 5716 7390 8516
1569 2578 4611 5726 7633 8641
1608 2623 4658 6358 7704 8680
1668 2673 4726 6469 7708 8709

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:02/06/23

SWARNALAXMI SERIES Dr No:189
1st Prize Rs.50000/- 494648
2nd Prize Rs.7000/- 61418
3rd Prize Rs.3500/-
15933 26135 26747 37412 37891
48527 59441 72170 72788 83848
4th Prize Rs.200/-
3051 3539 4298 6475 7102 7227 7310
7742 8017 8322
5th Prize Rs.100/-
0157 0192 3502 4240 4842 4861 5956
9586 9602 9660
6th Prize Rs.50/-
0285 2078 3185 4649 6213 7844 9515
0292 2166 3386 4931 6306 7943 9590
0297 2181 3504 5005 6383 8372 9682
0490 2253 3534 5086 6507 8393 9695
0501 2336 3571 5210 6655 8394 9700
0895 2612 3607 5233 6871 8436 9737
1050 2743 3614 5357 6968 8552 9745
1138 2826 3626 5467 7108 8584 9782
1311 2897 3739 5528 7144 8599 9866
1436 2914 3779 5546 7152 8718 9943
1470 2916 3847 5550 7411 8802
1686 2947 4215 5570 7489 8907
1921 3047 4444 5609 7491 9213
2036 3155 4465 6048 7618 9387
2073 3165 4556 6122 7716 9404

DAY - LION SERIES Dr No:48
1st Prize Rs.50000/- 647177
2nd Prize Rs.7000/- 14322
3rd Prize Rs.3500/-
14772 25475 36278 47687 58809
69275 69862 71357 82635 93680
4th Prize Rs.200/-
0976 1241 1336 1626 2203 2836 3350
4352 6495 7296
5th Prize Rs.100/-
0372 2813 3047 4220 5569 7834 8861
9129 9702 9893
6th Prize Rs.50/-
0017 1427 2451 4009 5322 6750 8650
0193 1518 2453 4105 5538 6799 8668
0271 1677 2546 4243 5543 7064 8786
0291 1702 2837 4288 5596 7115 9079
0298 1711 3033 4301 5710 7310 9556
0521 1713 3038 4482 5809 7331 9622
0542 1987 3072 4488 6060 7423 9633
0631 2012 3141 4556 6127 7704 9636
0693 2090 3167 4787 6150 7712 9840
1069 2124 3308 4887 6156 7754 9926
1077 2172 3619 4950 6296 8181
1131 2177 3630 5008 6366 8293
1273 2244 3643 5010 6468 8469
1367 2341 3695 5238 6491 8515
1411 2428 3773 5239 6734 8587

# చంద్రబాబు ఇంటి జప్తు కేసు 6కు వాయిదా

≫ అనుమతినివ్వాలని కోరుతూ విజయవాడలోని ఏసీబి కోర్టును ఏపీ సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది.దీనిపై శుక్రవారం తుది నిర్ణయం వెలువడుతుందని భావించారు.అయితే నేడు ఈ అంశంపై సీఐడీ తరపు న్యాయవాది,లింగమనేని రమేష్ తరపు న్యాయవాదులు ఏసీబీ కోర్టులో వాదనలు విన్పించారు.ఇరు పక్షాల వాదనలు విన్న ఏసీబీ కోర్టు ,న్యాయమూర్తి బింధుమాధవి తీర్పును వాయిదా వేస్తూ ఆదేశాలు జారీ చేసారు.ఉండవల్లి కరకట్ట వద్ద ఉన్న లింగమనేని రమేష్ నివాసాన్ని అటాచ్ చేయాలంటూ సీఐడీ నివేదికను అనుసరించి ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు విడుదల చేసారు.ఇంటిని జప్తు చేసేందుకు అనుమతి కోరుతూ ఏసీబీ కోర్టులో సీఐడీ అధికారులు పిటిషన్ దాఖలు చేసారు,అమరావతి పరిధిలో ఇన్నర్ రోడ్డు ఎలైన్మెంటుకు సంబంధించి లింమనేనికి అప్పటి సీఎం చంద్రబాబు సహకరించారని సీఐడీ అభియోగిస్తుంది.ఇందుకు అనుగుణంగా లింగమనేని చంద్రబాబుకు తన అతిథి గృహాన్ని ఇచ్చారన్నది సీఐడీ ఆరోపణ.చంద్రబాబుతో సహా ఈ వ్యవహారంలో అప్పటి మంత్రి పి,నారాయణ కుటుంబ సభ్యులకు ఆర్థికంగా ప్రయోజనం కలిగే రీతిలో లింగమనేని ఆస్తులు ఇచ్చారన్నది సీఐడీ ఆరోపణ.ఈ ఆస్తుల అటాచ్మెంట్కు సంబంధించి న్యాయస్థానం అనుమతిని తీసుకోవాలనే దిశలో సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్ను వేసింది.

# 8న అమిత్షా, 10న జెపి నడ్డా రాక

≫ సంక్షేమ పథకాలు ప్రధాని నరేంద్రమోడీ అమలులోకి తీసుకుని వచ్చినవేనన్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ ప్రాజెక్ట్కు కేంద్రం నిధులను మంజూరు చేసిందన్నారు.రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బలపడుతుందన్నారు. ప్రస్తుతానికి జనసేనతో కలిసి నడుస్తున్నామన్నారు. తెలుగుదేశంపార్టీతో బిజెపి పొత్తు ఉండదన్నారు.ఆయా రాజకీయంశాలపై కేంద్రం ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర బిజెపి పనిచేస్తుందని స్పష్టం చేసారు.

# రూ.17,144 కోట్లు విడుదల

≫ రులు ఈ సమావేశంలో కేంద్రం దృష్టికి పలు విషయాలను తీసుకుని వెళ్ళారు.తొలిదశ పూర్తికి రూ.17,144 కోట్లు అవసరమని తెలిపారు.తొలి దశలో 41.15 మీటర్లు వరకు నీటిని నిల్వ చేసి, ఆయకట్టుకు నీరిచ్చేలా పనులు పూర్తి చేయాలంటే రూ.17,144 కోట్లు అవసరమని జలవనరుల శాఖ కార్యదర్శి శ్యామలరావు,ఈఎన్సీ నారాయణరెడ్డి వివరించారు. సమగ్రంగా 45.72 మీటర్లు స్థాయికి పూర్తి చేయడానికి 2017-18 ధరలు ప్రకారం రూ.55,548.87 కోట్లు వ్యయం అవుతుందని సీడబ్ల్యూసి తేల్చిందని, ఆ మేరకు నిధులివ్వాలని కోరారు.దీనిపై కేంద్రమంత్రి షేకావత్ స్పందిస్తూ తొలి దశ పూర్తికి రాష్ట్ర అధికారులు పంపిన ప్రతిపాదనను పరిశీలించి, నిధులు ఎంత అవసరమో నివేదికను పీపీఏ,సీడబ్ల్యూసీ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఇదే సందర్భంలో 2025నాటి పోలవరం నిర్మాణం పూర్తి చేయాలని నిర్ణయించారు.నిధులు,పరిస్థితులు అనుకూలిస్తే అంతకన్నా ఏడాదికి ముందు నిర్మించాలని సమావేశంలో అభిప్రాయానికి వచ్చారు,ఈ నేపథ్యంలో కేంద్ర జలశక్తి రూ.17,144కోట్లు నిధుల విడుదలకు అనుమతి నిచ్చినట్లు మంత్రిత్వశాఖ జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నారాయణరెడ్డి తెలిపారు.సీఎం జగన్ కృషి ఫలితంగానే ఇది సాధ్యమైందన్నారు.కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షేకావత్తో సీఎం జగన్ బేటీ అనంతరమే నిధుల కేటాయింపుపై కేంద్రం నిర్ణయం తీసుకుందన్నారు.

# ఆశ్చర్య పరుస్తాయ్..

≫ పైనా వారు పట్టుబిగించారు. అయితే ఆ వార్తలను నేను ఎప్పటికీ నమ్మబోను అని రాహుల్ సమాధానమిచ్చారు. ఇక ఈ సందర్భంగా మీడియా స్వేచ్ఛ గురించి స్పందిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు మీడియా స్వేచ్ఛ అత్యంత కీలకమైనది. విమర్శలను హుందాగా స్వీకరించాలి. కానీ భారత్లో ఈ స్వేచ్ఛను బలహీనపరుస్తున్నారు. మీడియాపై నిర్బంధం ఉంది అని బిజెపి ప్రభుత్వంపై రాహుల్ విమర్శలు చేశారు. అయితే రాహుల్ వ్యాఖ్యలను బిజెపి నేతలు ఖండిస్తున్నారు. కాంగ్రెస్ నేత విదేశీ గడ్డపై భారత ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.

## వారం - వర్జ్యం

**3-6-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి రోహిణి
చతుర్దశి ఉ.10-06; అనూరాధ తె.05-10
వర్జ్యం ఉ.09-26 ల 11-00
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ధన లాభం. పనుల్లో ఆటంకాలుంటాయి.

**వృషభం:** వృథా సంచారం చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** గృహ సౌఖ్యం. మానసిక వత్తిడి ఉంటుంది. సహనం అవసరం.

**కర్కాటకం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. వ్యాపారులకు పోటీ అధికం.

**సింహం:** వ్యాపారులకు సమస్యలు. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**కన్య:** ముఖ్యమైన పనులు పూర్తి. ఉద్యోగులకు ఉన్నత పదవి లభిస్తుంది.

**తుల:** వృథా ఖర్చులుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం.

**వృశ్చికం:** ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. ఆర్థిక ఇబ్బందులుంటాయి.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులతో కలిసి సాహస యాత్రలు చేస్తారు.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారులు సామరస్యంతో విడిపోతారు.

**కుంభం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**మీనం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ f: fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
3-6-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 123, పేజీలు : 12 వెల : 6.50

**12న విపక్ష సమ్మేళన్‌కు 16 పార్టీల సంసిద్ధత**

**బ్రిజ్‌భూషణ్ దారుణ లీలలు ఎఫ్ఐఆర్‌లో బహిర్గతం**
9లో

# గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చాం

### రూ.361.29 కోట్ల విలువైన 2,562 ట్రాక్టర్లు, 100 కంబైన్డ్ హార్వెస్టర్ల పంపిణీ

### రైతు గ్రూపుల ఖాతాల్లో రూ.125.48కోట్ల సబ్సిడీ జమ

### రైతులకు అండగా నిలిచేందుకు వైఎస్సార్ యంత్రసేవా యాప్

### గుంటూరులో వైఎస్సార్ యంత్రసేవా పథకం మెగా మేళా ప్రారంభంలో సిఎం జగన్



శుక్రవారం గుంటూరులో వైఎస్సార్ యంత్రసేవాపథకం భారీ చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**గుంటూరు, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల వ్యవస్థను పటిష్టపరుస్తూ రైతులకు మంచి జరిగించాలనే తపన, తాపత్రయంతో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని రైతులకు అండగా నిలిచి గ్రామస్వరాజ్యం తీసుకువచ్చామని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రతి ఆర్బీకే సెంటర్‌లో యంత్రాలకు రూ.15 లక్షలు కేటాయించామని, రైతులకు ఏం అవసరమో, వారినే అడిగి అందజేస్తున్నామని తెలిపారు. అతి తక్కువ అద్దెతో యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. 15రోజుల ముందుగానే యంత్రాలను బుక్ చేసుకునేలా డాక్టర్ వైఎస్సార్ యంత్ర సేవా యాప్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చామని సిఎం తెలిపారు. శుక్రవారం గుంటూరుసిటీలోని చుట్టుగుంట సెంటర్ వద్ద ట్రాక్టర్లు, కంబైన్డ్ హార్వెస్టర్లను సిఎం జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు రైతన్నలను ఉద్దేశించి సిఎం మాట్లాడారు. ప్రతి ఆర్బీకే పరిధిలోనూ కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ కింద రెతులకు కావాల్సిన ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు అన్నీ అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ఆర్బీకే పరిధిలోని రైతన్నలు ఒకగ్రూపుగా ఏర్పడి , కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ తీసుకొచ్చి ఆర్బీకే పరిధిలోని మిగిలిన రైతులకు తక్కువ ధరకు యంత్రాలు అందుబాటులోకి తీసుకువచ్చే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. దేవుడి దయతో మనంచేసే ఈ కార్యక్రమంతో 10,444 ఆర్బీకేల పరిధిలోనూ ఇక మీదట కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ పేరుతోట్రాక్టర్లతోకూడిన వ్యవసాయ యంత్ర పరికరాలు అతి తక్కువ ధరకు మిగిలిన రైతులకు అందుబాటులోకి తీసుకువస్తూ గ్రామస్వరాజ్యం అనే పదానికి నిజమైన అర్థం చెబుతున్నామని అన్నారు.
ఇంతకుముందు 6,525 ఆర్బీకే స్థాయిలో, 391క్లస్టర్ స్థాయిలోనూ కమ్యూనిటీ హైరింగ్‌సెంటర్స్ రైతుల ≫2


శుక్రవారం సాయంత్రం ఒడిశాలో గూడ్సును ఢీకొన్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్

## గూడ్సును ఢీకొన్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్
2లో

### ఒడిశాలోని బాలాసోర్ సమీపంలో ఘోర ప్రమాదం

### 50మందికిపైగా మృతి, 350మందికి పైగా తీవ్రగాయాలు

### మృతుల కుటుంబాలకు పదిలక్షల చొప్పున పరిహారం

# నిరుద్యోగ నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ

### 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్, 35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సులు

### పాలిటెక్నిక్ కోర్సుల్లోను కొత్త పాఠ్యప్రణాళికలు: సిఎం జగన్



**విజయవాడ,జూన్ 2 ,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణను చేపట్టింది. చదువు పూర్తయిన వెంటనే ఆ విద్యార్ది ఉద్యోగ,ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునే విధంగా పాఠ్యప్రణాళికలను, కోర్సులను రూపొందించింది. ఇందుకు అనుగుణంగా విద్యావ్యవస్థలో అనేక కీలక మార్పులు తీసుకుని వచ్చింది. విద్యార్దిలోని సృజనాత్మకతను గుర్తించి, అందుకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధికి చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో నిరుద్యోగాన్ని పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిరా ్మణాత్మక చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే కళాశాల నుంచి చదువు పూర్తి చేసుకుని వచి ్చన వెంటనే ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అవకాశాలు లభించే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి విద్యారంగంలో పలు సంస్కరణలకు అవకాశం కల్పించారు. ఈ విషయంలో ఆయన ఎప్పటికప్పుడు అధికార యం త్రాంగాన్ని సిద్ధం చేస్తున్నారు. పెద్ద, పెద్ద పారిశ్రామిక సంస్థల్లో ఉద్యోగాల కల్పనతో పాటు, వ్యవసాయం, ఆ రంగ ఆధారిత పరిశ్రమలు, ఆక్వారంగంలో ఉపాధి అవకాశాలను ప్రోత్సహించే కోర్సులుఏర్పాటు సీఎం జగన్ అనుమతి నిచ్చారు. అందుకు అనుగుణంగా పాలిటెక్నికల్, ఇంజినీరింగ్ పాఠ్యప్రణాళికలు తీసుకుని రావాలని సీఎం జగన్ ఆదేశించారు. ఈ మార్పులతో పాటు ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి అంటే ప్రతి జిల్లాకు ఒక నైపుణ్యాభివృద్ధి విద్యాసంస్థ ఉండే విధంగా చర్యలకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. వీటికి అనుగుణంగా రాష్ట్రంలో 25 కళాశాలల నిర్మాణం దిశగా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. వీటిలో కొన్ని త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. మొత్ _ంగా జిల్లాకి ఒక్కటి తగ్గకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సంస్థలతో కలిపి 30 నైపుణ్యాభివృద్ధి విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తారు. నియోజకవర్గ స్థాయిలో నైపుణ్యాభివృద్ధి శిక్షణాలయాలను ఏర్పాటు చేస్తారు. వీటిలో మొత్తంగా 162 కోర్సు లకిపైగా అమలులోకి తీసుకుని రావడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్, 35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సులు ఉన్నట్లు తెలిపారు. పరిశ్రమల అవసరాలపై సర్వే చేసి దాని ప్రకారం కోర్సులను నిర్ణయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అధికారులు తెలిపారు. పాఠ్య ప్రణాళిక తయారీలో నాలుగు అంతర్జాతీయసంస్థల భాగస్వామ్యంతీసుకున్నామని తెలిపారు. సింగపూర్ ≫2

## 8న అమిత్‌షా, 10న జెపి నడ్డా రాక

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ నెల8న విశాఖలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. ఈనెల 10వ తేదిన తిరుపతిలో పర్యటనలో భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు జెపీనడ్డా పాల్గొంటారు. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు మీడియాకు అమిత్‌షా, నడ్డా పర్యటన వివ రాలు తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 9 సంవత్స రాలు సుపరిపాలన సందర్భంగా దేశ వ్యాప్తంగా నిర వ్హిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా అమిత్‌షా, నడ్డా రాష్ట్రానికి వస్తున్నట్లు సోము వీర్రాజు తెలిపారు. ఈ నెల 8వ తేది విశాఖపట్టణంలో జరిగే భారీ బహిరంగ



సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పాల్గొంటారని తెలిపారు. ప్రధాని మోడీ ప్రభుత్వం సాధించిన విజయాలు, రాష్ట్రానికి అందిస్తున్న కార్యక్రమాల గురించి వివరిస్తారన్నారు. బిజెపి జాతీ య అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్ నడ్డా ఈ నెల తిరు పతిలో జరిగే భారీ బహిరంగసభలో పాల్గొం టారన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వ ర్యంలోని ప్రభుత్వం గత తొమ్మిది ఏళ్ళుగా అనేక విజయాలను సాధించారన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం చెప్పుకుంటున్న అన్ని ≫2



వాషింగ్టన్ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

### వచ్చే యేడాది ఫలితాలు

## ఆశ్చర్య పరుస్తాయ్..

### ప్రతిపక్షాలు చాలా ఐక్యంగా ఉన్నాయి..

### వాషింగ్టన్ నేషనల్ ప్రెస్‌క్లబ్‌లో రాహుల్

**వాషింగ్టన్, జూన్ 2:** ప్రస్తుతం భారత రాజకీయాల్లో ప్రతిపక్షలు చాలా ఐక్యంగా ఉన్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. వచ్చే యేడాది జరగబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తాయని ఆయన విపక్షాల విజయంపై ధీమా వ్యక్తం చేశారు. అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్, తాజాగా వాషింగ్టన్‌లోని నేషనల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. 'వచ్చే రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీమరింత బలోపేతం అవుతుందని నేను విశ్వసిస్తున్నా. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధించి బిజెపిని గద్దె దించింది. త్వరలో జరగబోయే మూడు, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను కూడా చూడండి. వచ్చే యేడాది జరిగే సార్వత్రిక ఎన్నికలు ఎలా ఉండ బోతున్నాయనే దానిపై ఈ రాష్ట్రాల ఫలితాలు స్పష్టమైన సంకేతాలిస్తాయి. ఇప్పుడు భారత్‌లో ప్రతిపక్షాలు మరింత ఐక్యంగా ఉన్నాయి. విపక్ష పార్టీలతో కాంగ్రెస్ విస్తృతంగా సమావేశాలు జరుపుతోంది. విపక్షాల ఐక్యత సరైన మార్గంలో వెళ్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలు కచ్చితంగా ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తాయి అని రాహుల్ తెలిపారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీకి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పాపులారిటీ గురించి ప్రశ్నించగా, దేశంలోని అన్ని సంస్థలపై ప్రభుత్వం నియంత్రణ ఉంది. పత్రికారంగం ≫2

## ఎపి సర్కార్‌కు ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీసులు

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన గ్రామాల్లో పాఠశాలల్లో పాఠశాలలు లేకపోవడంప ఏపీ ప్రభుత్వానికి జాతీయ మానవ హక్కుల కమీషన్(ఎన్‌హెచ్‌ఆర్సీ) నోటీసులు పంపింది.

అల్లూరి సీతారామరాజు జిల్లాలో జాజులబండ గిరిజన గ్రామంలో సుమారు 60 మంది విద్యార్థులున్నా పాఠశాల లేదంటూ మీడియాల్లో కథనాలు వచ్చాయి. దాదాపు ఆరు కిలో మీటర్ల దూరం కొండలు, గుట్టలు దాటి నడుచు కుంటూ విద్యార్థులు స్కూల్‌కు వెళ్ళలేకపో తున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల బాధలు చూడలేక ఓ ఎన్‌జీవో సంస్థ తాత్కాలిక పాఠశాలను వెల్లడించినట్లు మీడియా కథనాలు వివరించాయి. ఈ కథనాలను సుమోటో అంశంగా స్వీకరించిన జాతీ య మానవ హక్కులకమిషన్ చర్యలు చేపట్టిందన్నారు.

ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. ఎన్జీవో పాఠశాలను ఏర్పాటు చేసినా ఉపాధ్యాయులను ఎందుకు కేటాయించలేదని నోటీసుల్లో ఏపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. గిరిజన గ్రామంలో పాఠశాల ఏర్పాటు ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని ఎన్‌హెచ్‌ఆర్సీ ఆదేశించింది.



### 'పోలవరం' పనులకు

## రూ.17,144 కోట్లు విడుదల


### కేంద్ర జలశక్తిశాఖ ఆమోదం

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు పనులను చేపట్టేందుకు జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్‌విడుదలకు కేంద్ర జలశక్తిశాఖ ఆమోదం తెలిపిందని ఏపీ జలవనరుల శాఖ సి.నారాయణరెడ్డి తెలిపారు. ప్రాజెక్టు తొలిదశ నిర్మాణ పనులకు అవసరమైన నిధులు సమకూరుతాయి. ఏపీ జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ సి.నారాయణరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ సి.నారాయణరెడ్డి ఇలా ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు అవసరమైన నిధులను సవరించిన అంచనాలకు అనుగుణంగా విడుదల చేయాలని ఏపీ ప్రభుత్వం కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు విజ్ఞప్తి చేసింది. ఈ క్రమంలో సీఎం జగన్ ఢిల్లీ పర్యటనలో భాగంగా ఇటీవల కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌ను కలుసుకున్నారు. పోలవరం ప్రాజెక్టు నిధులు కేటాయించాలని సీఎం జగన్ కేంద్ర మంత్రి గజేంద్రసింగ్‌ను కోరారు. తక్షణ సాయంగా రూ.17,144 కోట్లు నిధులు విడుదల చేయాలని కోరారు. సీఎం జగన్‌కు విజ్ఞప్తికి కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షేకావత్ సానుకూల రీతిలో స్పందించారు. ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టుపై భౌతిక, ఆర్థిక పురోగతిపై కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖ సమీక్ష జరిగింది. ఈ సమీక్షలో ఆంధ్రప్రదేశ్ ఇంజనీర్ ఇన్ చీఫ్‌తో కలిపి పలువు జలవనరులశాఖ ఉన్నతాధికా ≫2

### మేము వచ్చి ఉంటే 2020కే

## పోలవరం పూర్తి

### మాజీ సిఎం చంద్రబాబు



**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం జగన్ నాలుగేళ్ళ విధ్వంస పాలనలో రాష్ట్రం సర్వనాశమై పోయిందని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆరోపించారు. శుక్రవారం ఆయన విజయవాడలో రాష్ట్ర విభజన తదనంతర పరిణామాలు వైఎస్సార్పీపీ పాలనపై మీడియాతో మాట్లాడుతూ తొమ్మిదేళ్ళు అవుతున్నా, రాష్ట్రానికి రాజధాని ఏదీ అంటే చెప్పుకోలేని దీన పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజల ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రగతి నిలిచిపోయిందన్నారు. మద్యం ఎరులై పారుతుందన్నారు. విశాఖను గంజాయి హబ్‌గా మార్చివేసారన్నారు. సమైక్య రాష్ట్రంలో టీడీపీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని చంద్రబాబు గుర్తుచేసారు. తెలుగుజాతి అభ్యున్నతికి కృషి చేసిన విషయాన్ని ప్రస్తావించారు. తెలుగు ప్రజలు ఎక్కడఉన్నా అగ్రస్థానంలో ఉండాలన్నదే తెలుగుదేశంపార్టీ ఉద్దేశమన్నారు. తెలుగు ప్రజల కోసం నిరంతరం శ్రమించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. సమైక్యాంధ్ర ముఖ్యమంత్రిగా రాష్ట్రం అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసానన్నారు. తెలుగు జాతి పునర్నిర్మాణానికి కృషి చేయాల్సి ఉందన్నారు. 1991లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు తెలుగువారు కావడం మనందరికి గర్వకారణమన్నారు. ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మగౌరవాన్న ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. సంస్కరణలు, సంపద సృష్టిలో రాష్ట్రాన్ని ముందుకు అడుగు వేయించిన ఘనత టీడీపీదేనన్నారు. ఏపీలో రెండవ తరం సంస్కరణలను తీసుకుని వచ్చి సాంకేతిక్త జోడించి ముందుకు వెళ్ళామన్నారు. సంపద సృష్టించి సంక్షేమ పథకాలపే పేదలకు అందించామన్నారు. నాలెడ్జ్ ఎకానమీకి ఐటి నాంది పలుకుతుందని ఆనాడే చెప్పానని గుర్తు చేసారు. ఏపీ విభజన జరిగినప్పుడు రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్, రూ.1.10 లక్షల కోట్లు అప్పు వచ్చిందన్నారు. పరిపాలన, ప్రభుత్వ విధానాల ద్వారా ఇబ్బంది లేకుండా చూసామన్నారు. సవాళ ్ళను అధిగమించి ఏపీని నెంబర్‌వన్‌గా ఉండాలని లక్ష్యం పెట్టుకుని 2029 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని వివరించారు. నవ నిర్మాణదీక్ష పేరుతో నిర్దిష్ట లక్ష్యాలను పెట్టుకుని వెళ్ళామన్నారు. ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కృషి చేసామన్నారు. సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ దిశగా ముందుకు కెళ్ళామన్నారు. రివర్ టెండరింగ్‌తో పోలవరం ప్రాజెక్టుకు నష్టం కలిగిందన్నారు. నదుల ≫2

## చంద్రబాబు ఇంటి జప్తు కేసు 6కు వాయిదా

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో విపక్షనేత చంద్రబాబు అద్దెకు ఉంటున్న వ్యాపారవేత్త లింగమనేని రమేష్ గెస్ట్ హౌస్ జప్తు వ్యవహారానికి సంబంధించిన విచారణను ఈ నెల 6వ తేదీకి వాయిదా పడింది. లింగమనేని రమేష్ గెస్ట్‌హౌస్‌ను జప్తు చేయడానికి ≫2


వార్త

మేధావి అంటే ఆశ్చర్యపడేవాడు కాదు. ఆశ్చర్యపరిచేవాడు.

-డేవిడ్ మెకాల్నే

# అవినీతే అసలు సమస్య!

అవినీతి, అభివృద్ధికలిసి పయనించలేవు. అవినీతి పెరిగేకొద్దీ అభివృద్ధికి తూట్లు పడక తప్పదు. అభివృద్ధి ముందుకు నడిచే కొద్దీ అవినీతి వెనక్కిగుంజుతుంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అక్కడే ఏదో ఒకరూపంలో అవినీతి కూడా చోటు చేసుకుంటుంది. అభివృద్ధిపనులు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినిధులు వెచ్చించకపోతే అసలు అవినీతి తలెత్తే ప్రసక్తేఉండదు. అలాగని సంక్షేమ ప్రభుత్వాలు ప్రజాహిత కార్యక్రమాలు అభివృద్ధిసోపానాలు అయిన రహదారులు, పరిశ్రమలు, ప్రాజెక్టులు సంక్షేమ పథకాలు తదితర విషయాల్లో చొరవ తీసుకొని నిధులు కేటాయించి కార్యక్రమాలు చేపట్టకపోతే అసలు ప్రజాస్వామ్యానికేఅర్థం ఉండదు. అయితే ఇందులో ప్రజాధనం ఏమాత్రం దుర్వినియోగం కాకుండా పక్కదారి పట్టకుండా కాపాడాల్సిన గురుతర బాధ్యత అటుపాలకులపైన, ఇటు అధికారగణంపైన ఉంది. కానీ ఇందులో విఫలమవుతున్నారని చెప్పక తప్పదు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. కేసుల మీద కేసులు పెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు. మరొకపక్క పాలకపెద్దలు అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తామని, ఉక్కుపాదంతో అణచివేస్తామని, అవినీతికి పాల్పడినట్లు రుజువు అయితే ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరికల మీద హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. అయినా ఇవేమి అవినీతి అడ్డుకోలేకపోతున్నాయి. అవినీతి నిర్మూలనపై దేశవ్యాప్తంగా చర్చోపచర్చలు జరుగుతున్నాయి. ఇటు రాష్ట్రాల్లోకానీ అటు కేంద్ర ప్రభుత్వం కానీ ఎన్నో అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలు చేపట్టి లక్షలాది కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వెచ్చిస్తున్నాయి. అవినీతి కూడా అదేస్థాయిలో చొచ్చుకుపోతుందనే ఆరోపణలువస్తున్నాయి. 'ఇందుగలడు అందులేడనే సందేహం వలదు చక్రి' సర్వోపగతుండు ఎందెందు వెతికిచూసినా అందందే గలడు అన్నట్లు సర్వాంతరయామిగా విస్తరించింది. గతంలో లేదని కాదు కానీ ఇప్పుడుఅది శ్రుతిమించిపోతున్నది. దేనికైనా హద్దూపద్దు ఉండాలి. దారులుకొట్టి బతికే బందిపోట్లు సైతం దోపిడీ తర్వాత దోపిడీకి కొంత వ్యవధి ఇస్తారు. కానీ కొందరు అవినీతి అధికారులు ఆ వ్యవధి కూడాఇవ్వడంలేదు. అటు కేంద్ర దర్యాప్తు సంస్థలు కానీ, ఇటు రాష్ట్రాల్లో ఉన్న అవినీతి నిరోధక విభాగాలు కానీ అవినీతిపరులను వలపన్ని పట్టు కుంటున్నారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్న అక్రమ మార్కులపై దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నారు. వేలాది రూపాయలే కాదు లక్షల్లో లంచాలు తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడుతున్నారు. కేసులు నమోదుచేసి, అరెస్టు చేసి జైళ్లకు పంపుతున్నారు. ఇవన్నీ పత్రికల్లో, టీవీల్లో ప్రసారం అవుతున్నాయి. ఇంత పెద్దఎత్తున దాడులు జరుగుతున్నా అవినీతిపరులుగా ప్రచారం చేస్తున్నా మరొకపక్క పాలకపెద్దలు కఠినచర్యలు తప్పవని హెచ్చరికలుచేస్తున్నా ఈ అవినీతిపరుల్లో ఏమాత్రం జంకుబొంకు లేకుండాపోతున్నది. ఎసిబి దాడులన్నా, సిబిఐ తనిఖీలన్నా పెద్దగా పట్టించుకోవడం లేదు. గతం లో సిబిఐ, ఎసిబిలంటే అంతోఇంతో భయభక్తులుండేవి. ఎసిబి దాడుల్లోపట్టుబడి అరెస్టు అయితే సమాజంలో విలువ ఉండదనే జంకుబిడియం ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. అవినీతిపరులకు వత్తాసుపలికే రాజకీయ నాయకులు ఎక్కువైపోయారు. కొందరు వీరికి రక్షణగా నిలబడుతున్నారు. పట్టుబడ్డ కేసులు ఏమవుతున్నాయి? ఎన్ని కేసులున్యాయస్థానాలవరకు చేరుతున్నాయి? న్యాయస్థానాల ముందుకు వచ్చిన కేసుల్లో రుజువుకాక శిక్షలనుంచి తప్పించుకొని ఎంతమంది నిర్దోషులుగా బయటపడుతున్నారు? అసలు ఈ కేసుల వెనుక ఏంజరుగుతున్నది? తదితర విషయాలు పరిశీలిస్తే ఆశ్చ ర్యకర సంగతులు వెలుగులోకి వస్తాయి. గతంలో కంటే ప్రస్తుతం కొంత శిక్షలశాతం పెరిగినా ఇప్పటికీ అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. కొందరు కేసులు మూసివేయించుకోవడమేకాక ప్రమోషన్లు కూడా పొందగలుగుతున్నారు. ప్రభుత్వ విధానాలు కానీ, చట్టంకానీ ఏమీ చేయలేకపోతున్నాయనేది ఎన్నోసార్లు బయట పడింది. రాజకీయాలతో ముడిపడి ఉన్న అవినీతిని నిర్మూలించలేకపోతే పోయారు. కనీసం నిత్యం ప్రజలను వేధిస్తున్న అవినీతి విషయంలోనైనా పాలకులుశ్రద్ధ తీసుకోవాలి. అవినీతి రకరకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మూడో మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. మూడోనేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశాలు ఉండవు. సమయం, సందర్భాన్ని బట్టి, వదంతులనుబట్టి, ఆరోపణలు, నిజానిజాలు వ్యక్తి గత గుణగణాలు, గత, ప్రస్తుత స్థితిగతులను బట్టి, వనరుల తాహతును బట్టి ఎవరికివారు ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే. అంతేకానీఫోటోలతోనో, ప్రత్యక్ష సాక్ష్యులతోనో సామాన్యులు రుజువుచేయడం సాధ్యమయ్యేపని కాదు. ముడుపులు ఇచ్చినవారు తాము ఇచ్చినట్లు, తీసుకున్నవారు తాముతీసుకున్నట్లు చెప్పరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరు కలిసి ఖండిస్తారు. ఇలాంటిఅవినీతిని అరికట్టడానికి కొంతకష్టపడాల్సి వస్తుంది. కానీ మరొక అవినీతి బాహాటంగా ప్రజలందరి ముందు వికృతరూపం ధరించి నాట్యంచేస్తున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఇదే అవినీతి ఏప్రభుత్వాన్ని అయినా అప్రతిష్టపాలు చేస్తుంది. ఏదిఏమైనా ఎంతోవ్యయప్రయాసాలకుఓర్చి ఎన్నో సంస్థలను, బ్యాంకులను ఒప్పించి, మెప్పించి తెచ్చిన లక్షలాదికోట్లరూపాయల అప్పులు వడ్డీతోసహా ప్రతిపైసా ప్రజలేచెల్లించాల్సి ఉంటుంది. అప్పులు తెచ్చుకున్న ఈ నిధులు దుర్వినియోగంకాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యంలోని పాలకులపై ఉంది.



సాధారణంగా ప్రతివారు 'నాకు' ముక్తి కావాలనుకుంటారు. ఇది సరికాదు. 'నాకు' అనే పదం నుండి ముక్తి కావాలి.

రమణ మహర్షి



ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.

అరిస్టాటిల్

# అంతులేని ప్రమాదాలు..అడ్రస్‌లేని 'భద్రత'

ప్రమాదాల నివారణకు పటిష్టమైన తక్షణ చర్యలు అవసరమని గుర్తించిన ఐక్యరాజ్యసమితి 2011-2020 వరకు అంతర్జాతీయరోడ్డు భద్రతా కార్యాచరణ దశాబ్దంగా ప్రకటించి కొన్ని కార్యక్రమాలు చేపట్టింది. వివిధ శాఖల మధ్య సన్నిహిత సమన్వయసహకారాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పక్షాల క్రియాశీలభాగస్వామ్యం ద్వారా ఈ ప్రమాదాలకు చాలావరకు అడ్డుకట్ట వేయవచ్చునని ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది. అమెరికా, ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్‌డమ్, నెదర్లాండ్స్ తదితర దేశాల్లో కట్టుదిట్టమైన భద్రతా చట్టాలను కఠినంగా అమలు చేస్తూ ప్రమాదాలను చాలావరకు నియంత్రించగలిగారు. ప్రమాదాలకు గురైనవారు మృత్యువాతపడకుండా సకాలంలో వైద్యసహాయం అందించేలా స్వీడన్‌లో 1997లో ప్రారంభించిన 'విజన్ జీరో' లక్ష్యసాధనలో చాలావరకు సఫలీకృతమైందని చెప్పొచ్చు. కానీ భారత్‌లో మాత్రం మరణాల సంఖ్య పెరుగుతూనే ఉన్నది.

**దామెర్ల సాయిబాబ**

రోడ్డెక్కిన మనిషి సురక్షితంగా ఇంటికి తిరిగివస్తాడనే నమ్మకం లేకుండాపోతున్నది. రోడ్ల అభివృద్ధికి సోపానాలు అంటారు. ఆ రహదారులే మృత్యువుకు చిరునామాలుగా మారుతుంటే ఏమని చెప్పుకోవాలి? దేశంలో ప్రతి యేడాది దాదాపు లక్షాయాభైవేల మందికిపైగా మృత్యువాతపడుతున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. రోజూ సరాసరి 1130 ప్రమాదాలు జరుగుతుంటే 422 మంది మరణిస్తున్నారు. ప్రతి గంటకు జరుగుతున్న 47ప్రమాదాల్లో 18 మంది మరణిస్తున్నట్లు అధికార వర్గాలే వెల్లడిస్తున్నాయి. 2021 సంవత్సరంలో మొత్తం నాలుగు లక్షల పన్నెండువేలకుపైగా ప్రమాదాలు జరిగితే దాదాపు లక్షాయాభైనాలుగువేల మంది మృత్యువాతపడ్డారు. మరో మూడు లక్షల ఎనభైఐదువేల మంది వరకు క్షతగాత్రులయ్యారు. ఇక 2022 సంవత్సరంలో నాలుగు లక్షలకుపైగా ప్రమాదాలు జరిగితే లక్షాయాభైఐదువేల ఆరువందల మందికిపైగా అసువులు బాశారు. ఇలా ప్రమాదాల్లో మరణించేవారి సంఖ్య, క్షతగాత్రులయ్యేవారి సంఖ్య వింటుంటే ఆవేదనేకాదు ఆందోళన కలుగుతుంది. ఇక దేశంలోనే ప్రమాదాల్లో తెలుగురాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. ప్రమాదం జరగని రోజంటూ లేకుండాపోతున్నది. తాజాగా మొన్న గురువారం తెల్లవారుజామున తిరుపతి సమీపంలో ఎర్రేపేట్ మండలం మేర్లపాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లీ కుమారుడు ఐదేళ్ల మనవరాలు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి గ్రామానికి చెందిన ఆ కుటుంబం పిల్లలకు పుట్టెంట్రుకలు తీయించుకొని వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నది. ఇక ఖమ్మం జిల్లాలో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇంకో ముగ్గురు చనిపోయారు. హైదరాబాద్ నుండి వైరామండలంలోని స్వగ్రామం ముప్పలమడుగు వెళ్తుండగా మరో కొన్నినిమిషాల్లో సొంత ఇంటికి చేరుకుంటున్న సమయంలో ప్రమాదానికి గురై దంపతులతోపాటు ఐదేళ్ల కుమారుడు కూడా మృతిచెందాడు. ఇక రంగారెడ్డి జిల్లాలో జరిగిన ప్రమాదంలో ట్రాక్టర్ బోల్తాపడి ఇద్దరు మృతిచెందారు. పెనుబల్లి మండలం పిఎం బంజర వద్ద జరిగిన లారీప్రమాదంలో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లాడవద్ద జరిగిన ఆటో ప్రమాదంలో పద్నాలుగేళ్ల చింతలపల్లిసాయి ప్రాణాలు వదిలాడు. మొన్న ఒకటే రోజు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ప్రమాదాల్లో పదిహేను మందికిపైగా మరణించగా మరో డజన్ మందివరకు గాయపడ్డారు. అంతకుముందు మహారాష్ట్రలోని ఔరంగాబాద్ సమీపంలో జరిగిన ప్రమాదంలో సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన నలుగురు అన్నదమ్ములు మృతిచెందారు. ఇక పటాన్ చెరువు దగ్గర మరో ప్రమాదంలో కాళ్లపారాణి ఆరకముందే పెళ్లికూతురుతోసహా మరొక మహిళ ప్రాణాలు కోల్పోయారు. అయితే ప్రమాదాల నివారణకు అడపాదడపా ప్రయత్నాలు జరు గుతున్నాయి. ఎవరైనా ముఖ్యులు చనిపోయినప్పుడు పెద్దసంఖ్యలో పేదప్రజలు, కూలీనాలిజనాలు రహదారి ప్రమాదాలకు గురై మరణించినప్పుడు ఈ రోడ్డు ప్రమాదాల గూర్చి చర్చించడం, చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించడం ఆ తర్వాత మరిచిపోవడం ఆనవాయితీగా మారిపోయింది. అధిక శాతం ప్రమాదాలు చోదకుల నిర్లక్ష్యం, తప్పిదాల వల్లనే జరుగుతున్నాయని నిపుణుల అధ్యయనంలో తేలింది. కొందరు డ్రైవర్లు మద్యంసేవించి వాహనాలు నడుపుతుండడంవల్ల కూడా ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. మరొకపక్క రహదారుల్లో మద్యంషాపులు పెట్టి అమ్మేందుకు పాలకులు కూడా ప్రోత్సహిస్తున్నారు. దీనివల్ల పాలకులు ఆశించిన మేరకు ఆదాయం పెరుగుతుండవచ్చు కానీ జరుగుతున్న అనర్థాలను పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఒకరు కాదు, ఇద్దరు కాదు పదులు, వందలు కాదు, వేలసంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు అసువులు బాస్తున్నారు. దేశవ్యాప్తంగా ఈ పదేళ్లలో పది, పది హేను లక్షలమంది మృత్యువాతపడ్డారంటే ప్రమాదాలు ఏస్థాయిలో ఉన్నాయో, ఎన్ని కుటుంబాల్లో చిచ్చుపెడుతున్నాయో చెప్పకనే చెబుతున్నాయి.

ఒక్క మాట

కుటుంబ సభ్యులను కోల్పోయిన ఆ అభాగ్యులకు ఏమిచ్చినా, మాటలతో ఎంతఊరట కల్పించినా ఆలోటు తీర్చలేం, పూడ్చలేం. ప్రమాదాలకు గురై అసువులు వీడిన వారి శవాలను తీసుకువెళ్లే ఆర్థికస్తోమత లేక బంధువులు అక్కడికక్కడే ఖననం చేసిన సంఘటనలు కోకొల్లలు. తమ ఆప్తులను కడసారి చూడడానికి కూడా నోచుకోని వారెందరో ఉన్నారు. ఈప్రమాదాల నివార ణకు పాలకులు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయడంలేదేమోననిపిస్తున్నది. రోడ్డురవాణా విభాగంలో ఎన్ని చర్యలు తీసుకున్నా దళారుల ప్రమేయాన్ని పూర్తిగా నిరోధించలేకపోతున్నారు. ప్రభుత్వ విధానంలోనే ప్రజాసంక్షేమం కంటే ఆదాయమే పరమార్థంగా ఉన్నదేమోననిపిస్తున్నది. ఎవరు ఎలా పోయినా, ఎంత మంది ప్రాణాలు అర్థాంతరంగా గాలిలో కలిసిపోయినా, ఎన్నిలక్షల కుటుంబాలు వీధినపడినా ధనార్జనే ధ్యేయంగా పాలకులు వ్యవహరిస్తున్నారు. ఎన్నిసార్లు నిబంధనలు ఉల్లంఘించినా, కాలం చెల్లిన వాహనాలతో నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై ఇష్టానుసారంగా తిప్పుతున్నా తమకు డబ్బుకడితే చాలన్నట్లు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంటే, మహాఅయితే జరిమానా చెల్లిస్తే చాలు అనే ధీమాతో వాహనచోదకులు బరితెగిస్తున్నారు. ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టే పాలకులు నిర్లక్ష్యంగా వాహనాలను నడిపేవారి నుంచి జరిమానాలు వసూలు చేయాలని అధికారులకు లక్ష్యాలు నిర్ణయిస్తుంటే ఏమనుకోవాలి? ప్రమాదాలు జరగకుండా చూడడం కంటే నిబంధనలను ఉల్లంఘిస్తున్నవారిపై కేసులు పెట్టి జరిమానాలు విధించడం తద్వారా ప్రభుత్వ ఖజానాకు రాబడిని ఇబ్బడిముబ్బడిగా పెంచడం లక్ష్యంగాఉన్నట్లు కన్పిస్తున్నది. అంతేకాదు నెలనెలా ఎన్నికేసులు పెట్టాలి? ఎంత డబ్బు వసూలు చేయాలో లక్ష్యాలు నిర్ణయిస్తున్నారంటే పరిస్థితి ఏ స్థాయికిపోయిందో అర్థంచేసుకోవచ్చు. సందట్లో సడేమియా అన్నట్లు కొందరు అధికారులు ఈ పేరుతో సొంత ఖజానాను నింపుకుంటున్నారు. ఇక్కడ ప్రమాదాల నివారణకు అందుకు కారణమయ్యే వాహనాల కట్టడి అనే లక్ష్యం నీరుగారిపోగా, అటువంటి వాహనాలకే పర్మిట్లు, లైసెన్సులు జారీ అవుతున్నాయి. యేడాది యేడాదికి ప్రమాదాలు పెరిగి పోతుంటే కమిటీలు, సమావేశాలు, చర్చలంటూ కాలం గడుపుతున్నారేతప్ప పటిష్టమైనచర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. గతంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీనియర్ పోలీసుఅధికారి నేతృత్వంలో రోడ్‌సేఫ్టీ అథారిటీని ఏర్పాటు చేశారు. కానీ ఈ విభాగానికి కనీస అవసరాలను కూడా పట్టించుకోలేదు. నిధులు, విధులు, చివరకు సిబ్బందిని కూడా కేటాయించకపోవడంతో ఆ అథారిటీ కేవలం అలంకారప్రాయంగా మిగిలిపోయింది. రోడ్డు ప్రమాదాలు భారతదేశంలోనేకాదు యావత్ ప్రపంచంలో కూడా ఈ ప్రమాదాలు కలవరపరుస్తున్నాయి. ప్రమాదాల నివారణకు పటిష్టమైన తక్షణచర్యలు అవసరమని గుర్తించిన ఐక్యరాజ్యసమితి 2011-2020 వరకు అంతర్జాతీయరోడ్డు భద్రతా కార్యాచరణ దశాబ్దంగా ప్రకటించి కొన్నికార్యక్రమాలు చేపట్టింది. వివిధ శాఖల మధ్య సన్నిహిత సమన్వయసహకారాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పక్షాల క్రియాశీలభాగస్వామ్యంద్వారా ఈ ప్రమాదాలకుచాలావరకు అడ్డుకట్ట వేయవచ్చునని ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది. అమెరికా, ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్‌డమ్ నెదర్లాండ్స్ తదితర దేశాల్లో కట్టుదిట్టమైన భద్రతా చట్టాలను కఠినంగా అమలు చేస్తూ ప్రమాదాలను చాలావరకు నియంత్రించగలిగారు. ప్రమాదాలకు గురైనవారు మృత్యువాతపడకుండా సకాలంలో వైద్యసహాయం అందించేలా స్వీడన్‌లో 1997లో ప్రారంభించిన 'విజన్‌జీరో' లక్ష్యసాధనలో చాలావరకు సఫలీకృతమైందని చెప్పొచ్చు. కానీభారత్‌లో మరణాల సంఖ్య పెరుగుతూనే ఉన్నది. నిత్యం రహదారులు రక్తసిక్తమవుతూ అనేక కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి. వేలాది మంది అంగవైకల్యంతో జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవాలుగా బతుకులీడుస్తున్నారు. కుటుంబ యజమాని చనిపోతే ఆ కుటుంబం పరిస్థితి ఎలాఉంటుందో ఊహించుకోవచ్చు. రోడ్డు ప్రమాదాల నివారణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించడమాని మానవతాదృష్టితో ప్రమాదాలనివారణకు త్రికరణశుద్ధిగా నడుంకట్టాలి.

# ఆదాయంలో ఏపిని అధిగమించిన తెలంగాణ!

**శిరందాసు నాగార్జున**

రాష్ట్రం విడిపోయిన తరువాత తెలంగాణ అనేక విధాల లాభపడుతోంది. రాజకీయ, పరిపాలన, ఆర్థిక కారణాలు ఏవైనా కానీ ఆంధ్రప్రదేశ్ మాత్రం బాగా వెనుకబడిపోతోంది. అభివృద్ధి, విదేశీ పెట్టుబడులు, పారిశ్రామిక, సాఫ్ట్‌వేర్ రంగాలలో తెలంగాణ దూసుకుపోతోంది. ఎపి మాత్రం రోజు రోజుకు దిగజారిపోతోంది. ఓపక్క తెలంగాణలో అనేక కొత్త పరిశ్రమలు వస్తుంటే, ఎపిలో మాత్రం కొత్త పరిశ్రలు రాకపోగా ఉన్న పరిశ్రమలుకూడా తరలిపోవడం లేదామూతవేయడం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల్లో అనేక మార్పు వచ్చాయి. వనరులు, జనాభా, నైపుణ్యం, కలిగిన మానవ వనరుల విషయంలో ఆంధ్రప్రదేశ్‌పై చేయిగా ఉంది. విభజన తర్వాత మొదటిసారిగా ఆదాయంలో తెలంగాణ ఎపిని అధిగమించింది. జీఎస్టీ, సేల్స్, ట్యాక్స్, రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం ఎపి ఆర్థిక వ్యవస్థకు ప్రధాన వనరుగా ఉంది. తెలంగాణతో పోలిస్తే గత ఆర్థిక సంవత్సరంలో ఎపిలో అవి బాగాతగ్గాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎపి కంటే తెలంగాణ ఆదాయం రూ. 1077 కోట్లు పెరిగింది. 2021-22తో పోల్చితే 2022-23 తెలంగాణ ఆదాయం రూ. 31,881 కోట్లు పెరగగా, ఎపి ఆదాయం రూ. 5,730 కోట్లు మాత్రమే పెరిగింది. దీంతో ఎపికి మించి తెలంగాణ 1,077 కోట్లఆదాయం అధికంగా సంపాదించింది. 2022-23లో కేంద్ర ప్రభుత్వం నుంచి ఎపికి రూ. 36,048 కోట్లు గ్రాంట్లు అందగా, తెలంగాణకు రూ. 13,179 కోట్లు మాత్రమే వచ్చాయి. అంటే తెలంగాణ కంటే ఎపికి రూ. 22,869 కోట్లు ఎక్కువ గ్రాంట్ వచ్చింది. అయినప్పటికీ ఆదాయంలో తెలంగాణ మొదటిసారిగా ఎపిని అధిగమించింది. అనేక కారణాల వల్ల ఎపిలో జీఎస్టీ, సేల్స్‌టాక్స్, రిజిస్ట్రేషన్ వంటి రాబడులు తగ్గాయి. 2021-22లో జీఎస్టీ రూపంలో తెలంగాణకు రూ.34,489 కోట్లు రాగా ఎపికిరూ. 34262 కోట్లువచ్చాయి. అలాగే 2022-23లో తెలంగాణ జీఎస్టీ ఆదాయం రూ. 41,888 కోట్లకు పెరిగింది. ఎపి జీస్టీ ఆదాయం మాత్రం రూ. 38,840కోట్లకు మించలేదు. సేల్స్‌టాక్స్ రాబడిలో కూడా ఎపి వెనుకబడిపోయింది. గత ఆర్థిక సంవత్సరంలో పెట్రోల్, డీజిల్ మద్యంపై విక్రయ పన్ను ద్వారా తెలంగాణకు 29,604 కోట్లు రాగా ఎపికి రూ.18,004 కోట్లు మాత్రమే వచ్చాయి. 2021-22లో ఎపికి వచ్చిన సేల్స్‌ట్యాక్స్‌కంటే ఇది రూ.2,900 కోట్లు తక్కువ. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మద్యం అమ్మకాలద్వారా తెలంగాణ రూ.18,470 కోట్ల ఆదాయాన్ని ఆర్జించగా ఎపి రూ.14,798 కోట్లు మాత్రమే ఆర్జించింది. తెలంగాణతో పోలిస్తే స్టాంపుల రిజిస్ట్రేషన్ల ఆదాయంలో కూడా ఎపి వెనుకబడిపోయింది. 2022-23లో రిజిస్ట్రేషన్ల ద్వారా ఎపికి రూ.8,022 కోట్లు రాగా తెలంగాణకు రూ. 14,228 కోట్లు వచ్చాయి. 2021-22తో పోలిస్తే తెలంగాణ రిజిస్ట్రేషన్ల ఆదాయం రూ.2వేల కోట్లు పెరగ్గా, ఎపి ఆదాయం రూ.400కోట్లు పెరిగింది. ప్రభుత్వ భూములు అమ్మి ఆదాయం సమకూర్చుకోవాలని ఎపి ప్రభుత్వం భావించి 2021లో మిషన్ ఎపి బిల్డ్‌ను ప్రారంభించింది. అయితే హైకోర్టు అడ్డు చెప్పడంతో ఎపి ప్రభుత్వం ఆ ఆలోచనను విరమించుకుంది. దీంతో ఎపి ప్రభుత్వం ప్రభుత్వ భూములను బ్యాంకుల్లో తాకట్టుపెట్టి అధిక వడ్డీకి వేల కోట్లు అప్పులు తీసుకుంది. విదేశీ పెట్టుబడులకు సంబంధించి కేంద్రప్రభుత్వ రంగసంస్థ డిపార్ట్‌మెంట్ ఆఫ్‌ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీఅండ్ ఇంటర్నల్ ట్రేడ్‌నివేదిక ప్రకారం 2019 అక్టోబరు నుంచి 2022 డిసెంబరు వరకు తెలంగాణ 7వస్థానంలో ఉంటే ఎపి 14వస్థానంలో ఉంది. మిగిలిన పొరుగు రాష్ట్రాలు కర్ణాటక 2వస్థానంలో, తమిళనాడు 5వస్థానంలో ఉన్నాయి. తీర ప్రాంతంలో ఉన్న రాష్ట్రం ఈ స్థితిలో ఉండడం బాధాకరం. రాష్ట్రంలో నైపుణ్యత కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయి. అయినా పెట్టుబడులు పెట్టడానికి పెట్టుబడిదారులు రాష్ట్రానికి ఎందుకు రావడం లేదు. ఉన్న పరిశ్రమలు ఎందుకు మూతపడుతున్నాయి? ఎందుకు తరలిపోతున్నాయి? ఆదాయం లో ఎందుకు ఇంత వెనుకబడిపోతున్నామో ఆలోచించాల్సిన అవసరం అందరికి ఉంది.

# చరిత్ర సృష్టిస్తున్న నారీమణులు

**బి. లలితానంద ప్రసాద్**

ఇటీవల ప్రకటించిన జాతీయ సివిల్ సర్వీసుల్లో అత్యున్నత నాలుగు స్థానాల్లో మహిళలు ఉండడం దేశానికి ఎంతో గర్వకారణం. ఇది వరుసగా రెండో సంవత్సరం ఇలా రావడం మరింత మహదానందం కలిగిస్తుంది. గత శతాబ్దంలో సాహిత్యపరంగా సామాజికంగా అస్తిత్వ ఉద్యమాలు ఆరంభానికిముందు రచయితలు విరివిగా కాల్పనిక నవలలు రాస్తుండేవారు. అవి ఎంతో ప్రాచుర్యం పొంది పాఠకుల సంఖ్య విపరీతంగా పెరగడం అందరికీ తెలిసిందే. అప్పట్లో అమ్మాయి పుడితే మరో రచయిత్రి పుట్టిందని అనేటంతగా, పైగా అప్పటి యువకుల్ని బాలికలతో పోల్చి ఎద్దేవా చేస్తున్నట్లు జోకులు వస్తుండేవి. ఆమె నవలలు రాసి బతుకుతుంది. నీవు ఎలా బతుకుతావురా? లాంటివి. ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా తాజాగా ఓ కార్టూన్లో పాప పుడితే హాస్పిటల్ వారు ఐఎఎస్, ఐపిఎస్ తండ్రి అయ్యారనే చెప్పడం ఇప్పటిపరిస్థితికి అద్దం పడుతుంది. ఈ సందర్భంగా సుధామూర్తి గారి మాటలు వాస్తవాలని ధ్రువీకరించాయి. 'నేను మూర్తి గారిని పారిశ్రామికవేత్తను చేస్తే మా అమ్మాయి ఏకంగా తన భర్తని బ్రిటన్ ప్రధాని చేసింది. ఆమాటలు వారి వ్యక్తిత్వ ఔన్నత్యానికి, అపార ఆత్మవిశ్వాసానికి ప్రతీకలు. ప్రతి మగవాడి విజయం వెనుక కూడా మహిళలు ఉంటారు అనడానికి ఇలాంటివి ఎన్నో తిరుగులేని దాఖలాలు. మహాదార్శనిక రచయిత గురజాడ 'ఆధునిక స్త్రీ చరిత్రను తిరగరాస్తుంది' అనేది ఆయా రూపాల్లో ఇప్పుడిప్పుడే సాక్షాత్కరిస్తుంది. మనదేశానికి సంబంధించి ఇదంతా ఇంచుమించు గత రెండు శతాబ్దాల్లో ఎందరెందరో మహోన్నత సంస్కర్తల కృషి ఫలితం. దాదాపు అన్ని మతాలు స్త్రీలపై పలు రూపాల్లో ఆంక్షలు పెట్టడంలో అప్పటికీ, ఇప్పటికీ, దుర్మార్గంగా, కిరాతకంగా పోటీపడుతూనే ఉన్నాయి. అయినా నాగరికులు అనుకునే పశ్చిమ దేశాల కన్నా ఎంతో ముందుగానే ఆసియా దేశాల్లో గోల్డామీర్, సిరిమావో బండారునాయకే, ఇందిరాగాంధీ, బెనజీర్ భుట్టో, షేక్‌హసీనా లాంటివారు ఆయా దేశాల్లో ప్రభుత్వాధినేతలయ్యారు. ప్రపంచా నికి తమ సామర్థ్యాన్ని నిరూపించారు. పైగా కొన్ని పాశ్చాత్య దేశాల వారి కన్నా ముందుగానే ఇక్కడ మహిళలకు ఓటు హక్కు లభించింది. నిజానికి ఈ స్వల్ప ఒకటిన్నర రెండు శతాబ్దాల కాలం కన్నా తొలినుండి స్త్రీలకు తగినంతగా స్వేచ్ఛ, విద్య, సమానస్థాయి లాంటివి ఇచ్చి అన్నివిధాలా ప్రోత్సాహం ఇచ్చిఉంటే మనదేశంతోపాటు ప్రపంచమంతా కూడా ఊహించలేనంతగా ఉన్నతత్వాన్ని మహిళాశక్తి సాధించగలిగి ఉండేది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. మన పాలనా వ్యవస్థలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా అత్యున్నత స్థానాలను ఐఎఎస్, ఐపిఎస్ ఎంపికైన మహిళలు 2018నుండి ఇటీవల ఫలితాలవరకు గణనీయంగాఉన్నారు. గతంలోని వారు 24 శాతం నుంచి 24 శాతానికి పెరిగారు. ఇది



ఎంతో ఆహ్వానించదగిన అత్యంత అవశ్యకత పరిణామం. మనతోపాటు ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలలో తగినంత బాధ్యతాయుతంగా, జవాబుదారీతనం కలిగి ఉండటానికి వారి భాగస్వామ్యం తప్పనిసరిగా పరిగణించాల్సి ఉంది. అది బహుళ ప్రయోజనాలకు దారితీస్తుందని నిష్పాక్షిక విజ్ఞులు అందరూ విశ్వసిస్తున్నారు. అన్ని రంగాలలో వారు మరింతగా రావాలని కోరుకుంటున్నారు. అయితే వాస్తవానికి మనదేశంలో అన్ని రంగాలలో వివిధ స్థాయిల్లో పలు హోదాల్లో సమానవకాశాలు పొందటానికి మహిళలు బహుదూరంలో ఉన్నారు. అందునా ప్రభుత్వరంగ ఉన్నతస్థానాల్లో మరింతగా ఇందుకు ఉదాహరణగా గత 70 సంవత్సరాలలో మనకు ఒక్క మహిళా కేబినెట్ సెక్రటరీ లేరు. మార్పుదిశగా పవనాలు ఏమాత్రమైనా ఈ శతాబ్దంలోనే ఆరంభమయ్యాయి. 2001లో తొలిసారిగా ఫారెన్ సెక్రెటరీగా ఓ మహిళ నియమితులయ్యారు. అలాగే తొలిఫైనాన్స్ సెక్రటరీ 2011లో ఓ మహిళా అధికారిని నియమించారు. ఇదిలా ఉంటే 2021లో యునైటెడ్ నేషన్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాం పౌర పాలనలో జెండర్ సమానత్వం గ్లోబల్ రిపోర్టు ప్రకారం మనదేశంలో ఉన్నత న్యాయస్థానాల్లో మహిళలు ఉన్నది కేవలం 12 శాతం. అదే సింగపూర్‌లో 29 శాతం. ఆస్ట్రేలియాలో 40 శాతం. స్వీడన్లో 53 శాతం. ఇక దశాబ్దాలు గడుస్తున్నా ఎన్ని ప్రభుత్వాలు మారిన పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుకి అతిగతిలేకపోవడం మన శాసనకర్తల చిత్తశుద్ధికి నిదర్శనం. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫలితాల ప్రకారం వీటిలో ఉత్తమ ఫలితాల సాధనలో అనంతర ఎంపిక, మరింత పైస్థాయికి చేరడం అసాధ్యమేమీ కాదని వీరంతా నిరూపించారు. ఈ సివిల్స్ ద్వారా సాధించినస్థానాలు, ఉన్నత పదవులు రాజకీయాల్లో వారిలాగా తాత్కాలికమైనవి కావు. వారికి సుదీర్ఘకాలం ప్రజలందరికీ సేవ చేసుకునే అవకాశం లభిస్తుంది. వారి చిత్తశుద్ధి, అంకితభావంపైన ఏ దేశం భవిష్యత్తు అయినా ఆధారపడి ఉంటుంది. పైపెచ్చు వీరికి రిజర్వేషన్ ద్వారా రాజకీయపదవులు పొందిన మహిళలకు నిరంతరం వెన్నంటి ఉండే వారి కుటుంబ సభ్యులు లేక నియమించిన పెత్తందార్లు లాంటి మగవారి బెడద, జోక్యం ఉండదు. వారిని వారి పదవిని నామవాశిష్టం చేయడం అంతకన్నా ఉండదు. ఎవరి వల్లకాదు. ఈ రీత్యా ఈ స్థానాల్లోకి మరింతగా మహిళలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేవలం మహిళలకు సంబంధించిన మొత్తం బ్యూరోక్రసీకి సంబంధించి అగ్రరాజ్యమైన అమెరికా, చైనాలతో పోలిస్తే పూరించాల్సిన వెకెన్సీలు ఎన్నోఉన్నాయి. గత సంవత్సరం పార్లమెంటరీ కమిటీ రిపోర్టు ప్రకారం విధుల నిర్వహణకు అవసరమైన నిర్దేశిత ఐఎఎస్‌ల కన్నా ఉన్నవారు జమ్మూకాశ్మీర్‌లో 57శాతం, జార్ఖండ్‌లో 37 శాతం తక్కువగా ఉన్నారు. ఇలాగే ఇతర రాష్ట్రాల్లోనూ పరిస్థితి నెలకొనిఉంది. ఒకపక్క ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిఉండి మరోపక్క ఎంతో వైవిధ్యభరిత సంక్లిష్ట సమాజంలో ఇంకోపక్క వేగంగా పురోగమిస్తున్న ఆర్థిక వ్యవస్థలో సమాంతరంగా పలు రూపాల్లో వివిధ రుగ్మతలను ఎదుర్కొంటున్న వ్యవస్థలో బ్యూరోక్రసీ తగినంతగా లేనప్పుడు, ఉన్నది సమర్థవంతంగా పనిచేయనప్పుడు ఆ జాతి యావత్తు భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుంది. వీటిని పరిగణనలోకి తీసుకుని తక్షణం సరిదిద్దవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రజావాక్కు

## హోటళ్లలో నాణ్యతాలోపం

రాష్ట్రంలో చాలా హోటళ్లలో నాణ్యత ఉండటం లేదు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆహార పదార్థాల నాణ్యత ఉండేలా చూడాల్సిన అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారు. పట్టించుకునే నాథుడే లేడనే ధీమాతో హోటల్ యాజమాన్యం యధావిధిగా నాణ్యత పాటించడంలేదు. ప్రభుత్వ నియమం ప్రకారం హోటల్‌యజమానులు వారుఅందించే ఉత్పత్తులుసేవ, మెనూ, ధర ట్యాగ్‌ను పోస్ట్ చేయాలి. అయినప్పటికీ ఇది సక్రమంగా అమలు చేయబడటం లేదు. వారు అందించే ఆహార నాణ్యతలో కూడా ఎటువంటి మెరుగుదలలేదు. చాలామంది ప్రయాణికులు గత్యంతరం లేక హోటళ్లకు వెళుతున్నారు. రహదారి వెంట ఉన్న హోటళ్లలో నాణ్యత ఏమాత్రం ఉండదు. మంచి నీరుఅందుబాటులోఉంచడంలేదు. ఇక ఇక్కడఉన్న టాయిలెట్స్ ఎటువంటి పారిశుధ్యం లేక అధ్వాహ్నంగా ఉంటున్నాయి. కల్తీ ఆహారం తిని ప్రయాణికులు జబ్బుల పాలవుతున్నారు. ప్రభుత్వం తక్షణం ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి ప్రమాణాలు పాటించని హోటళ్లపై కొరడా ఝుళిపించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## వన్ మాన్ షో

**తమ** వ్యతిరేకులపై ఆరోపణలు వచ్చిన వెంటనే వారిపై చర్యలు ప్రారంభమైపోతాయి. ఐ.టి, సిబిఐ, ఇడిదాడులు మొదలై అరెస్టులుకూడా జరిగిపోతాయి. అస్మదీయులపై మాత్రం ఇవేమీ ఉండదు. వారుఎంత పెద్దనేరం చేసినా చూస్తూ ఊరుకుంటారు. వారిపై ఈగ వాలినా సహించరు. చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, ఎంతగొడవచేసినా పట్టించుకోరు. తమపై లైంగిక దాడిచేసిన బిజెపి, ఎమ్‌పిని అరెస్టు చేయాలని భారత్ రెజ్లర్లుకొంతకాలం నుంచిఢిల్లీలో ఆందోళన చేస్తున్నారు. పోలీసులు రెజ్లర్లను లాఠీలతో కొడుతూ నేలపై ఈడ్చుకుంటూ వెళ్లారు. ఇంత జరుగుతున్నా ప్రధానికాని మంత్రి కాని, ఎమ్‌పి కాని స్పందించలేదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ధ్యేయాన్ని గుర్తించాలి

సరైనజ్ఞానాన్ని ఆర్జించి, సమాజంలో మంచి మనుషులుగా మెలిగేలా చేయడమే చదువుధ్యేయం. అది ఇప్పుడు పక్కకు వెళ్లిపోయింది. ర్యాంకుల చట్రంలో పిల్లలు ఇరుక్కుపోయి, ఉక్కిరిబికిరి అవుతున్నారు. పెద్దలు కూడా పిల్లల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణులు కాలేదనో, మార్కులు తక్కువ వచ్చాయనో యేటా పరీక్షల ఫలితాలు విడుదలయ్యాక చాలా మంది పిల్లలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ విధానం మారాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## కూరలో కరివేపాకు!

**విజయవాడ** పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ అభివృద్ధి పనులలో కలిసి పని చేయకూడదా అంటూ పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. కలిసి పనిచేయడం తప్పులేదు కానీ అది ఆ అభివృద్ధికి కృషిచేసిన వారికికాకుండా అధికారం చెలాయిస్తున్న వారిఖాతాలో వేసుకుంటున్న వైనం ఎంపి గుర్తెరగాలి. ఉదాహరణకు కనకదుర్గమ్మవారధి, బెంజ్‌సర్కిల్ ఫ్లైఓవర్ నిర్మాణం ఘనత మాదే అని పాలకపార్టీ ప్రచారం చేసుకుంటు న్నది నిజంకాదా? మీరుకలిసిపనిచేస్తున్న అధికారపార్టీనేతల నేపథ్యం, విలువ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు. ఏ పిట్టలదొరకు టికెట్ ఇచ్చినా అభ్యంతరం లేదంటున్నారు. పార్టీ జెండా లేకపోతే అందరూపిట్టలదొరలే? మీ మీదకొవిడ్ నిబంధనలు ఉల్లంఘించారన్న నెపంతో కేసు నమోదు చేసింది నిజంకాదా? పెద్దవారైనా, చిన్నవారైనా ఇచ్చిన గౌరవం నిలుపుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## ఉపాధ్యాయ బదలీల్లో కౌన్సెలింగ్ చేపట్టాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రప్రభుత్వం టీచర్లబదలీలు చేపట్టింది. దీనిలో భాగంగా అప్లికేషన్స్ ప్రక్రియ, పాయింట్స్‌పై అభ్యంతరాలు స్వీకరణ పూర్తిచేసింది. తర్వాత ఫైనల్ సీనియారిటీ లిస్ట్ విడుదలచేయడం, వెబ్‌ఆప్షన్స్ ప్రక్రియచేపట్టాల్సి ఉంది. వెబ్ ఆప్షన్స్ ప్రక్రియ కంపల్సరీ బదలీకి అవుతున్న ఉపాధ్యాయులకు కష్టంతో కూడుకున్న వ్యవహారంగా మారింది. ఎందుకంటే టీచర్ల బదలీలు ఉమ్మడి జిల్లా ప్రాతిపదికగా జరుగుతున్నాయి. సాధారణంగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సుమారు మూడువేలకు పైగా సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఖాళీలు ఉంటున్నాయి. ఈ తరుణంలో తప్పనిసరి బదలీ కావాల్సిన ఎస్జీటీ టీచర్స్‌వెబ్ ఆప్షన్స్ ద్వారా మూడువేలకుపైగా ఇవ్వడం తలకిమించిన భారం అవుతున్నది. దీంతో సగటు ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి, మానసిక ఆందోళనకు, ఆవేదనకు గురవుతున్నారు.

-వాసిలిసురేష్, నెల్లూరుజిల్లా

## ఆర్థికవృద్ధిరేటు గతంకంటే ఎక్కువే!

**జాతీయ** గణాంక కార్యాలయం గత ఆర్థిక సంవత్సరంలో మన దేశ ఆర్థికవృద్ధి రేటు ఏడు శాతంగా ఉంటుందని వేసిన అంచనాలకు మించి 7.2 శాతం వృద్ధిని సాధించిందని, అంతేకాకుండా మనదేశం ప్రపంచంలోనే అత్యంత వేగవంత వృద్ధిని నమోదు చేస్తున్న వర్ధమాన దేశంగా మారిందని ఇటీవల విడుదలచేసిన అధికారగణాంకాలు స్పష్టంచేశాయి. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థకు డోకాఉండదని దీమా వ్యక్తం చేశారు.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com




# విజయవాడ వార్త



# గ్రామస్వరాజ్యం తీసుకొచ్చాం








డాక్టర్ వైఎస్సార్ యంత్ర సేవా పథకం-రాష్ట్రస్థాయి రెండో మెగామేళా సందర్భంగా శుక్రవారం గుంటూరులో ట్రాక్టర్లు, కంబైన్ హార్వెస్టర్లు, ఇతర వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమానికి జెండా ఊపి ప్రారంభించిన సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

-రూ.361.29 కోట్ల విలువైన 2,562 ట్రాక్టర్లు, 100 కంబైన్డ్ హార్వెస్టర్ల పంపిణీ
-రైతుల గ్రూప్‌ల ఖాతాల్లో రూ.125.48కోట్ల సబ్సిడీ జమ
-రైతులకు అండగా నిలిచేందుకు వైఎస్సార్ యంత్రసేవా యాప్

**-గుంటూరులో వైఎస్సార్ యంత్రసేవా పథకం మెగామేళా ప్రారంభంలో సిఎం జగన్**

**గుంటూరు, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల వ్యవస్థను పటిష్టపరుస్తూ రైతులకు మంచి జరిగించాలనే తపన, తాపత్రయంతో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని రైతులకు అండగా నిలిచి గ్రామస్వరాజ్యం తీసుకువచ్చామని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రతి ఆర్బీకే సెంటర్‌లో యంత్రాలకు రూ.15 లక్షలు కేటాయించామని, రైతులకు ఏం అవసరమో, వారినే అడిగి అందజేస్తున్నామని తెలిపారు. అతి తక్కువ అద్దెతో యంత్రాలను అందుబాటులోకి తీసుకు




వచ్చామని అన్నారు.. 15రోజుల ముందుగానే యంత్రాలను బుక్ చేసుకునేలా డాక్టర్ వైఎస్సార్ యంత్ర సేవా యాప్‌ను కూడ అందుబాటులోకి తీసుకొచ్చామని సిఎం తెలిపారు. శుక్రవారం గుంటూరు సిటీలోని చుట్టుగుంట సెంటర్ వద్ద ట్రాక్టర్లు, కంబైన్డ్ హార్వెస్టర్లను సిఎం జెండా ఊపి ప్రారంభించారు.. అంతకుముందు రైతన్నలను ఉద్దేశించి సిఎం మాట్లాడారు.. ప్రతి ఆర్బీకే పరిధిలోనూ కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ కింద రెతులకు కావాల్సిన ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు అన్నీ అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ఆర్బీకే పరిధిలోని రైతన్నలు ఒకగ్రూపుగా ఏర్పడి , కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ తీసుకొచ్చి ఆర్బీకే పరిధిలోని మిగిలిన రైతులకు తక్కువ ధరకు యంత్రాలు అందుబాటులోకి తీసుకువచ్చే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. దేవుడి దయతో మనంచేసే ఈ కార్యక్రమంతో 10,444 ఆర్బీకేల పరిధిలోనూ ఇక మీదట కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ పేరుతోట్రాక్టర్లతోకూడిన వ్యవసాయ యంత్ర పరికరాలు అతి తక్కువ ధరకు మిగిలిన రైతులకు అందుబాటులోకి తీసుకువస్తూ గ్రామస్వరాజ్యం అనే పదానికి నిజమైన అర్ధం చెబుతున్నామని అన్నారు.. ఇంతకు ముందు 6,525 ఆర్బీకే స్థాయిలో, 391 క్లస్టర్ స్థాయిలోనూ కమ్యూనిటీ హైరింగ్ సెంటర్స్ రైతుల పేరుతోప్రారంభించామని తెలిపారు. ఆ పరిధిలో 3,800 ట్రాక్టర్లు, 391 కంబైన్డ్ హార్వెస్టర్లను, 22,580 ఇతర యంత్రాలను వ్యవసాయ పనిముట్లు ఇంతకుముందు పంపిణీ చేశామన్నారు.. ఇవాళ చేస్తున్న ఈ కార్యక్రమం ద్వారా మిగిలిన మరో 3,919 ఆర్బీకేల స్థాయిలో , 100 క్లస్టర్‌స్థాయి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో 2,562 ట్రాక్టర్లు, 100 కంబైన్డ్ హార్వెస్టర్లతోపాటు 13,573 ఇతర యంత్రాలను కూడ ప్రతి ఆర్బీకే స్థాయిలో అందుబాటులో ఉండేలా ఇవాళ జెండా ఊపి ప్రారంభించటం జరిగిందన్నారు. ప్రతి ఆర్బీకే స్థాయిలో రూ.15లక్షలు కేటాయించి, అక్కడ ఎటువంటి యంత్రాలు కావాలో ఆ రైతులను నిర్ణయించమని చెప్పి, వారు ఎంపిక చేసిన దాని ప్రకారం , వారి అవాసరాల మేరకుయంత్రాలు తీసుకువచ్చామన్నారు.. అదేమాదిరిగానే 491 క్లస్టర్ స్థాయిలో వరి బాగా పండుతున్న చోట కంబైన్డ్ హార్వెస్టర్లను తీసుకువచ్చామని తెలిపారు.





వివరాలు మెయిన్‌లో

## డయల్ యువర్ పోలీస్ కమీషనర్‌కు... 9 ఫిర్యాదులు

**విజయవాడ క్రైం, జూన్ 2, ప్రభాతవార్త**



డయల్ యువర్ పోలీస్ కమీషనర్ కార్యక్రమంలో శుక్రవారం విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా 9 ఫిర్యాదులను ప్రజల నుండి స్వీకరించారు. వీటిలో ట్రాఫిక్ సమస్యలు, అసాంఘిక శక్తులు, కుటుంబ కలహాలు, ఆర్థిక నేరాలు, స్థలం తగాదాలకు సంబంధించి ఫిర్యాదులను అందుకున్న ఆయన చట్ట పరిధిలో వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## కాలువల శుభ్రతకు చర్యలు

**: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్, జూన్ 2, ప్రభాతవార్త**

మిషన్ క్లీన్ కృష్ణ, గోదావరి కాలువల్లో భాగంగా నగరంలోని మూడు కాలువల శుభ్రతకు చర్యలు తీసుకోనున్నట్లు మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. కాల్వల ప్రక్షాళన కోసం ఉదయం ఆయన అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో బందరు కాలువ, ఏలూరు, రైవస్ కాల్వలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఏలూరు లాకుల వద్ద పేరుకుపోయిన చెత్త చెదారం ఉండటం, మురికినీరు లాగకపోవడం గమనించి వెంటనే శుభ్రం చేయాలని ప్రజారోగ్య శాఖాధికారులను ఆదేశించారు. నగరం లోని కాలువల ప్రక్షాళన కోసం మూడు కాలువలను శుభ్రపర్చేందుకు 600 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని, వారి పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని నోడల్ ఆఫీసర్లను ఆయన ఆదేశించారు. కెనాల్ బండ్స్ సుందరీకరణ, కాలువల పక్కన చెత్త వ్యర్థాలను వేయకుండా జల కాలుష్యాన్ని తగ్గించి ప్రజల జీవితాలకు హాని తగ్గించే విధంగా చెయ్యాలన్నారు. కాలువల్లో చెత్త, బిల్డింగ్ వ్యర్థాలను వేయరాదని, విజయవాడ నగరంలో ఉన్న మూడు కాలువలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ పర్యటనలో అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్) కెవి సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నారాయణమూర్తి, శ్రీనివాసు, హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ సురేష్‌బాబు, శానిటరీ ఇనస్పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రపంచ పొగాకు రహిత అవగాహన ర్యాలీ

**విజయవాడ, జూన్ 2, ప్రభాత'వార్త' :**

ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం సందర్భంగా పొగాకు వినియోగం వల్ల కలిగే ముప్పుపై అవగాహనకల్పించడం కోసం హెచ్‌సిజీ కాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డెంటల్‌కాలేజీ నుండి మొదలై దాదాపు ఒక కిలోమీటరు దూరం మహానాడు రోడ్డు జంక్షన్ సర్కిల్ వరకు ఈ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో హెచ్‌సిజి విజయవాడ సిఈవో యువకిషోర్ తెర్లి, డాక్టర్ కెవి శ్రీనివాసరావు, డా.చంద్రశేఖర్ రెడ్డి, డా.అనూష, డాక్టర్ మేరి సుజాత, ఓరల్ మెడిసిన్, రేడియాలసి విభాగానికిచెందిన ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు. తదుపరి పోలీసు బెటాలియన్ కోసం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు డిజిపి ఆఫీసులో అవగాహన శిభిరాన్నినిర్వహించారు. మెడికల్ డైరెక్టర్, కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ విఎస్ఎన్‌రావు తన సందేశాత్మక ప్రసంగం ద్వారా పొగాకు ఉత్పత్తులతో తలెత్తే క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు.




## ప్యారిస్ నగరం లోని రోడ్లతో పోల్చుకుంటే విజయవాడ నగరం లోని రోడ్లే బాగున్నాయి

**: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్, జూన్ 2, ప్రభాతవార్త**



ప్యారిస్ నగరం లోని రోడ్లతో పోల్చుకుంటే విజయవాడ నగరం లోని రోడ్లే బాగున్నాయని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. గత నెల 25 నుండి 28 వరకు యునైటెట్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రాం ఫ్రాన్స్ లోని పారిస్ నగరంలో జరిగిందని, నగరాల్లో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి అంతర్జాతీయ ఫోరం కాన్ఫరెన్స్ మీద ప్రెస్‌మీట్ నిర్వహించారని, హౌసింగ్ పట్టణ వ్యవహారాల శాఖ, భారత ప్రభుత్వ సన్నిహిత సహకారంతో ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్వహించడం, నగరాల్లో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే ప్రక్రియ దేశ వ్యాప్తంగా బలోపేతం చేయడమే ఈ ఫోరం యొక్క ప్రధాన లక్ష్యమని ఆ సదస్సుకు తాను హాజరయ్యానని ఆయన పేర్కొన్నారు. విజయవాడ, మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కాన్ఫరెన్స్‌కు దేశం నుండి మూడు నగరాలు ప్రాతినిథ్యం వహించాయని, అందులో విజయవాడ నగరం కూడ ఒకటని, ప్లాస్టిక్ నివారణపై సమావేశంలో చర్చ జరిగిందన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ తరపున మున్సిపల్ కమీషనర్‌గా తాను సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ విధానాన్ని వివరించడం జరిగిందన్నారు. విజయవాడ నగరంలో కాలుష్యాన్ని అరికట్టేందుకు విజయవాడ నగరపాలక సంస్థ సుస్థిరమైన, సమ్మిళిత విధానంపై దృష్టి సారించిందని, అందుకరసరమైన చర్యలు ఇప్పటికే తీసుకోవడం జరిగిందని, అందుకు గాను విజయవాడ నగరం చుట్టుపక్కల ప్రాంతాల్లో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించడంలో, నియంత్రించడంలో ప్రజలకవసరమైన అవగాహన కల్పించి వారిని చైతన్యవంతులను చేయడం జరుగుతుందని తాను వివరించానన్నారు. నగరాలు, రాష్ట్రాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లికంగ్, పునర్వినియోగాన్ని పర్యవేక్షించడం, వ్యర్థాల నిర్వహణ కోసం జాతీయ స్థాయి మార్గ దర్శకాలను అనుసరించడానికి గాను జాతీయ డిజిటల్ ప్లాట్‌ఫాంరంను ఏర్పాటు చేయాలని ఫోరంలో ప్రతిపాదించడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ రీ-సైక్లింగ్ చేయడం ద్వారి ప్లాస్టిక్ వాడకం చాలా వరకు తగ్గుతుందని, ఈపీఆర్ విధానం ద్వారా ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టవచ్చన్నారు. ఇందుకోసం నేషనల్ లెవల్ పోర్టల్ ఉండాలని, కాన్ఫరెన్స్ ద్వారా పంచుకున్న ఆలోచనలను నగరంలో అమలు చేస్తామన్నారు. ప్యారిస్‌లో అర్బన్ డెవలప్‌మెంట్‌ను పరిశీలించానని, ఫుట్‌పాత్స్, జీబ్రా క్రాసింగ్స్ వంటివి చాలా బాగున్నాయన్నారు. విజయవాడలో తడి, పొడి చెత్త రీసైక్లింగ్ విధానాన్ని మెచ్చుకున్నారని, ప్యారిస్ నగరం లోని రోడ్లతో పోల్చుకుంటే విజయవాడ నగరంలోని రోడ్లే బాగున్నాయని, శానిటేషన్ కూడ నగరంలోనే బాగుందన్నారు. ప్రజలు కూడ విజయవాడ నగర పాలక సంస్థకు సహకరించాలని, చెత్తను బయట పడేయకుండా శానిటరీ సిబ్బందికి ఇవ్వాలని పేర్కొన్నారు.

## కేశా గ్యామా తండా గ్రామాల్లో విష జ్వరాల జోరు..

**- కామెర్లతో యువకుని మృతి.. పట్టించుకోని ఆరోగ్యశాఖ**

**ఎ కొండూరు, జూన్ 2, ప్రభాత'వార్త' :**

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం కేశా తండా నూతన ఎస్టీ మహిళా గ్రామ పంచాయతీలో డెంగ్యు, మలేరియా, టైఫాయిడ్, కామెర్లు, విషజ్వరాలు, సోకడంతో శుక్రవారం జరబల దశరధ-31 అనే గిరిజన యువకుడు మృతి చెందాడు. ఈ కేశాతండా గ్రామ పంచాయతీ శివారు గ్యామా తండాలో ఈ విషజ్వరాలు ఎక్కువగా ప్రబలి ఉన్నాయి. మృత్యువాతపడ్డ దశరధ గ్యామా తండాకు చెందిన యువకుడు. గత 5 రోజులుగా అనారోగ్యం పాలై మెరుగైన వైద్య సౌకర్యం కోసం బంధువులు, విజయవాడకు తరలిస్తుండగా దశరధ మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ కేశా తండాగ్రామ పంచాయతీలో ఈ విషజ్వరాలు సోకి వారం రోజులు కావస్తున్నా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, స్థానిక ఎఎన్ఎం గాని కనీసం తండా గ్రామాలను సందిర్శించి విషజ్వరాల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అలాగే స్థానికంగా ఉండాల్సిన ఎంఎన్ఎం స్థానికంగా ఉండకుండా, చీమలపాడులో నివాసం ఉంటూ, ఆమె చిత్తానుసారంగా విధి నిర్వాహణ చేస్తుందని పలువురు బాధిత గిరిజనులు ఆరోపించారు. ఇకనైనా ఈ తండా గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, కామెర్లు నివారణకు ప్రత్యేక హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి రక్త పరీక్షలు అందరికి నిర్వహించాలని, శుక్రవారం జ్వరపీడితులకు మాత్రమే రక్తపరీక్షలు చేశారని ప్రత్యేక మెడికల్ క్యాంప్, ఉచితంగా నాణ్యమైన మందులు సరఫరా చేసి విష జ్వరాల నివారణకు వెంటనే చర్యలు తీసుకొని గిరిజన, లంబాడాల ప్రాణాలను కాపాడి పుణ్యం కట్టుకోవాలని పలువురు గిరిజనులు ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ జరబల జమలమ్మ, పెద్దబాబు కేశా, గ్యామా తండా గ్రామాల్లో, డ్రైనేజీల్లో, మురుగు కాల్వల వద్ద సున్నం బ్లీచింగ్ చల్లించారు. ఎన్‌టిఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డిఎం అండ్ హెచ్‌వో తండా గ్రామాన్ని సందర్శించి, మండల పిహెచ్‌సి డాక్టర్, సిబ్బంది, స్థానిక ఎఎన్ఎం నిర్లక్ష్య వైఖరిని విధి నిర్వాహణ ప్రక్షాళన చేయాలని పలువురు గిరిజనులు (లంబాడాలు) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆదుకోవాలంటూ సిఎం కలిసిన బాధితులు

**గుంటూరు, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్ యంత్ర సేవా పథకంరెండో విడత ప్రారంభోత్సవానికి శుక్రవారం గుంటూరు సిటీకి విచ్చేసిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రాణాంతక జబ్బు సమస్యలతోకలిసి బాధితుల సమస్యలను తెలుసుకుని వారికి 24 గంటల్లోనే సహాయం అందించాలని జిల్లా కలెక్టర్‌ను సిఎం ఆదేశించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బాధితులకు ఇచ్చిన హామీలను అమలుచేస్తూ శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని విసి హాలులో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, జెసి.జి.రాజకుమారి, ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్,

**-తక్షణమే సాయం అందించాలని కలెక్టర్‌కు సిఎం ఆదేశం**
**-గంటల వ్యవధిలోనే చెక్కులు పంపిణీ చేసిన గుంటూరు జిల్లా కలెక్టర్**









అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, డిఆర్వో కె.చంద్రశేఖరరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకటశివరామిరెడ్డి, జిడిసిసిబి చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులుతో కలసి అనారోగ్యంతో బాధపడుతున్న సయ్యద్ ఫరూఖ్ ఆలీ, షేక్ ఖాదర్ బాషాలకు తక్షణసాయం కింద ఒక్కొక్కరికి రూ.లక్ష చెక్కులను అందజేయటం జరిగింది.. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ యంత్రసేవా పథకం రెండో విడత ప్రారంభోత్సవానికి గుంటూరు నగరానికి విచ్చేసిన సిఎంకు అనారోగ్య సమస్యతోగుంటూరు నగరం శ్రీనివాసరావుపేటకు చెందిన 14 సంవత్సరాల వయస్సు ఉన్న సయ్యద్ ఫరూఖ్ ఆలీ, మరియు 15 సంవత్సరాల వయస్సు ఉన్న షేక్ ఖాదర్ బాష తల్లిదండ్రులు సిఎంను కలవటం జరిగిందన్నారు. సిఎం ఇరువురికి తక్షణసాయం కింద చెరో లక్ష అందించాల్సిందిగా జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించటం జరిగిందన్నారు.. సయ్యద్ ఫరూఖ్ ఆలీ తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడని , థైరాయిడ్, లివర్ సమస్యలు కూడ ఉన్నాయని, ప్రభుత్వం నుంచి నెలనెలా తలసేమియా పెన్షన్ రూ.10వేలు అందించటం జరుగుతుందన్నారు..మెరుగైన వైద్యం అందించేందుకు సిఎం కార్యాలయం స్పెషల్ సెక్రటరీ డాక్టర్‌హరికృష్ణ బృందంచే వైద్యపరీక్షలు అందించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. అలాగే గుంటూరు నగరం శ్రీనివాసరావుపేటకు చెందిన 15 ఏళ్ల వయసున్న షేక్ ఖాదర్ బాషా పుట్టుకతోనే మానసిక వికలాంగుడని, ఇతనికి వికలాంగుల పెన్షన్ నెలకు మూడువేలు అందించటం జరుగుతుందన్నారు. షేక్ ఖాదర్ బాషాకు మెడికల్ పెన్షన్ పొందటానికి అర్హత పరిశీలించి మెడికల్ పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామనానరు. అలాగే ప్రభుత్వ ఖర్చుతో పూర్తి వైద్యసాయం అందించటం జరుగుతుందన్నారు.

# దుష్ప్రచారం చేస్తున్నవారిపై చర్యలు తీసుకోండి

**- టిడిపి నాయకులు స్టేషన్‌లో ఫిర్యాదు**



**పొన్నూరు,జూన్ 2,ప్రభాతవార్త:** టిడిపి నాయకులు, పార్టీపై సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం, అసత్యప్రచారం చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ టిడిపి నాయకులు శుక్రవారం పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బండ్ల భార్గవ్‌కు ఫిర్యాదు చేశారు. వైఎస్సార్సీపి ఫేస్‌బుక్,వాట్సాప్ గ్రూపులు అయిన సిఎంక ఆంధ్రప్రదేశ్, టిజె పొన్నూరు, ఫరెవర్‌వైఎస్, జగన్ అడ్డ పొన్నూరు, జగన్‌వైపు పొన్నూరు తదితర గ్రూపుల్లో టిడిపి నాయకులపై తప్పుడు ఆరోపణలు, అబూతకల్పనలతో దుష్ప్రచారం చేస్తున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రూరల్ ఎస్సై భార్గవ్‌కు ఫిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొర్రు రామారావు, ఘంటా ప్రసాదరావు, మండవ గౌతమ్, మొవ్వా వెంకటకృష్ణయ్య, గరిగంటి సాయిబాబు, సమ్మూదాల ఆశీర్వాదం, మున్నంగి సుబ్బారెడ్డి, బండ్లమూడి చిన్నిరయ్య, సోపాటి వెంకటరామారావు తదితరులున్నారు.

# థియేటర్‌ను పరిశీలించిన సబ్ కలెక్టర్



**పొన్నూరు,జూన్ 2,ప్రభాతవార్త:** పట్టణంలోని సుబ్బారాయ పిక్చర్ ప్యాలెస్‌ను ఇటీవల ఆధునీకరించారు. ఆధునీకరణ పనులు పూర్తయ్యాక యాజమాన్యం సినిమా హాలును నడుపుకొనేందుకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకొన్నారు. ఈ మేరకు తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ సుబ్బారాయ పిక్చర్ ప్యాలెస్‌ను పరిశీలించారు. థియేటర్‌లో ప్రేక్షకులకు కల్పించిన వసతులు, సీటింగ్ అరేంజ్‌మెంట్, నిబంధనల ప్రకారం అన్నీ సక్రమంగా ఉన్నాయా..?లేదా? అనే విషయాలను పరిశీలించారు. సబ్ కలెక్టర్ వెంట మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ జి.రామకృష్ణ, పిక్చర్ ప్యాలెస్ అధినేత ఆలపాటి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు తదితరులున్నారు.

# అసమర్ధ ప్రభుత్వానికి చరమగీతం పాడండి

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**



**పొన్నూరు,జూన్ 2,ప్రభాతవార్త:** సుపరిపాలన అందించలేని అసమర్ధ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని నండూరు గ్రామంలో శుక్రవారం ఇదేం ఖర్మ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. అందుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి కోరడంతో అందరూ అవకాశం ఇచ్చారని, అయితే జగన్మోహనరెడ్డి రాష్ట్రాన్ని దివాళా తీసే విధంగా చేశారన్నారు. ఇక ఈ ప్రభుత్వానికి పరిపాలించే హక్కు లేదన్నారు. 2024లో టిడిపి అధికారంలోకి వస్తుందని, ప్రజలందరికీ మేలు చేకూరుతుందన్నారు. జగన్మోహనరెడ్డి పాలనలో అవినీతి రాజ్యమేలుతుందన్నారు. నాయకులు తమ ఇష్టం వచ్చినట్లు ఇసుక, గ్రావెల్ అమ్ముకొంటూ దోచుకొంటున్నారన్నారు. విద్యావంతులైన ప్రజలు కూడా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి చైతన్యం తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి బుద్దా బీరయ్య, మాజీ ఎంపిటీసి వేణు, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు బుద్దా వెంకట శివమ్మ, నండూరు పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వరరావు, చలమశెట్టి సీతారామయ్య, లక్ష్మీనారాయణచౌదరి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పరికరాలు నాయకులు దోచుకొంటున్నారు




**పొన్నూరు,జూన్ 2,ప్రభాతవార్త:** రైతుల పేరుతో ప్రజా ధనాన్ని అధికార పార్టీ నాయకులు దోచుకొంటున్నారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ దుయ్యబట్టారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్నదాతలకు అందాల్సిన వివిధ పథకాలు అందడం లేదన్నారు. నియోజకవర్గంలో కస్టమ్ హైరింగ్ సెంటర్ పేరుతో అందజేస్తున్న యంత్ర పరికరాలు అర్హులైన రైతులకు అందకుండా అధికార పార్టీ నాయకులు దారిమళ్ళిస్తున్నారన్నారు. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రైతుల పేరుతో పెద్ద దోపిడి జరుగుతుందన్నారు. రైతులకు అందాల్సిన సబ్సిడీ యంత్రాలు అధికార పార్టీ నాయకులకు వెళ్తున్నాయన్నారు. టిడిపి అధికారంలో వున్నప్పుడు అర్హులైన ప్రతి రైతుకు అందజేయడం జరిగిందన్నారు. అధికార పార్టీ నాయకులు బినామీ పేర్లతో సబ్సిడీ యంత్రాలను కాజేస్తున్నారన్నారు. నిజమైన రైతులకు రైతు సంక్షేమ పథకాల్లో ఎక్కడా న్యాయం జరగడంలేదన్నారు. ఇందులో బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, ఆకుల సాంబశివరావు, బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణచౌదరి, షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, తోటకూర నరేష్, అనిశెట్టి వీరబాబు, తోట ప్రసాద్, ఆరె వరప్రసాద్, చెన్నుపాటి భాస్కర్ తదితరులున్నారు.

# అక్రమ మైనింగ్ నిర్వహిస్తే చర్యలు తప్పవు

**- మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్**

**పొన్నూరు,జూన్ 2,ప్రభాతవార్త:** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.చంద్రశేఖర్ హెచ్చరించారు. మండల పరిధిలోని నండూరు గ్రామంలోని దేవాదాయధర్మా దాయశాఖకు చెందిన చెరువులో అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నారన్న సమాచారంతో అధికారులు శుక్రవారం మైనింగ్ నిర్వహిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు.



చెరువులో పెద్ద ఎత్తున మైనింగ్ నిర్వహించడం, ఎలాంటి అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున మైనింగ్ నిర్వహించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇక్కడి పరిస్థితులను ఉన్నతాధికారులకు నివేదిక అందజేసి, అక్రమ మైనింగ్‌కు పాల్పడినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకొంటామని చెప్పారు. 1.5మీటర్లు లోతు, 160మీటర్లు పొడవు, 52మీటర్లు వెడల్పు మైనింగ్ నిర్వహించినట్లు అధికారులు కొలతలు తీసినట్లు తెలిసింది. అక్రమ మైనింగ్ ప్రాంతాన్ని సందర్శించిన వారిలో వీఆర్వో గోవర్థిని ఉన్నారు.

# టిడిపిలోకి వలసలు మొదలయ్యాయి

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు,జూన్ 2,ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుండడంతో టిడిపిలోకి చేరేందుకు ప్రజలు, నాయకులు, అభిమానులు ఆసక్తి చూపిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ములుకుదురు గ్రామ పంచాయితీ వార్డు సభ్యుడు పమిడి సుబ్బయ్య వైకాపా నుంచి టిడిపిలో చేరినట్లు చెప్పారు. వార్డు సభ్యుడిగా విలువ ఇవ్వకపోవడం, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకపోవడం వంటి వాటితో విరక్తి చెంది టిడిపిలో చేరినట్లు చెప్పారు. రానున్న కాలంలో టిడిపిలోకి భారీ వలసలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో పలువురు టిడిపిలో చేరినట్లు చెప్పారు. ప్రతి నాయకుడు, కార్యకర్త, అభిమానికి న్యాయం చేసే సత్తా ఒక్క టిడిపికే ఉందని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాలన చేయలేకపోతున్నారన్నారు. ఇటీవల టిడిపి ప్రకటించిన మేనిఫెస్టో ప్రజల్లో విశ్వాసాన్ని పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, అలపర్తి చంద్రమోహన్, బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వరరావు, షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్ తదితరులున్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించటమే లక్ష్యంగా అధికారులు పని చేయాలి



**బాపట్ల.జూన్2,ప్రభాతవార్త :** నిరుద్యోగుకలు ఉపాధి అవకాశాలు ,వనరులుస మకూర్చటమే లక్ష్యంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా సూచించారు.స్థానిక స్పందన సమావేశపు మందిరింలో శు క్రవారం ఉపాధికల్పన శాఖ నైపుణ్య అభివృద్ధి సంస్థల అధ్వర్యంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి కమిటి తోలి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని యువత అందిపుచ్చుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి రంగాలను స్వయంగా సృష్టించుకునే విధంగా యువతకు మార్గ నిర్ధేశం చేయాలన్నారు. జిల్లాలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్ధుల సంఖ్యను పోర్టల్‌లో ఉంచాలన్నారు. విద్యా ఆర్హతలు పూర్తి చేసిన నిరుద్యోగుల వివరాలను పక్కాగా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.బాపట్ల అణిముత్యాలు వంటి పేర్లతో జిల్లా యువతకు ప్రత్యేక పోర్టర్‌లు ఏర్పాటు చేయాలన్నారు. నైపుణ్యాలు లేని యువత,ఉద్యోగాల కొరకు ఎదరుచూస్తున్న నిరుద్యోగులు,పరిశ్రమల యాజమాన్యాన్ని ఒకే వేదికపై తెచ్చేలా పోర్టర్‌లు ఉండాలన్నారు. సమాజంలో డిమాండ్ ఉన్నరంగాలు,డిమాండ్ ఉన్న ఉద్యోగ అవకాశాలను గురించి పోర్టల్‌లో పొందుపర్చాలన్నారు. నిరుద్యోగులు అశక్తితో శిక్షణ పొందే వాటి వైపు అధికారులు దృష్టి సారించాలన్నారు. జిల్లా అదికారులందరూ సమన్వయంతో పనిచేస్తే జిల్లాలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెండుగా లబిస్తాయన్నారు. జిల్లా లోని ప్రతి నియోజకవర్గానికి ఒకటి చోప్పున 6 నైపుణ్య అభివృద్ధి హబ్‌లు అందుబాటులో ఉంటే అందులో కేవలం రెండు మాత్రమే పనిచేస్తున్నాయన్నారు. మిగిలిన నాల్గు హబ్బులు మనుగడలో ఉండే విధంగా అదికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 16 ఎంప్లాయిమెంట్ స్కిల్స్ కళాశాలలు ఉన్నాయన్నారు. నిరుద్యోగుల శిక్షణా కార్యక్రమాలు వారి కి ఉపాది కల్పించే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జి.సుధాకర్,జిల్లాఉపాది కల్పన అధికారి రమాదేవి,డిఆర్‌డిఏ పిడి ఆర్జున్‌రావు,ఫిష్ కోపెడ్ దక్షణభారత శాస్త్రవేత్త అనంత నగేష్‌బాబు,జిల్లా ప్రత్యేక అధికారి శివనాగరాజు,పరిశ్రమల శాఖ జిఎం.మధన్‌మోహన్,డిపిఓ రమేష్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చీరాల-పేరాల ఉద్యమ నిర్మాత దుగ్గిరాల



**బాపట్లరూరల్,జూన్2పభాతవార్త:** చీరాల పేరాల ఉద్యమం ద్వారా జాతీయ స్థాయిలో ఆంధ్రుల సత్తా చాటిన వ్యక్తి దుగ్గిరాల గోపాలకృష్ణయ్య అని ఆర్‌డివో జి.రవీందర్ అన్నారు. దుగ్గిరాల 135 వ జయంతి సందర్భంగా స్థానిక తహశీల్దార్ కర్యాలయం వద్ద ఉన్న గోపాలకృష్ణయ్య విగ్రహానికి ఫోరం అధ్వర్యంలో శుక్రవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆర్‌డివో జి.రవి ందర్ మాట్లాడుతూ ఈ ఉద్యమం దేశ స్వాతంత్ర్య సమర చరిత్రలో ఒక మహోజ్వల ఘట్టంగా వెలిగిపొయిందన్నారు. ఈ ఉద్యమం జాతీయస్థాయిలో ఆంధ్రుల సత్తా చాటిందన్నారు.చీరాల-పేరాల గ్రామ ప్రజలను ఎక తాటిపై నడిపించి బ్రిటీష్ వారి మెడలు వంచారన్నారు. ఆఖిల భారత కాంగ్రెస్ కమిటి కార ్యదర్శిగా ఎన్నికయిన తొలి ఆంధ్రుడు దుగ్గిరాల అన్నారు. రామదండు పేరుతో ఒక స్వచ్ఛంద సేవా దళానికి న్యాయకత్వం వహించారన్నారు. దుగ్గిరాల బాపట్ల బోర్డు పాఠశాలలో విద్యాభ్యాసం చేశారన్నారు.ఆయన చూపిన తెలుగు,సాహసం అనితర సాధ్యమన్నారు. దుగ్గిరాల గోపాలకృష్ణ య్య బాపట్ల తాలూకా కార్యాలయంలో గుమస్తాగా విదులు నిర్వహించటం మనందరి కి గర్వకారణమన్నారు.ఆయన నడియాడిన ప్రాంతాన్ని ఆంధ్రరత్న ప్రాంగణంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల నామకరణం చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి పిసి సాయిబాబు,తహశీల్దార్ సిహెచ్ సుధారాణి,రామారావు,బాబూరావు,తదితరులు పాల్గోన్నారు.

# సాంకేతికపరిజ్ఞానంతో కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

**-కర్లపాలెం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ నిర్వహించిన ఎస్పీ వకుల్ జిందాల్**

**కర్లపాలెం,జూన్2,ప్రభాతవార్త :** గంజాయి ,ఇతర అసాంఘీక కార్యకలాపాల కట్టడికి పటిష్ట చర్యలు తీసుకో వాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అధికారులను అదేశించారు.వార్షిక తనీఖీలలో భాగంగా బాపట్ల నియోజకవర్గ పరిదిలోనికర్లపాలెం మండలంలోని పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు.తొలుత ఆయనకు సిబ్బ ంది గౌరవ వందనాన్ని అందించారు.అనంతరం స్టేషన్ పరిశరాలను,ఎస్‌హెచ్‌ఓ రైటర్,కంట్యూటర్ గదులు,ప్రాపర్టి భద్రపరుచు గదులు,రికార్డులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచారణ దశలలో ఉన్న కేసులలో సాంకేతి పరిజ్ఞానాన్ని వినియోగించుకుని వృతి నైపుణ్యాన్నిజోడించి ధర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. త్వరిత గతిన విచారణ ముగించి కోర్టులో చార్జిషీటు దాఖలు చేయాలన్నారు. కోర్టులో ట్రయిల్‌లలో జరుగుతున్న కేసులలో సాక్షులు నిర్భయంగా వాస్తవాన్ని తెలిపే విధంగా శిక్షణ ఇవ్వాలన్నారు. కేసులలోని ముద్దాయిలకు కోర్టు శిక్ష విదించినప్పుడే మనం బాధితులకు సరైనన్యాయం చేసిట్లు అవుతుందన్నారు.రోడ్డు ప్రమాదాలను కట్టడి చేయడానికి రహదారులపై ఏర్పాటు చేసిన ఇసుకతో నింపిన



డ్రమ్ములను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలన్నారు. డ్రమ్ములపై ఏర్పాటు చేసిన రేడియం స్టిక ర్లు వాహనదారులకు కనిపించే విదంగా చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిదిలోని గ్రామ ,వార్డు సచివాలయ మహిళ పోలీసులు,పోలీస్ సిబ్బ ంది శాఖా పరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు చేస్తున్న విధులుగురించి,పోలీస్ స్టేషన్ పరిదిలో ఎటువంటి నేరాలు జరుగుతున్నాయి,రౌడీలు,సస్పెక్ట్‌లు పాత నేరస్తులు ఏవరు ఉన్నారు.వారి కధలికలుగురించి న వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళాపోలీసులు అంకిత భావంతో సమర్ధవంతంగా విధులు నిర్వహించినప్పుడే నేరాలుజరుగకుండా ముందుగానే నియంత్రించవచ్చునన్నారు.మహిళా పోలీసు వారి పరిది గ్రామాల్లోని పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలసుకుంటూ ఉండాలన్నారు. గ్రామాల్లో అసీ ్ల తగాదాలు,ఇతర అసాంఘీక కార్యకలాపాలకు సంబందించిన సమాచారాన్ని తెలుసుకుని పోలీస్ డ్యూటీ ట్రాకర్ వెబ్‌సైట్‌లో పొందుపర్చి విషయాన్ని అధికారులకు తెలియజేయాలన్నారు. మహిళలు,చిన్న పిల్లలపై జరిగే నేరాలపై ప్రత్యేక దృషి సారించాలన్నారు. సీసి కెమెరాల అవశ్యకత గురించి ప్రజలకు అ వగాహన కలి ్పంచాలన్నారు. పోలీస్‌స్టేషన్‌పరిదిలోనే పోలీస్ సిబ్బంది వారి దత్తత గ్రామాలను వారానికి ఒకసారి సందర్శించాలన్నారు. గ్రామంలోని ప్రజలతో మమేకమై గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చారే విషయాన్నితెలుసుకోవాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో వర్గపోరులు ఉన్నాయా అనే విషయాన్ని కూడా తెలుసుకోవాలని ఆయన సూచించారు.గంజాయి విక్రయిస్తున్నా,సేవిస్తున్నా వారి వివరాలను తెలుసుకోవాలన్నారు. పేకాట,కొండిపందాలు గురించి సమాచారాన్ని తెలుసుకోవాలన్నారు. గంజాయి ఇతర అసాంఘీక కార్యకలాపాల కట్టడికి పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్ పరిదిలోని గంజాయి సంబందిత కేసులలోముద్దాయిలుగా ఉన్నవారిపై నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ పి.వెంకటేశ్వర్లు,రూరల్ సిఐ వేణుగోపాల్‌రెడ్డి,జిల్లా స్పెషల్ బ్రాంచి ఇన్స్‌పెక్టర్ ఎ.శ్రీనివాస్,సిసి హరికృష్ణ,కర్లపాలెం పోలీస్‌స్టేషన్ ఎస్ఐ శివయ్య,సిబ్బ ంది,తదితరులు పాల్గొన్నారు.

# మతమార్పిడిలకు ప్రభుత్వ భూమి కేటాయించడం అన్యాయం

**మంగళగిరి, జూన్ 2, ప్రభాతవార్త :** మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి ఓ ప్రజా ప్రతినిధి అయ్యుండి "ప్రజల ద్వారా ఎన్నిక కాబడి" అందరి మనోభావాలు కాపాడాల్సిన ఎమ్మెల్యే కేవలం మతమార్పిడి కోసం మతమార్పిడికి ఆద్యం పోస్తూ తెనాలి రోడ్డులో గుంటూరు చానల్ దగ్గరంలో ప్రభుత్వ స్థలంలో నిర్మించ తలపెట్టిన బాప్టిజం ఘాట్‌లోను తక్షణం నిలిపివేయాలని మంగళగిరి పట్టణ భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టారు.నగరపాలక సంస్థ ద్వారా నిర్మాణానికి భూమిని



కేటాయిస్తూ కేటాయించడమే కాక వారి సొంత ఖర్చుల నుండి రూ.1,80,000లు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కేటాయించడం అన్యాయమన్నారు.ఎమ్మెల్యే ఆర్కేకు క్రైస్తవ్యం మీద అంత ప్రేమ ఉంటే మీ సొంత స్థలంలో ఓ చర్చి నిర్మాణం చేసుకొని అక్కడ మీకు ఎంత కావాలంటే అంత మందితో ప్రార్థనలు చేయించుకోవాలి గానీ మతం మారి ్పడి కోసం ఓ ప్రభుత్వ స్థలాన్ని ఎలా కేటాయిస్తారని బిజేపి నేతలు ప్రశ్నించారు.కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పంచుమర్తి ప్రసాద్,మంగళగిరి పట్టణ భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు ఆకురాతి నాగేంద్రం,భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకులు జగ్గారపు శ్రీనివాసరావు,రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి జవ్వాది అమ్మాయిచౌదరి,కిసాన్‌మోరా ్చ జిల్లా ఉపాధ్యక్షులు తుల్లిమిల్లి శ్రీనివాసరావు,తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారా లోకేష్ సహకారంతో 40మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

**మంగళగిరి, జూన్ 2, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని మహిళల స్వయం ఉపాధి,ఆర్థ ికాభివృద్ధే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్త్రీశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి తెలిపారు.తాడేపల్లి టౌన్,రూరల్ మండలానికి చెందిన మహిళలు నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ పొందారు.కుట్టుమిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ ఆధ్వర్యంలో శుక్రవారం



సర్టిఫికేట్లు,కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.13వ బ్యాచ్‌లో 60రోజులపాటు శిక్షణ పొందిన 40మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీచేశారు.మహిళల అభ్యున్నతి కోసం,వారి జీవనోపాధి కోసం కృషిచేస్తున్న నారా లోకేష్‌కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకిదేవి మాట్లాడుతూ ప్రస్తుతం ఇంకా 8వ బ్యాచ్‌లు శిక్షణ పొందుతుండగా మంగళగిరిలో 4,తాడేపల్లిలో 2,దుగ్గిరాల్లో 2బ్యాచ్‌లు శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు.నారా లోకేష్ మహిళలకు స్వయం ఉపాధిలో మెళకువలు నేర్పి,తమ సొంత కాళ్ళపై నిలబడి ఆర్థికశక్తి పెంపుదించుకునేలా తోడ్పాటునందిస్తున్నట్లు జానకీదేవి తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య,రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆశాబాల,నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సారధి సిఎంకి అండగా ఉందాం

**ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**

**తెనాలి,జూన్ 2, ప్రభాత వార్త :** సంక్షేమ పాలనలో స్వచ్ఛతను పాటిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా సంక్షేమ ఫలాలు వారి ఖాతాల్లోకి వచ్చేలా అమలు చేస్తున్న సంక్షేమ సారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అండగా ఉందామని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుద్దేశించి అన్నారు. మండలంలోని అంగలకుదురు గ్రామంలో 7వరోజు అయిన శుక్రవారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ గ్రామ మెయిన్ రోడ్డులోని ఎస్‌బిఐ బ్యాంక్ సెంటర్ నుండి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగించారు. ఆయన



వెంట ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, ఎంపిటిసిలు ముప్పవరపు సంధ్యారాణి, పేరం అరుణ, పలువురు వైసిపి నాయకులు గ్రామ సచివాలయ సిబ్బంది, వెంట రాగా ప్రతి గడపకు వెళ్ళి ఆ కుటుంబంలో సంక్షేమ ఫలాల ద్వారా లబ్ధి పొందుతున్న వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అదే క్రమంలో గ్రామాభివృద్ధికి రైతు ప్రయోజనాలకు తగు ప్రాధాన్యం ఇస్తూ ఆర్‌బికే కేంద్రాల ద్వారా రైతులను ఆదుకుంటున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని, తాజాగా రైతుల అవసరాలకు దోహదపడే యంత్ర పరికరాలను సైతం పంపిణీ చేసే కార్యక్రమాన్ని సిఎం జగన్మోహనరెడ్డి గుంటూరు చుట్టుగుంటలో ప్రారంభించిన తీరును ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ప్రతిపక్షాలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు అభివృద్ధి సంక్షేమానికి పాటుపడుతున్న జగనన్న పాలనకే జై కొడుతున్నారని, రానున్నది మరలా జగనన్న ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, వివిధ విభాగాల ఉద్యోగులు, మండల స్థాయి వైసిపి నాయకులు, గ్రామంలోని వైసిపి అభిమానులు పాల్గొన్నారు.

# సంక్షేమం పేరుతో మధ్య తరగతి కుటుంబాలను సంక్షోభంలోకి నెడుతున్న ప్రభుత్వం

**మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్**

**తెనాలి,జూన్ 2, ప్రభాత వార్త :** ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ ఫలాలను అనూహ్యంగా అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం మరోవైపు మద్య తరగతి కుటుంబాల నడ్డి విరిచే విధంగా వివిధ అంశాల్లో దోపిడి చేస్తున్న విధానం వల్ల సంక్షేమం సంగతి ఎలా ఉన్నా మధ్య తరగతి కుటుంబాలు సంక్షోభంలో కూరుకుపోతున్నాయని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ వినూత్నంగా



చేపట్టిన జనజాగృతి యాత్రలో భాగంగా ఇంటింటికి మన తెలుగుదేశం అనే కార్యక్రమాన్ని 15వ వార్డులో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ 7వ రోజు అయిన శుక్రవారం కొనసాగించారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను సంక్షేమం మాటున సంక్షోభంలోకి నెట్టి ఏ విధంగా నడివిరిస్తుందో ఆయా కుటుంబాల వారికి వివరిస్తూ తెలుగుదేశం పార్టీ రానున్న రోజుల్లో అధికారంలోకి వచ్చి అందించే పార్టీ మ్యానిఫెస్టోను మహిళలకు వివరించారు. మహిళా శక్తిని చాటుతూ తెలుగు మహిళలకు తగు గుర్తింపునిచ్చేది తెలుగుదేశం పార్టీయేనని, ఆ విధంగా ప్రజల్లో చైతన్యాన్ని నింపుతూ నేటి పాలకుల తీరును ఎండగట్టే దిశగా కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, బిసి సంఘ నాయకులు గిరిగణేష్,

# అవగాహనతోనే ఆరోగ్యం

**తెనాలి,జూన్ 2, ప్రభాత వార్త :** మలేరియా మాసోత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని మారీసుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శుక్రవారం అవగాహన సమావేశం ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించారు. వైద్యాధికారిణి డాక్టర్ వాకాడ దేవికారాణి మాట్లాడుతూ మలేరియా వ్యాధి ఆడ అనాఫిలిస్ దోమ కాటు వలన ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతుందని, ప్రజలు దోమకాటుకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జ్వరముతో బాధపడుతున్న వెంటనే సమీపంలోని ప్రభుత్వ వైద్యశాలను, ఆరోగ్య కేంద్రాలను సంప్రదించి తగి చికిత్స



ఉచితంగా పొందవచ్చునన్నారు. అనంతరం పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి ఉమాకాంత్ మాట్లాడుతూ నీటి నిల్వలు, దోమలకు అవాసాలని, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ గృహ పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను వ్యాపింపచేసే వ్యాధులను తమ గుడ్లను గృహ పరిసరాల్లోని నీటి నిల్వల్లోనే పెడతామని అన్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ చేపట్టిన ర్యాలీలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరరావు, తిరువీదుల ప్రసాద్, ఆరోగ్య కార్యకర్తలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# ఏటిఎంలో చోరీకి యత్నం



**నకరికల్లు, జూన్ 2 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నకరికల్లులోని ఏటిఎంలో చోరీ యత్నం జరిగింది. ఈ కేసులో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాలను సి.ఐ. కోటేశ్వరరావు తెలియజేశారు. నకరికల్లు ఎన్ఎస్పి కాలనీకి చెందిన శివకృష్ణారెడ్డి వెసనాలకు బానిసయ్యాడు. అప్పులపాలై అధికంగా మద్యం సేవించేవాడు. ఈ నేపథ్యంలోనే ఏటిఎంలో డబ్బులు తీసేందుకు ప్రయత్నించాడు. డబ్బులు రాకపోవడంతో ఏదో విధంగా తీసుకోవాలనే ఆలోచనతో తన డ్రస్సు మార్చుకొని గడ్డపారతో ఏటిఎంను పగులకొట్టేందుకు ప్రయత్నించాడు. ఈ వ్యవహారం మొత్తం పోలీసులకు సి.సి.కెమేరాల ద్వారా గుర్తించారు. జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కేసును వేగంగా దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగిందని సి.ఐ. కోటేశ్వరరావు తెలిపారు.

# నాటుసారా తయారు చేస్తే కఠినచర్యలు

**నకరికల్లు, జూన్ 2 ప్రభాతవార్త :** నాటుసారా తయారు చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని సత్తెనపల్లి రూరల్ సి.ఐ. సి.హెచ్.కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం సి.ఐ. సి.హెచ్.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నాటుసారా తయారీదారులను అదుపులోకి తీసుకొని మాట్లాడారు. చట్ట వ్యతిరేకంగా ఎవరైనా ప్రవర్తిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. నాటుసారా తయారీకి సంబంధించి ఎవరైనా సమాచారం నేరుగా గాని, ఫోన్ ద్వారా గాని ఇవ్వవచ్చన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సి.ఐ. కోటేశ్వరరావ తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్.ఐ. సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకేర్ హాస్పటల్ ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులకు అవగాహన సదస్సు

**నకరికల్లు, జూన్ 2 ప్రభాతవార్త :** శ్రీకేర్ హాస్పటల్ ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులకు అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ గడ్డం శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ జక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. మండల కేంద్రమైన నకరికల్లులో ఆర్ఎంపి పిఎంపి వైద్యులకు ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. ప్రజలకు ప్రాథమిక వైద్యాన్ని అందించడంలో ఆర్ఎంపిల పాత్ర చాలా కీలకమని తెలిపారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలతో కుటుంబసభ్యులుగా ఆర్ఎంపిలు వైద్యసేవలను అందిస్తారని తెలియజేశారు. గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం నుండి తగిన గుర్తింపు లభించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శ్రీకేర్ హాస్పటల్‌లో చిన్న పిల్లల వ్యాధులు, వెంటిలేటర్, జనరల్ వ్యాధులు అన్నింటికి తక్కువ ఖర్చుతో కార్పోరేట్ వైద్యం అందిస్తున్నామని గడ్డం శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాసరెడ్డిలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్.సైదా, షేక్.బాజీ, బాపతు చెన్నారెడ్డి, కేసరి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత శిక్షణ

**నరసరావుపేట టౌన్, జూన్ 2 ప్రభాతవార్త :** ప్రధానమంత్రి కౌశల్ కేంద్ర సర్వే గ్లోబల్ సొల్యూషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు శ్రీకాంత్, కమల, నాగేశ్వరరావు తెలిపారు. కంప్యూటర్ శిక్షణ, టైలరింగ్, మగ్గం వర్క్, ట్యాలీ, క్లర్క్, సిసిటివి ఇనిస్టిలేషన్, మొబైల్ రిపేరింగ్ తదితర అంశాలలో శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలియజేశారు. అరండల్‌పేటలోని మోర్ సూపర్ మార్కెట్ పైన ఉచిత శిక్షణ కొరకు సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

# టిడిపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, జూన్ 2 ప్రభాతవార్త :** అనారోగ్యంతో కనుమూసిన టిడిపి కార్యకర్త వాసుపల్లి భాస్కరరావును ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శుక్రవారం పరామర్శించారు. ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని లింగంగుంట్ల గ్రామానికి చెందిన భాస్కరరావు మృతి బాధాకరమన్నారు. ఆయన లేకపోవడం పార్టీకి లోటన్నారు. ఆయన మరణం పట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీపరంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు.



**ఆర్థిక చేయూత...** శస్త్ర చికిత్స చేయించుకొని ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్న సి.హెచ్.శ్రీనివాస్ అనే వ్యక్తికి డాక్టర్ అరవింద్‌బాబు ఆర్థిక సహాయం చేశారు. ఆకలి తీర్చాలని సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టడంతో దానిపై స్పందించిన ఆయన నాయకులను వారికి ఇంటికి పంపించి ఆర్థిక చేయూతను అందించారు. అదే విధంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వైద్య ఖర్చులకు ప్రతి నెల తగినంత సహాయం చేస్తానని డాక్టర్ అరవింద్‌బాబు హామీ ఇచ్చారు.

# లోకేష్‌పై కోడిగుడ్లతో దాడి దారుణం : శౌరయ్య



**నకరికల్లు, జూన్ 2 ప్రభాతవార్త :** టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌పై కోడిగుడ్లతో దాడి దారుణమని మాజీ ఎంపిపి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. లోకేష్ పాదయాత్ర విజయవంతంగా జరుగుతుండటంతో అధికారపార్టీకి ఏమి అర్థం కావడం లేదన్నారు. అదే విధంగా ఇటీవల నిర్వహించిన మహానాడు పూర్తిస్థాయిలో విజయవంతమైందని తెలిపారు. మహానాడులో పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసే విధంగా ఉన్నాయని, అందుకే మేనిఫెస్టో పట్ల ప్రజలలో మంచి స్పందన వచ్చిందని తెలిపారు. లోకేష్ పాదయాత్రపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని, కఠినంగా శిక్షించాలన్నారు. అదే విధంగా లోకేష్ పాదయాత్రకు భద్రత పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మరోసారి ఇటువంటి సంఘటన జరగకుండా పూర్తి రక్షణ చర్యలు చేపట్టాలని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య కోరారు.

# గంగమ్మతల్లికి ఎమ్మెల్యే గోపిరెడ్డి ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, జూన్ 2 ప్రభాతవార్త :** గంగమ్మతల్లిని దర్శించుకొని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని 12వ వార్డులో కొలువైయున్న గంగమ్మతల్లి దేవాలయ తిరునాళ్ళ మహోత్సవం వార్డు ఇన్‌చార్జి భూమిరెడ్డి కొండారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గోపిరెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉదయం నుండే ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. స్థానిక వార్డు ప్రజలతో పాటు పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. పొంగళ్ళు పొంగించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భూమిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కౌలు రైతులు, రుణ అర్హత కార్డులకు ధరఖాస్తు చేసుకోండి

## : తహసిల్దార్ ఎవి రమణ

**నాదెండ్ల, జూన్2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కౌలు రైతులకు రుణ అర్హత కార్డును మంజూరు కోసం అయా గ్రామ రెవెన్యూ అధికారులకు ధరఖాస్తు చేసుకోవాలని మండల తహసిల్దార్ ఎవి రమణ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌలు రైతులు సాగుదారునుండి పాస్‌బుక్ కాపీతో పాటు వారి ఆమోదపత్రం, ఆధార్ జిరాక్స్ కాపి, ధరఖాస్తు ఫారాలను పూర్తిచేసి వారి ఫోటో జతచేసి అందివ్వాలని కోరారు. వీటిని పరిశీలించిన అనంతరం వీఆర్ఓలు రుణ అర్హత కార్డులు గ్రామ సభలద్వారా రైతులకు అందచేస్తారని తహసిల్దార్ ఈ సందర్భంగా తెలియచేశారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# గుంటూరులో సిఎంని కలిసిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట, జూన్2, ప్రభాతవార్త:** గుంటూరు పట్టణంలో వైఎస్ఆర్ యంత్రసేవా పథకం క్రింద రైతులకు ట్రాక్టర్లు, కంబైన్ హార్వేస్టర్ల మెగా పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని శాసనమండలి సభ్యుడు, కృష్ణ,గుంటూరు,ఎన్టీఆర్ జిల్లాల వైఎస్ఆర్ సిపి రీజినల్ కో ఆరి ్డనేటర్ మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందచేశారు. రాజశేఖర్‌ను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభినందించారు.

# ప్రొద్దుటూరులో నారా లోకేష్‌పై కోడిగుడ్ల దాడిని ఖండించిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జూన్2, ప్రభాతవార్త:** ప్రొద్దుటూరులో యువగళం పాదయాత్ర నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై జరిగిన కోడిగుడ్ల దాడిని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ చంద్రబాబు కనుసైగ చేసిఉంటే అప్పుడు జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర చేసేవారా అని ప్రశ్నించారు. జగన్‌కు ఏందుకు ఇంత అసూయ అని ప్రత్తిపాటి ద్వజమెత్తారు. యువగళం పాదయాత్ర ప్రజాగళమై బ్రహ్మాండంగా ప్రజల మన్ననలు పొందుతుందని ప్రత్తిపాటి వివరించారు. సిఎం జగన్ సొంతజిల్లా కడపలోను యువగళం పాదయాత్రకు అపూర్వ స్పందన లభిస్తుందని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలిపారు. పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ సీటును కూడా టిడిపి గెలుచుకున్నదని, పులివెందులలో కూడా టిడిపి ఎమ్మెల్సీకి అత్యదిక మెజారిటీ రావడంతో దిక్కుతోచని పరిస్థితులలో జగన్ మాట్లాడుతున్నారని ప్రత్తిపాటి అన్నారు. పాదయాత్రకు లభిసు ్తన్న ఆదరణను తట్టుకోలేక కోడిగుడ్ల దాడి చేయిస్తున్నారని ( పత్తిపాటి అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలు మానుకోవాలని ప్రత్తిపాటి హితవు పలికారు. అలా చేయని పక్షంలో యువగళం పాదయాత్ర దండయాత్రగా మారుతుందని, ఇది గమనించి ప్రభుత్వం భాద్యతగా వ్యవహరించాలని అన్నారు. ఈ ప్రభుత్వంపై దండయాత్రకు రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ప్రత్తిపాటి తెలిపారు. వైసిపి మేనిఫెస్టోలో ఎన్నిహామీలు నెరవేర్చారు, మేనిఫెస్టోను అమలు చేయటం వైసిపికి చేతకాలేదని ప్రత్తిపాటి విమర్శించారు. ఇటీవల జరిగిన మహనాడులో యువత, మహిళ, రైతులకు అండగా పార్టీ అధినేత చంద్రబాబు మినీ మేనిఫెస్టోను తీసుకువచ్చారని ప్రత్తిపాటి ఈ సందర్భంగా వివరించారు. బాదుడే బాదుడు, ఇదేంఖర్మ రాష్ట్రానికి, యువగళం పాదయాత్రలో ప్రజల సమస్యలను అర్థం చేసుకొని ఈ మేనిఫెస్టోని ప్రకటించడం జరిగిందన్నారు. టిడిపి ప్రకటించిన మ్యానిఫెస్టోపై ప్రతి ఇంటా చర్చ జరుగుతుందని, ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తుందని ప్రత్తిపాటి వివరించారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న విలేకరికి ఆర్థిక సహాయం



**చిలకలూరిపేట, జూన్2, ప్రభాతవార్త:** ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న విలేకరి నానికి శుక్రవారం ఫౌండేషన్ సభ్యులు రూ20వేలు ఆర్ధిక సహయం అందచేశారు. పట్టణంలో సూదావారిపాలెంలో ఉంటున్న నాని నివాసానికి వెళ్లి ఫౌండేషన్ సభ్యులు ఈ సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, 19వ వార్డు టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని అనారోగ్యంతో బాధపడుచున్న వారందరికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందచేస్తున్నట్లు వివరించారు.

# నారా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలువురికి ఆర్థిక సహాయం



**చిలకలూరిపేట, జూన్2, ప్రభాతవార్త:** నారా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో పలువురికి ఆర్థిక సహాయాన్ని చారిటబుల్ ట్రస్ట్ సిఈఓ గోనుగుంట్ల శివ అందచేశారు. మదర్‌థెరిస్సా కాలనీకి చెందిన గొట్టిముక్కల వర్ధిని అనే చిన్నారి అనారోగ్యసమస్యలతో బాధపడుచున్నది. విషయం తెలుసుకున్న ట్రస్ట్ సిఈఓ వారి నివాసానికి వెళ్లి వారికి రూ10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. అదేవిధంగా గాంధీపేటకు చెందిన షేక్ నజియా అనే విద్యార్ధినికి కళాశాల ఫీజు నిమిత్తం రూ20వేలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమాలలో టిడిపి నాయకుడు గాలం కోటేశ్వరరావు, నాగభైరు శ్రీరామ్మూర్తి, చెన్నుపాటి శ్రీనివాసరావు, చుండి వెంకట సురేష్‌కుమార్, పొన్నెగంటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో మోడరన్ రికార్డురూం పరిశీలన



**నాదెండ్ల, జూన్2, ప్రభాతవార్త:** తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రీ సర్వే పనులకు సంబందించి పలు రికార్డులను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వాటికి సంబందించి తహసిల్దార్ ఎవి రమణకు జెసి పలు సూచనలు చేశారు. అనంతరం కార్యాలయంలో ఉన్న మోడరన్ రికార్డు రూంను తహసిల్దార్‌తో కలిసి పరిశీలించారు. రికార్డు నిర వ్వహణ బాగుందని తహసిల్దార్‌ను అభినందించారు.

# అక్రమ మట్టి తవ్వకాలపై తహసిల్దార్‌కు పిర్యాదు చేసిన గ్రామ సర్పంచ్ నాగలక్ష్మి, సభ్యులు

**నాదెండ్ల, జూన్2, ప్రభాతవార్త:** నాదెండ్ల గ్రామ పరిధిలోని పెదకొండయ్య కుంట చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు జరుపుతున్న ప్రాంతాన్ని నాదెండ్ల గ్రామ సర్పంచ్ మొగిలి నాగలక్ష్మి, ఉపసర్పంచ్ శిరీష, వార్డు సభ్యులు చేకూరి నారాయణస్వామి, పాటిబండ్ల రామారావు, డి ఆదినారాయణ, వై లక్ష్మి, వి ఆదినారాయణలు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మొగిలి నాగలక్ష్మి మాట్లాడుతూ చెరువుకట్టను పగులకొట్టి బాటను ఎర్పాటుచేసుకొని కొంతమంది మట్టి మాఫియాగా ఎర్పడి సదరు చెరువలోని మట్టిని అమ్ముకుంటున్నారని తెలిపారు. చెరువలో లోతైన భారీ గుంటలను ఎర్పాటుచేయటాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ఏరోజుకారోజు తవ్వకం పూర్తవ్వగానే ఎర్పడిన గుంటను నీటితో నింపి తవ్వకాలు జరిపిన ఆనవాలు లేకుండా జాగ్రత్తపడుతున్నట్లు కూడా గమనించినట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు. అలా చేసినప్పటికి వాహనాలు తిరిగిన ఆనవాలు స్పష్టంగా కనపడుతున్నాయని సర్పంచ్ తెలిపారు. ఈ విషయాలన్నింటిని సర్పంచ్ సభ్యులతో కలసి శుక్రవారం తహసిల్దార్ ఎవి రమణను కలిసి పిర్యాదు చేశారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌ను కోరారు. విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ ఎవి రమణ సర్పంచ్ నాగలక్ష్మికి, సభ్యులకు తెలియచేశారు.



# ప్రతిష్ఠ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ

**వినుకొండ, జూన్2, ప్రభాతవార్త:** పట్టణంలోని మార్కాపురం రోడ్డు నందు గల రావి చెట్టు రంగా బొమ్మ సెంటర్ వద్ద శ్రీ మహాలక్ష్మి దేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ ఉత్సవాలు ఈ నెల 1వ తేది నుంచి 3వ తేది వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ పెద్దలు పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో మాజీ మంత్రి, తెదేపా నాయకులు కన్నా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పెద్దలు కన్నా లక్ష్మీనారాయణను శాలువా, పూలమాలలుతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కన్నా కోరుకున్నారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు సుంకర శ్రీనివాసరావు, ఆడపాల రామయ్య, సోము కోటేశ్వరరావు, ఆంజనేయులు, కొలిశెట్టి నాగేశ ్వరరావు, దుర్గారెడ్డి, కొండారెడ్డి, సుంకర నాగేశ్వరరావు, సాయి, రామయ్య, వెంకటేశ్వర్లు, నాసరయ్య మున్నంగి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# సత్యసాయి సమాజ సేవా కేంద్రంలో వృత్తి విద్యా శిక్షణ



**మాచర్ల, జూన్ 2 ప్రభాతవార్త:** హైదరాబాద్‌కు చెందిన బ్యాంకర్ల ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన పట్టణంలోని సత్యసాయి సమాజ సేవా కేంద్రంలో టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి ఉచిత వృత్తి విద్యా కోర్సులను శుక్రవారం ప్రారంభించారు. పేద మహిళలు ఆర్థికంగా రాణించేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ సంధ్యారాణి తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర, కృష్ణారెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, విశ్వభారతి, నాగప్రసాద్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# యాదవ విద్యార్థులకు ప్రోత్సాహక నగదు

**మాచర్ల, జూన్ 2 ప్రభాతవార్త:** గత మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన యాదవ సామాజికవర్గ విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందించనున్నారు. ఈనెల 4వ తేదీన గుంటూరులోని బండ్లమూడి గార్డెన్స్‌లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు యాదవ సంఘ నేతలు తెలిపారు. 500లకు పైబడి మార్కులు వస్తే రూ. 3 వేలు, అంతకంటే తక్కువ వస్తే రూ. 3 వేలు, ఉత్తీర్ణత సాధించిన ప్రతి ఒక్కరికి రూ. 1000 చొప్పున అందిస్తారన్నారు. మరిన్ని వివరాలకు సెల్: 9618030603, 9908197630లను సంప్రదించాలన్నారు. వివరాలను తెలిపిన వారిలో గాదె రామకృష్ణారావు, జీవీ యాదవ్, జింకల నాగేశ్వరరావు యాదవ్, కొర్రకూటి ఆంజనేయులు, వీర్ల కొండలు, పిర్ల హరిబాబు, యాదవ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ నేతల చేతిలో దేవాదాయ భూములు

## కౌలు వేలం పాటల్లో అధికార పార్టీ నేతలతో కుమ్మక్కైన దేవాదాయ శాఖ అధికారులు

**కారంపూడి, జూన్ 2 ప్రభాతవార్త:** అధికారం ఉందనే కారణంతో అధికార పార్టీ నేతలు దేవాదాయ శాఖ భూములను కూడా వదలడం లేదు. కారంపూడిలో దేవాదాయ శాఖ భూములకు బహిరంగ వేలంపాటలు నిర్వహిస్తామని దేవాదాయ శాఖాధికారులు తెలిపారు. గతనెల 18వ తేదీన బహిరంగంగా ప్రకటనలు జారీ చేశారు. అర్ధాంతరంగా శుక్రవారం కారంపూడిలోని చెన్నకేశవస్వామి దేవాలయంలో కొద్ది మందితోనే వేలంపాటలను తూతూ మంత్రంగా నిర్వహించారు. తమకు అనుకూలమైన వ్యక్తులకు భూములు కట్టబెట్టి నిజమైన రైతులకు అన్యాయం చేశారని చెప్పవచ్చు. కారంపూడిలోని సర్వే నంబరు 369లోని 4.94 ఎకరాలు, 555బై2 లోని 9.47 ఎకరాలు, చిన్నకొదమగుండ్ల గ్రామంలోని సర్వే నంబరు 110, వివిధ సబ్‌డివిజన్లలో ఉన్న 4.54 ఎకరాల భూమిని దేవాదాయ శాఖాధికారులు గోప్యంగా వేలంపాట నిర్వహించారు. తమ అనుచరులకు భూములు కట్టబెట్టి పేద రైతులకు మాత్రం అన్యాయం చేశారు. గుప్పుడుచప్పుడు కాకుండా దేవాదాయ శాఖాధికారులు వేలంపాటలు నిర్వహించడం, కనీసం పట్టుమని పది మంది కూడా లేకుండా ఎందుకు వేలంపాట నిర్వహించారంటూ పలువురు రైతులు విమర్శలు గుప్పించారు. కౌలు వేలంపాటల్లో దేవాదాయ శాఖాధికారులు భారీ స్థాయిలో ముడుపులు పుచ్చుకొని, జిల్లా స్థాయి అధికారులకు కూడా ముడుపులు పంపారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. బహిరంగ వేలంపాటలు ఎందుకు ఏర్పాటు చేయలేదంటూ కొందరు వ్యక్తులు దేవాదాయ శాఖాధికారులు నిలదీశారు. అధికార పార్టీ నేతలు చెప్పడం కారణంగానే వేలంపాటలు నిర్వహించామని దేవాదాయ శాఖ ఈవో కృష్ణంరాజు విలేకరులకు చెప్పారు. ఈ వేలంపాటల్లో ట్రస్ట్‌బోర్డు చైర్మన్ చల్లా వీర్ల ప్రసాద్, సర్పంచ్ ప్రమీలాబాయి తేజానాయక్, వైసీపీ పట్టణ కన్వీనర్ బొమ్మిన అల్లయ్య, మరో ఆరుగురు రైతులు పాల్గొన్నారు.



# విద్యుత్ చౌర్యం నేరమన్నారు.. అధికారులు చౌర్యం చేపిస్తున్నారు

## విద్యుత్ శాఖాధికారుల కనుసన్నల్లో విద్యుత్ చౌర్యం

**కారంపూడి, జూన్ 2 ప్రభాతవార్త:** పట్టపగలే విద్యుత్ లైన్లపై విద్యుత్ దుర్వినియోగం జరుగుతున్నా విద్యుత్ శాఖాధికారులు మాత్రం అవినీతికి పాల్పడుతూ భారీగా నగదు దోచుకుంటున్నారనే విమర్శలు గుప్పిస్తున్నాయి. శుక్రవారం స్థానిక బాలయోగి గురుకుల పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బిల్డింగ్‌కు విద్యుత్ లైన్‌పై గత కొద్ది రోజుల నుంచి విద్యుత్‌ను నిరంతరంగా అనధికారికంగా వాడుతున్నారు. మీటరు లేకుండా దుర్వినియోగం జరుగుతున్నప్పటికీ విద్యుత్ శాఖాధికారులు ఎన్నడూ తనిఖీ చేయకపోవడం కారణంగా వారి వద్ద నుంచి భారీగా డబ్బులు దండుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సామాన్య మానవుడు ఒక నెల విద్యుత్ బిల్లు కట్టకపోతే మీటరు తొలగిస్తామని విద్యుత్ శాఖాధికారులు మైకుల ద్వారా ప్రచారం చేస్తున్నారు. విద్యుత్‌ను నిరంతరంగా వాడుకుంటున్నప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం ఎంత వరకు సబబని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కారంపూడి మండలంలో తరచూ విద్యుత్ బకాయిలు చెల్లించాలంటూ ప్రతి వీధిలో తిరుగుతూ ముక్కు పిండి వసూలు చేస్తున్నప్పటికీ అనధికారికంగా విద్యుత్ వాడుకుంటున్న వారిపై చర్యలు తీసుకోకపోవడం విద్యుత్ శాఖాధికారుల పనితీరుపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి విద్యుత్ చౌర్యంకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# మునిసిపల్ కమిషనర్‌గా రామ్మోహన్‌రావు

**నరసరావుపేట, జూన్ 2 ప్రభాతవార్త :** నరసరావుపేట మున్సిపల్ కమిషనర్‌గా రామ్మోహన్‌రావును ప్రభుత్వం బదిలీ చేసింది. కాగా ఆయన పీఠాపురం కమిషనర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా నరసరావుపేటకు రామ్మోహన్‌రావు రానున్నారు. కాగా ఇక్కడ విధులు నిర్వహించి సెలవుల్లో ఉన్న రవీంద్ర గుంటూరు కార్పోరేషన్‌కు బదిలీ అయ్యారు. రామ్మోహన్‌రావు పల్నాడు జిల్లాలో కమిషనర్‌గా విధులు నిర్వహించిన అనుభవం ఆయనకు కలిసివచ్చే అంశంగా చెప్తున్నారు. మరో రెండు రోజుల్లో ఆయన ఉద్యోగ బాధ్యతలను స్వీకరించనున్నట్లు కార్యాలయ వర్గాలు తెలియజేశాయి.

# కోటప్పకొండ ఆలయ నూతన ఈవోగా శ్రీనివాసరెడ్డి

**నరసరావుపేట, జూన్ 2 ప్రభాతవార్త :** కోటప్పకొండ ఆలయ నూతన ఈవోగా శ్రీనివాసరెడ్డి శుక్రవారం నియామకమయ్యారు. ఈ మేరకు దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక కోటప్పకొండ ఆలయంలో ఈవోగా విధులు నిర్వహిస్తున్న వేమూరి గోపి అమరావతిలో వేంచేసియున్న అమరలింగేశ్వరస్వామి ఆలయానికి బదిలీ అయ్యారు. మార్కాపురంలో గ్రేడ్-1 ఈవోగా శ్రీనివాసరెడ్డి విధులు నిర్వహిస్తుండగా కోటప్పకొండకు సంబంధించి ఆయనకు అదనపు బాధ్యతలను అప్పగించారు. కాగా శ్రీనివాసరెడ్డి బాధ్యతలను కోటప్పకొండలో రెండు మూడు రోజుల్లో స్వీకరించనున్నారు.



# మరో రెండు వారాల్లో ప్రేక్షకుల ముందుకు..

ప్రభాస్, కృతిసనన్ ప్రధానతారాగణంగా 'ఆదిపురుష్' సినిమా కోసం దేశవ్యాప్తంగా సినిమా లవర్స్ వెయిట్ చేస్తున్నారు.,. ప్రభాస్ ఫ్యాన్స్ అందరూకూడ విడుదల తేదీకి రోజులు లెక్కపెడుతున్నారు.. జూన్ 16న విడుదల కానుంది.. ఈసినిమాకు ఇంకా రెండు వారాలు మాత్రమే ఉంది.. విడుదల తేదీ దగ్గర పడటంతో సినిమా దర్శక, నిర్మాతలు కొత్త పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు.. ఎంతో కోపంగా చేతిలోగద పట్టుకుని కన్పిస్తున్న హనుమంతుడి పోస్టర్‌ను విడుదల చేశారు.. చూడగానే ఒళ్లు గగుర్పొడిచే ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచేసింది.. ఓం రౌత్ దర్శకత్వం వహిస్తున్నారు.. టిసిరీస్, యూవీ క్రియేషన్స్ నిర్మిస్తుండగా, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ తెలుగు ప్రేక్షకులకు అందిస్తోంది. ఈ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఈనెల 6న తిరుపతిలో భారీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి..

# హల్దీ వేడుకలో శర్వాన్ సందడి



యంగ్ హీరో శర్వానంద్ పెళ్లి పీటల మీదకు ఎక్కబోతున్నారు. ఆయన పెళ్లిసందడి స్టార్ట్ అయ్యింది కూడ. జూన్ 3వ తేదీ రాత్రి 11 గంటలకు ఆయన వివాహం జరగనుంది.. ఇప్పటికే వధూవరులతో సహా వారి బంధువులుఅంతా జైపూర్ చేరుకున్నారు. జైపూర్‌లోని రాయల్ ప్యాలెస్‌లో వీరి వివాహం జరగుతుంది.. కాగా ఇవాళ ఉదయం హల్దీ వేడుక నిర్వహించారు. హల్దీ వేడుకకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.. శర్వానంద్ తెలుపు రంగు కుర్తా ధరించి ఉన్నారు. ఆయన ముఖం మొత్తం పసుపు పూసి ఉంది.. ఆయన బంధువులు, కజిన్స్ అందరూ కలిసి సందడి చేశారు.. ఆ తర్వాత ఒక్కొక్కరిగా అందరినీ స్విమ్మింగ్ ఫూల్‌లో తోసి కేరింతలు కొట్టారు. స్విమ్మింగ్ ఫూల్‌లో ఆయన్ని కజిన్స్ తోయటం విశేషం..అభిమానులు కామెంట్ల రూపంలో శర్వాకు శుభాకాంక్షలు తెలియ జేస్తున్నారు.

# బిఎన్‌కె ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం.1 ప్రారంభం

బిఎన్‌కె ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్స్ నెం1 చిత్రం తాజాగా ప్రముఖుల సమక్షంలో పూజా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. మనోజ్ ఎల్లు మహంతి దర్శకత్వంలో రూపుదిద్దు కుంటున్న ఈచిత్రంతో ప్రదీప్‌విరాజ్ హీరోగా పరిచయం అవుతున్నారు.. ఆయన సరసన దివ్య ఖుష్వా హీరోయిన్‌గా నటించనుంది.. లవ్ అండ్ క్రైమ్‌థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈచిత్రానిన బిఎన్‌కె




(బంగారు నవీన్‌కుమార్) భారీ బడ్జెట్‌తోనిర్మించనున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ చిత్రం పూజా కార్యక్రమాలల్లో తొలి సన్నివేశానికి ప్రముఖ నిర్మాత రాహుల్‌యాదవ్ నక్కా క్లాప్ ఇచ్చారు. సీనియర్ దర్శకుడు వి.సముద్ర కెమెరా స్విచ్చాన్ చేశారు.. బిజినెస్ మ్యాన్ రామ్ ఎర్రమ్ స్క్రిప్టును యూనిట్‌కు అందజేశారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్న ఈచిత్రం గురించి నిర్మాత బిఎన్‌కె మాట్లాడారు..దర్శకుడు మనోజ్ చెప్పిన మంచి కథతో ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.. ఆయన కథ చెప్పిన విధానం ఎంతగానో నచ్చిందన్నారు. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఇందులో ఉంటాయన్నారు. మా బ్యానర్ నుంచి వస్తున్న తొలిచిత్రం తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. దర్శకుడు మనోజ్ మాట్లాడుతూ, క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో ప్రతి సీన్ ఉత్కంఠతను కల్గించేలా ఉంటుందన్నారు.. అవకాశం ఇచ్చిన మేకర్స్‌కు ధన్యవాదాలు అన్నారు.

# విరాట్ కర్ణ హీరోగా 'పెదకాపు-1'



సెన్సిబుల్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల, ద్వారకా క్రియేషన్స్‌పై బ్లాక్‌బస్టర్ అఖండ చిత్రాన్ని అందించిన నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డితో కలిసి విరాట్ కర్ణను హీరోగా పరిచయం చేస్తున్నారు.. ఈచిత్రానికి సంబంధించిన టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్‌ను కూడ నిర్మాతలు అనౌన్స్ చేశారు.. దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల ఈ సినిమా కోసం పవర్‌ఫుల్, మాస్ అప్పీలింగ్ టైటిల్ పెదకాపు-1ని లాక్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో విరాట్ కర్ణని ఇంటెన్స్, రగ్డ్‌గా ప్రెజెంట్ చేశారు. భారీ జనసమూహంలో విజయానికి గుర్తుగా అభివాదం చేస్తూ కన్పించారు కర్ణ... మంచి లుక్స్ ఉనన విరాట్ కర్ణ పర్ఫెక్ట్ మెటీరియల్ ఓ సామాన్యుడి సంతకం అనేది సినిమా ట్యాగ్‌లైన్‌గా పెట్టారు. ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకుంటోంది.. మిర్యాల సత్య నారాయణరెడ్డి సమర్పిస్తున్నారు.. ఈచిత్రానికి టాప్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు.. చోటాకెనాయుడు కెమెరామెన్‌గా పనిచేస్తున్నారు.. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు.. ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ జరుపుకుంటోంది.



# సింప్లీ సూపర్బ్ అంటూ నెటిజన్ల కామెంట్లు



దక్షిణాదిన అందాల తారల్లో రకుల్‌ప్రీత్ సింగ్ ఒకరు.. ఈ మధ్యకాలంలో అమ్మడు ఫొటో షూట్స్‌తో ఎపుడూ బిజీగా కన్పింస్తోంది..తాజాగా ఈ భామషేర్ చేసిన అందాల ఫొటోలు, వీడియో తెగ వైరల్ అవుతున్నాయి.. అందాల ఆరబోత, స్కిన్‌షోక నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తు న్నారు.. కాగా రకుల్ స్టార్‌డమ్, క్రేజ్ కారణంగా ఈఫొటోలకు ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. రకుల్ సింప్లీ సూపర్బ్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. కాగా త్వరలో అమ్మడు ఇతర భాషల్లో కూడ బిజీ కానుందనే టాక్ విన్పిస్తోంది.

# 4 దశాబ్దాల 'సాగర సంగమం'

## వెండితెరపై చెరగని కళాత్మక చిత్రం

కె. విశ్వనాథ్, ఏడద నాగేశ్వరరావు, కమల్‌హాసన్,ఇళయరాజాల కాంబినేషన్‌లో పూర్ణోదయా పతాకంపై నిర్మించిన ప్రతిష్టాత్మక, కళాత్మక చిత్రం 'సాగర సంగమం'.. ఈచిత్రం 1983 జూన్ 3న తెలుగులో సాగర సంగమం, తమిళంలో సలంగై ఒలి, మలయాళంలో సాగర సంగమనం పేర్లతో ఒకే రోజున విడుదలయ్యాయి.. అంటే నేటికి సరిగ్గా 40 సంవత్సరాలు పూర్తయాయి.. అన్ని భాషల్లో అఖండ విజయం సాధించిందీ చిత్రం.. నేటిమేటి దర్శకులెందరికో ఈచిత్రం ఒక స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ విషయాన్ని ఆయా డైరెక్టర్లు పలుమార్లు వ్యక్తం చేశారుకూడ... శంకరా భరణం అంతటి ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన చిత్రం తర్వాత అదే కాంబినేషన్ అయిన కె.విశ్వనాథ్, ఏడిద



నాగేశ్వరరావు కలయి కలో వచిచన మరో సంచలన కళా ఖండమింది.. భారత చలనచిత్ర 100 సంవత్సరాలు సందర్భంగా సిఎన్‌ఎన్ ఐబిఎన్స్ లిస్ట్ ఆఫ్ ది 100 గ్రేటెస్ట్ ఇండియన్ ఫిల్మ్స్ ఆఫ్ ఆల్ టైమ్‌లో సాగర సంగమం 13వ స్థానం దకి 2ంచు కుంది... అలాగే రష్యన్ భాషలోకి అనువదించి అక్కడి 400 థియేటర్లలో ఒకేసారి విడుదలై అక్కడి వారి అభిమానాన్ని అందు కున్న తొలి తెలుగు చిత్రంగా నిలిచింది.. ఈచిత్రం శతదినోత్సవం తోపాటు ఎన్నోకేంద్రాలో సిల్వర్ జూబ్లీ, గోల్డెన్ జూబ్లీ కూడ జరుపుకుం ది.. బెంగళూరులో 511 రోజులు ఒకే థియేటర్‌లో ప్రదర్శింపబడ్డ చిత్రంగా రికార్డుల కెక్కింది. ఈచిత్రం విడుదల య్యాక చాలా మంది శాస్త్రీయ సంగీతం పట్ల ఆసక్తి చూపారు. అంతేకాదు డ్యాన్స్ క్లాసులకు కూడ వెళ్లటం విశేషం.. కమల్‌హాసన్ తనకు నచ్చిన చిత్రాల్లో సాగరసంగమం పేరు ముందు వరుసలో ఉం టుందికూడ.. విశ్వనాథ్ దర్శక ప్రతిభ ప్రతిసన్ని వేశంలో కన్పి స్తుంది.. ఇక ఇళయరాజా సంగీతం ఈచిత్రానికి హైలెట్‌గా నిలిచింది. ఈ చిత్రంలోని పాటలు ఇప్పటికీ సంగీత ప్రియులను అలరిస్తూనే ఉంటాయి.. బ్యాగ్రౌండ్ మ్యూజిక్ కూడ చాలా వైవి ధ్యంగా



కుదిరింది.. అప్పటికే ఎన్నో తమిళ చిత్రాలకు సూపర్‌హిట్ మ్యూజిక్‌ను అందించిన ఇళయరాజాకు తొలిసారి ఉత్తమ సంగీత దర్శకుడిగా జాతీయ బహుమతి ఇచ్చిన చిత్రమిది.. అలాగే ఎస్పీ బాలసు బ్రహ్మణ్యంకు ఉత్తమ గాయకుడిగా జాతీయ అవార్డు, జంధ్యాల మాటలు, వేటూరి పాలటు, నివాస్ ఫొటోగ్రఫీ, తోట తరణి కళా దర్శకత్వం ఇంకా ఎందరో ప్రతిభావంతుల కలయికే ఈచిత్రాన్ని ఆల్‌టైమ్ క్లాసిక్‌గా రూపుదిద్దింది.. ఈచిత్రం శతదినోత్సవానికి హిందీ అగ్రనటులు రాజ్‌కపూర్, సునీల్‌దత్, రాజేంద్రకుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. ఈచిత్రంలో గురించి ఎంతో గొప్పగా విశ్లేషించారు.. కమల్‌హాసన్ నూతిమీద డ్యాన్స్ చేసి 'తకిట తదిమి' పాట జయప్రదతో కలిసి చేసిన 'నాద వినోదము' క్లైమాక్స్ లో వచ్చే వేదం అణువణువున..పాటల్లో కమలహాసన్ చేసిన క్లాసికల్ డ్యాన్సులు ఇప్పటికీ మనకి ఓ కొత్త అనుభతినిస్తాయి.. అలాగే మౌనమేనలోయి... పాటలో జయప్రద చూపిన హావభావాలు, శరత్‌బాబు, ఎస్పీ శైలజ నటన, ఈచిత్రానికి ప్రత్యేకతగా నిలిచాయి.. సిరిసిరి మువ్వ, శంకరా భరణం తర్వాత ఏడిద నాగేశ్వరరావు నిర్మించిన మరో కళాత్మక దృశ్యకావ్యమిది.. కళకు అంతం లేదు అనే భావన కల్గేందుకే ఈచిత్రం చివరల్లో 'నో ఎండ్ ఫర్ ఎనీ ఆర్ట్ ' అని చెప్పటం కూడ జరిగిందనే విషయం తెలిసిందే.



# సిద్ధార్థ్ 'టక్కర్' నుంచి మరో పాట

తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న చార్మింగ్ హీరో సిద్ధార్థ్ త్వరలో 'టక్కర్' అనే మూవీతో సరికొత్తగా అలరించనున్నారు. ఈచిత్రానికి కార్తీక్ జి. క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తోకలిసి టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఈసినిమాలో దివ్యాంశ కౌశిక్ హీరోయిన్‌గా నటిస్తోంది. 2023 జూన్ 9న ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో భారీస్థాయిలో విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన టక్కర్ మూవీ టీజర్, ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సరికొత్త మేకోవర్‌తో సిద్ధార్థ్ అలరించారు.. ఈ



చిత్రంతో సిద్ధార్థ్ మరో విజయం అందుకోవటం ఖాయమనే అంచనలున్నాయి.. తాజాగా రెయిన్‌బో.. అనే నాలుగో పాటను మేకర్స్ విడుదల చేశారు.. ఈచిత్రానికి నివాస్ కె.ప్రసన్న సంగీతం అందిస్తున్నారు.. కృష్ణకాంత్ అన్ని పాటలకు సాహిత్యం అందించారు.. కాగా రెయిన్‌బో సాంగ్ కూడ ఫుల్ వీడియోను విడుదల చేశారు. హీరోహీరోయిన్లు కారులో వెళ్తూ, దారిలో కలిసిన వారితో సరదాగా గడుపుతున్నట్టుగా పాట చిత్రీకరణ సాగింది. నివాస్‌కె. ప్రసన్న మరోసారి తన మ్యూజిక్‌తో మ్యాజిక్ చేశారు.. సంగీతానికి తగ్గట్టుగా సిద్ధార్థ్ తన ఎనర్జిటిక్ డ్యాన్స్‌తో ఆకట్టుకున్నాయి.. ఈ రొమాంటిక్ యాక్షన్ రైడ్ ప్రేక్షకులను ఆకట్టుకుని ఘనవిజయం సాధిస్తుందని మేకర్స్ ఎంతో నమ్మకంగా ఉన్నారు. అభిమన్యు సింగ్, యోగిబాబు, మునీశ్‌కాంత్, ఆర్జే విఘ్నేశ్ కాంత్ తదితరులు నటిస్తున్నారు.



# జిమ్‌లో సామ్ కసరత్తు...


టాలీవుడ్ స్టార్ భామ సమంత రూత్‌ప్రభు.. తెలుగు పరిశ్రమలోకి అడుగుపెట్టి దాదాపు దశాబ్ద కాలం పూర్తయింది.. ఇప్పటికీ వరుస ఆఫర్లుతో దూసుకుపోతోంది. తాజాగా ఆమె యశోధ చిత్రంతో ప్రేక్షకులముందుకు వచ్చింది.. ఇదిలా ఉంటే, ఆందం విషయంలో ఈ భామ చాలా జాగ్రత్త లు తీసుకుంటున్నా, ఫిట్నెస్ విష యంలో మరింత శ్రద్ధ చూపుతోందని తెలుస్తోంది.. షూటింగ్‌లతో ఎంత బిజీగా ఉన్నా వ్యాయామాన్ని మాత్రం ఏ రోజుకూడ పక్కన పెట్టలేదట.. జిమ్‌లోకసరత్తులు చేయకుండా అస్సలు ఉండే ప్రసక్తే లేదని తెలుస్తోంది. నిత్యం ఆమె వ్యాయా మానికి సంబంధించి ఫొటోలను ఆమె సోషల్ మీడియాలో అభిమానులకు షేర్ చేస్తుందనే సంగతి తెలిసిందే. కఠినమైన వ్యాయా మాలు చేస్తూ వస్తోంది. తాజాగా ఇందుకు సంబంధించిన ఫొటో ఒక వైరల్‌గా మారింది.. ఆ ఫొటోలో సమంత మరింతగా కండలు పెంచేసిందని తెలుస్తోంది. జిమ్ ట్రైనర్‌తో పాటు ఆమె ఈ ఫొటోకు ఫోజు ఇచ్చింది. ఆమె కండలు మెలితిప్పి ఫొటోకు ఫోజు ఇచ్చినా సామ్ నవ్వుతూ చాలా క్యూట్‌గా కన్పిస్తోంది.. ఈ ఫొటో అభిమానులను విశేషంగా ఆకట్టుకుం టోంది.. కెరీర్ పరంగా చూస్తే సమంత ప్రస్తుతం ఖుషీ మూవీలోపాల్గొంటూ ఉంది. దీనికి సంబంధించి షెడ్యూల్ టర్కీలో జరుగుతోంది.. అక్కడ షూటింగ్ గ్యాప్‌లో విజయ్‌తోకలిసి లంచ్‌కి వెళ్లిన ఫొటోని కూడ ఆమె షేర్ చేసింది. మరోవైపు సిటాడిల్ ఇండియన్ వర్షెన్ వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.

# ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్ 'వెడ్డింగ్ డైరీస్'

కామెడీ ఓరియెంటెడ్ లవ్‌స్టోరీస్ ఎపుడూ కూడ ప్రేక్షకాదరణ పొందుతుంటాయి. ఇలాంటి కథా నేపథ్యం ఉన్న సినిమాలకు ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉంటుంది. వినోదంతో ప్రేమ కథను మిళితం చేస్తూ వచ్చిన ఎన్నో సినిమాలు సూపర్‌హిట్‌గా నిలిచాయి.. ఇపుడు అదేబాటలో వెడ్డింగ్ డైరీస్ మరోపూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రూపొందుతోంది.. ఈచిత్రంలో సుందరి ఫేమ్ అర్జున్ అంబటి, బుజ్జి ఇలా రా ఫేమ్ చాందిని తమిళరసన్ జంటగా నటిస్తున్నారు.. రీసెట్ అండ రీస్టార్ట్ అనే డిఫరెంట్ ట్యాగ్‌లైన్‌తో ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.. పెళ్లి తర్వాత ప్రేమ తగ్గిపోతుందా? అనే కాన్సెప్ట్ ఆధారంగా ఈ బ్యూటిఫుల్ సినిమాను తెరకెక్కిస్తు న్నారు. ఓవైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు సినిమాప్రమోషన్స్ షురూ చేసిన యూనిట్ తాజాగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది.. ఈ పోస్టర్‌ను చూస్తుంటే ప్రేమించుకుని ఒక్కటైన జంట మధ్య భావోద్వేగాలను చూపించే సినిమా ఇది అని తెలుస్తోంది. భార్యభర్తలైన ప్రశాంత్, శృతి మధ్య లవ్, రిలేషన్‌షిప్‌లో అప్ అండ్ డౌన్స్.. చివరకు గొడవలతో వారు విడిపోవాలని నిర్ణయించుకోవటం లాంటి కథలో ట్విస్టులతో ఈసినిమాను రూపొందిస్తున్నారు. విడిపోవాలనుకున్న ఈ జంట తిరిగి తమప్రేమను బలపర్చుకుని వైవాహిక బంధాన్ని ఎలా కొనసాగించారు? ఆభార్యా భర్తల సంఘర్షణల నడుమ ఏం జరిగింది? అనేది ఈసినిమాలో మెయిన్ పాయింట్‌గా ఉంటుంది. ఎంవిఆర్ స్టూడియోస్ పతాకంపై వెంకటరమణ మిద్దె స్వయంగా నిర్మిస్తూ ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం కాబోతు న్నారు. డాక్టర్ మిద్దె విజయవాణి సమర్పిస్తున్నారు. ఈచిత్రంలో చమ్మక్ చంద్ర, జయ లలిత, మేక రామకృష్ణ, రవితేజ పైల తదితరులు నటిస్తున్నారు.. మదీన్ ఎస్కె సంగీతం అందిస్తు న్నారు. త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.



# యాక్షన్ థ్రిల్లర్ అడ్వెంచర్ 'ఇండియానా జోన్స్'



భారతదేశం అంతటా ఉన్న సినీ అభిమానులకు ఇది చాలా సంతోషకరమైన వార్త.. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాక్షన్ అడ్వంచర్ ఇండియానా జోన్స్ అండ్ ది డయల్ ఆఫ్ డెస్టినీ' యుఎస్ మార్కెట్ కంటే ఒక రోజు ముందు భారత సినిమా థియేటర్లలో విడుదల కానుంది.. హారిసన్ ఫోర్డ్ లెజండరీ హీరో ఆర్కియాలజిస్ట్‌గా పెద్ద గ్లోబ్, ట్రోటింగ్, రిప్, రోగింగ్ సినిమాటిక్ అడ్వెంచర్‌కు తిరిగి రావటంతో భారతీయ అభిమానులుపెద్ద స్క్రీన్‌పై జీవితకాలపు థ్రిల్‌ను అనుభవించే మొదటి వ్యక్తుల్లో మీరు ఒకరవుతారని మేకర్స్ పేర్కొన్నారు. హారిసన్ ఫోర్డ్‌తోపాటు ఫోబ్, వాలర్-బ్రిడ్జ్, అంటోనియో హాండెరాస్, జాన్ రైస్, దేవిస్, టోబిజోన్స్, బోయ్డ్ హోల్‌బ్రూక్ , మాడ్స్ మిక్కెల్ సీన్ నటించారు.. జేమ్స్ మ్యాంగోల్డ్ దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని కాథ్లీన్ కెన్నెడీ, ఫ్రాంక్ మార్షల్, సైమన్ ఇమాన్యుయేల్ నిర్మించారు.. ఇండియానా జోన్స్ అండ్ ది డయల్ ఆఫ్ డెస్టినీ జూన్29న థియేటర్లలో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషల్లో విడుదల కానుంది.

### జూన్9లోపు బ్రిజ్‌ను అరెస్టుచేయకపోతే

# ఉద్యమం ఉధృతం

### రెజ్లర్ల నిరసనలకు మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా అల్టిమేటమ్



**బెంగళూరు, జూన్ 2:** రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఎఫ్ఐఆర్‌నమోదువచేసిన ఎంపి బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్‌ను ఈనెల 9వ తేదీలోపు అరెస్టుచేయాలని సంయుక్తకిసాన్‌మోర్చా అల్టిమేటమ్ ఇచ్చింది. లేనిపక్షంలో భారీఎత్తున మరో ఉద్యమాన్ని నిర్వహిస్తామని కేంద్రాన్ని హెచ్చరించారు. వెంటనే బ్రిజ్‌భూషణ్‌ను ఇప్పటికే అరెస్టుచేయాలని డిమాండ్ చేసారు. బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ ఆరోపణలపై ప్రభుత్వం ఇప్పటికైనా రెజ్లర్ల సమస్యలను పట్టించు కోవాలని, వారి సమస్యను సానుభూతితో అర్థం చేసు కోవాలని సూచించారు. ఈనెల 9వ తేదీ రెజ్లర్లతో కలిసి తాము జంతర్‌మంతర్ వద్దకు వెళతామని, అక్కడే పంచాయతీ నిర్వహిస్తామని, అలాగే దేశవ్యాప్త నిరసనలకూడా నిర్వహించేందుకు తమ మిత్రులకు వర్తమానం అందిస్తామని రైతునేత రాకేష్ తికాయత్ అన్నారు. రైతునేతల జోక్యంతోనే రెజ్లర్లు తమ పతకాలను గంగలో కలిపివేయాలన్న నిర్ణయాన్ని విరమించుకున్నారు. హరిద్వార్‌కు మూకుమ్మడిగా పతకాలతో పయనం అయిన రెజ్లర్లను రైతునేతలు వారించారు. ఎంతో కఠోరశ్రమకోర్చి సాధించిన పతకాలను ఇలా చేయవద్దని, మీకు అండగా మేము న్యాయంకోసం పోరాడతామని వారు ముందుకురావడంతో రైతునేతల భరోసాకు రెజ్లర్లు స్పందించారు. రెజ్లర్లకు మద్దతుగా ఎంపి ప్రీతీముండా కూడా ముందుకువచ్చారు. బ్రిజ్ భూషణ్‌పై ఇప్పటికైనా చర్యలుతీసుకోవాలని భావి సున్నట్లు ఆమె పేర్కొన్నారు. నెలరోజులకుపైగా రెజ్లర్లు చేస్తున్న నిరసన దీక్షలు ప్రభుత్వాలకు కనిపించకపోవడం దురదృష్టకరమని ఆమె వ్యాఖ్యానించారు. ఏ మహిళా ఫిర్యాదుచేసినా ముందు చర్యలు తీసుకోవాలనిఆమె పేర్కొన్నారు. ఒక బిజెపి ఎంపిగా తాను మాట్లాడటంలేదని, సాటి మహిళగా చెపుతున్నట్లు ఆమె వ్యాఖ్యలుచేసారు. రెజ్లర్ల పరంగా యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్‌కూడా అస హనం వ్యక్తంచేసిందని ముందే గుర్తుచేసారు. 45 రోజుల్లోగా డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్షపదవికి ఎన్నికలు నిర్వహించకపోతే రెజ్లింగ్‌సమాఖ్య గుర్తింపును రద్దుచేస్తామని జీవీఎల హెచ్చరించిన సంగతి తెలి సిందే. వివాదరహితమైన వ్యక్తి అది కేవలం ప్రచారం కోసం చేసినట్లు మాత్రమే ఉంటుందని ముందే అన్నారు. తమ పార్టీకి దేశమే ముఖ్యమని, తర్వాతే పార్టీ ప్రాధాన్యమని, వ్యక్తిగతానికి చివరి ప్రాధాన్యత ఉంటుందని, కానీ ప్రభుత్వంలో అయినా పార్టీలో అయినా ఒక వ్యక్తి ఆలోచనలు కీలకమని, భారీ స్థాయిలో ఆందోళనలు వెలుగుచూసిన తర్వాత స్పందించ వడం సరికాదన్నది అభిప్రాయమన్నారు.



# రెజ్లర్లకు న్యాయం జరగాల్సిందే

### కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

**న్యూఢిల్లీ, జూన్2:** భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ చీఫ్ బ్రిజ్‌భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న రెజ్లర్లకు న్యాయం జరగాలని అందరూ కోరుకుంటున్నట్లు కేంద్ర క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ చెప్పారు. అయితే న్యాయ ప్రక్రియను అనుసరించి మాత్రమే అది సాధ్యమవుతుందన్నారు. నిష్పక్షపాత దర్యాప్తు జరగాలని కేంద్రం కోరుకుంటోంది. ఈ కేసు ప్రస్తుతం విచారణ దశలో ఉన్నందున న్యాయస్థానం తీర్పు కోసం ప్రభుత్వం ఎదురుచూస్తోంది. న్యాయప్రక్రియను అనుసరించే చర్యలు ఉంటాయి అని ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఠాకూర్ అన్నారు. రెజ్లర్ల ఆరోపణలపై ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదికను సమర్పించిన తర్వాత ప్రస్తుతం ఈ కేసును ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. ఈ కేసులో పక్షపాత వైఖరికి తావులేదని, పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిగిన తర్వాత చర్యలకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ పోలీసులు త్వరలోనే చార్జిషీట్ దాఖలు చేస్తారని భావిస్తున్నట్లు చెప్పారు. వీలైనంత త్వరగా దర్యాప్తు పూర్తి కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రెజ్లర్ల ప్రతి డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించిందని, అంతేకాకుండా బ్రిజ్‌భూషణ్‌పై మోపిన ఆరోపణలపై విచారణకు ఓ ప్రత్యేక ప్యానెల్‌ను ఏర్పాటు చేసిందని అనురాగ్ ఠాకూర్ గుర్తు చేశారు. డబ్ల్యుఎఫ్ఐ వ్యవహారాలను నిర్వహించేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేయాలని భారత ఒలింపిక్ సంఘాన్ని కోరినట్లు చెప్పారు. అథ్లెట్లయినా, సాధారణ మహిళలైనా వేధింపులు ఎదుర్కొంటే వీలైనంత త్వరగా న్యాయం జరగాలని ఆయన అన్నారు. డబ్ల్యుఎఫ్ఐ మాజీ చీఫ్ బ్రిజ్‌భూషణ్ తమను లైంగికంగా వేధించారంటూ ఒలింపిక్, వరల్డ్ చాంపియన్‌షిప్‌లలో పతకాలు సాధించిన సాక్షిమాలిక్, వినేశ్ ఫొగాట్, భజరంగ్ పునియా, సంగీత ఫొగట్ రెజ్లర్లు గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే.

# వేదికపైకి వెళుతూ తూలి పడిన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్

**వాషింగ్టన్, జూన్2:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కిందపడిపోయారు. కొలరాడోలోని అమెరికా ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో నిన్న గ్రాడ్యుయేషన్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో బైడెన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టేజిపై ఆయన కాలు జారి తూలి పడ్డారు. వెంటనే అప్రమత్తమైన ఆయన వ్యక్తిగత భద్రతా సిబ్బంది ఆయనను పైకి లేపారు. ఆ తర్వాత ఆయన తన సీటు వద్దకు వెళ్లి కూర్చున్నారు. ఈ ఘటనలో బైడెన్‌కు ఎలాంటి గాయాలు కాలేదని వైట్‌హౌస్ ప్రతినిధి వెల్లడించారు. బైడెన్ కింద పడిపోయిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వయసు సంబంధిత ఆరోగ్య సమస్యలతో బైడెన్ బాధపడుతున్నారని పలువురు నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు బైడెన్ రాజకీయ ప్రత్యర్థి, మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఈ ఘటనపై స్పందించారు. బైడెన్ నిజంగానే పడిపోయారా? అని ప్రశ్నించారు. ఆయన గాయాలు కాలేదు కదా? అని అడిగారు. గతంలోకూడా ఆయన ఒకసారి సైకిల్‌నుంచి కిందపడిన సందర్భం ఉంది. ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో మిలిటరీ గ్రాడ్యుయేట్స్ కార్యక్రమం జరిగింది. ఇక్కడకు వచ్చిన బైడెన్ నడుచుకుంటూ వెళుతున్నక్రమంలో ఒక్కసారిగా తుళ్లిముందుకు పడిపోయారు. వెంటనే సిబ్బంది ఆయన్ను పక్కకు తీసుకెళ్లగా అక్కడున్నవారితోకలిసి ఆయనకూడా చిరునవ్వులు చిందించారు. 80ఏళ్ల బైడెన్ క్షేమంగానే ఉన్నట్లు వైట్ హౌస్ కమ్యూనికేషన్ డైరెక్టర్ బెన్‌లాబోల్ట్ ట్వీట్‌చేసారు. శారీరకంగా ఫిట్‌గా ఉన్నారని, నిత్యం వ్యాయామం చేస్తున్నారని ప్రకటించారు. 2020 నవంబరులోకూడా పెంపుడు కుక్కతో ఆడుకుంటూ కిందపడి కాలు విరగ్గొట్టుకున్నారు. అయితే ఆ గాయంనుంచి త్వరగానే కోలుకున్నారు. కాగా బైడెన్ కిందపడిన సంఘటనపై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ స్పందించారు. బైడెన్‌కి మానసికంగానే కాదు ఇపుడు నడవడానికికూడా కష్టంగా ఉంది. అమెరికన్ల రక్షణకోసం పార్లమెంటు ఇపుడు అమెరికా రాజ్యాంగంలోని 25వ సవరణను తెరమీదకు తీసుకురావాల్సిన తరుణం వచ్చిందంటూ ట్వీట్‌చేసారు. బైడెన్‌కు ఇది కొత్తకాదంటూ కొందరు సెటైర్లు వేస్తుంటే వయసుపైబడిన వ్యక్తికదా సహజమేనంటూ మరికొందరు ఆయనకు మద్దతుగా ట్వీట్లుచేసారు.



# యుపి స్థానిక సంస్థలకు యోగి బంపర్ ఆఫర్



**లక్నో, జూన్ 2:** యుపిలో వరుసగా రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత వినూత్న ఆలోచనలతో ముందుకెళ్తున్న సిఎం యోగీ ఆదిత్యనాథ్, తాజాగా మరో కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత వాటి బలోపేతం కోసం కీలక చర్యలు తీసుకుంటున్నారు. ఇదే క్రమంలో స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించాలని తాజాగా ఆదేశాలు కూడా ఇచ్చారు. ఇప్పుడు వారిలో మెరుగైన పరితీరు చూపించే సంస్థలకు బంపర్ ఆఫర్ ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ రాష్ట్రంలోని పౌర సంస్థల పనితీరును మరింత మెరుగుపరిచేందుకు పరస్పర పోటీని ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే మంచి పనితీరు కనబరిచిన పురపాలక సంస్థలకు రివార్డులు ఇస్తామని ప్రకటించారు. కొత్తగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, నగర పంచాయతీల చైర్మన్‌లకు జరిగిన ఒకరోజు ఓరియంటేషన్ వర్క్‌షాప్‌లో యోగీ పలు ప్రకటనలు చేశారు. యుపిలో పరిశుభ్రత, స్వచ్ఛమైన తాగునీరు, మంచి రోడ్లు, సురక్షితమైన నగరం, స్వావలంబన అనే ఐదు అంశాల ఆధారంగా పౌర సంస్థల పనితీరును నిర్ణయిస్తామని సిఎం యోగీ ఆదిత్యనాథ్ ప్రకటించారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు వారికి ఇచ్చిన ప్రామాణికాలకు అనుగుణంగా మొదటి స్థానంలో నిలిచిన వారికి రివార్డు ఇస్తామని యోగీ వెల్లడించారు. ఈ ఐదు ప్రామాణిక అంశాల ఆధారంగా జిల్లాలో అగ్రస్థానంలో నిలిచిన నగరపంచాయతీకి కోటి రూపాయలు, డివిజన్ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన మున్సిపాలిటీకి రూ.2కోట్లు, రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన మున్సిపల్ కార్పొరేషన్‌కు రూ.10 కోట్లు ఇస్తామని ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ అన్నారు.

# అమిత్‌షా హెచ్చరికలతో 150 ఆయుధాల అప్పగింత

**ఇంఫాల్, జూన్ 2:** మిలిటెంట్లు ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలోకి రావాల్సిందేనని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని కేంద్ర హోంమంత్రి అమిత్‌షాచేసిన హెచ్చరికలకు అనుగుణంగా ఇప్పటివరకూ 140 ఆయుధాలను మణిపూర్ పోలీస్



యంత్రాంగానికి మిలిటెంట్లు అప్పగించారు. ఎవరైతే ఆయుధాగారంనుంచి ఆయుధాలను చోరీచేసుకువెళ్లారో వారిపై కఠిన చర్యలు తప్పవని చేసిన హెచ్చరికలు ఫలితాలనిచ్చాయి. గతనెల మూడునుంచి 29వ తేదీమధ్య సైనిక ఆయుధాగారాలనుంచి తస్కరించుకునిపోయిన ఆయుధాలన్నింటినీ వెంటనే అప్పగించాలని, గాలింపు చర్యలుప్రారంభిస్తామని, ప్రభుత్వ ఆయుధాలు ఎవరివద్దనైనా లభించినట్లయితే వారిపై కఠిన చర్యలు చట్టపక్రారం తప్పవని హెచ్చరించారు. దీనితో ఇప్పటివరకూ 140 ఆయుధాలను అప్పగించినట్లు మణిపూర్ పోలీసులు తెలిపారు. ఆయుధాగారాలపై దాడులు నిర్వహించి 1200కుపైగా ఆయుధాలను చోరీచేసినట్లు ఇప్పటికే కేసులు నమోద య్యాయి. వెయ్యి ఆయు ధాలు, పదివేలకుపైగా ఉన్న ఆయుధసామగ్రిని ఆయుధా గారాలనుంచి తస్కరించారని, మైతీ గ్రూపులకు చెందిన వారే ఈ అకృత్యాలకు పాల్ప డినట్లు అధికారులు ఫిర్యాదులు చేసారు. దీనివల్లనే హింసను కట్టడిచేయడం కష్టం అయిందని ఫలితంగానే భారీ విధ్వంసం చోటు చేసు కుందన్నారు. చుర్ చందాపూర్ జిల్లాలోని పోలీస్ స్టేషన్లనుంచి కుకి మిలిటెంట్లు ఆయుధాలను లూటీచేసారని అధికారులు తెలిపారు. అలాగే మరికొందరు ప్రభుత్వంతో చేసుకున్న ఎస్ఓఓకు విరుద్ధంగా వ్యవహరించారని అధికారులు హోంమంత్రికి తెలిపారు. ఎవ్వరైనా సరే ఈ ఒప్పందంలోని అంశాలను తెలుసుకోవాలని లేనిపక్షంలో ఒప్పం దాన్ని రద్దుచేసి కఠిన చర్యలు అమలుచేస్తామని హెచ్చరించారు. 24 గంటలు గడిచేసరికి మొత్తం 500 వరకూ ఆయుధాలు రికవరీ చేసారు. ఈ వివాదంలో ఒక కులానికి చెందిన పోలీస్ సిబ్బందికూడా ఆందోళనకారులకు సాయం చేసారని నిర్ధారణ అయిందని మణిపూర్‌లో ఉన్న సెక్యూరిటీ ఎస్టాబ్లిష్‌మెంట్ అధికారి స్పష్టంచేసారు. కొందరు మిలిటెంట్లు ఆయుధాల అప్పగింతకు ఇప్పటికీ ముందుకురాలేదని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా బలగాల మద్దతుతో వారినుంచి రికవరీ చేయడం మంచిది కాదని అందుకే వెనుకంజ వేస్తున్నట్లు తెలిపారు. రెండుమైతీ గ్రూపులు లరాంబాయ్ టెంగ్గాల్, మైతీ లీపెన్ ఈ గ్రూపులే ఎక్కువగా నాయకత్వం వహిస్తున్నాయి. మైతీ, కుకీ ఘర్షణల్లో ఈరెండుగ్రూపులే కీలకంగా పనిచేసు న్నాయి. ఈ రెండుగ్రూపులనే కుకీ మిలిటెంట్లు తమను టార్గెట్‌చేస్తున్నాయని కూడా ఆరోపించాయి. కుకీలతో జరిగిన ప్రతిఘర్షణలోను వారి ప్రమేయం ఉందని కుకీలు మైతీలపై ఆరోపణలు చేస్తున్నారు. మణిపూర్‌లోమరిన్న మిలిటెంట్ గ్రూపులు రాకుండా ముందస్తు జాగ్రత్తలుతీసుకోవాల్సి ఉందని ఈ మిలిటరీ అధికారి సైతం వెల్లడించారు. ఉగ్రకార్య కలాపాలకు పాల్పడుతున్నారన్న అభియోగాలపై దాడులకు తెగబడుతున్న 40 మంది కుకీ ఉగ్రవాదులను హతమార్చినట్లు స్వయంగా సిఎం బీరేన్‌సింగ్‌ప్రకటించారు. అయితే కేవలం కుకీ తెగనుంచే కాకుండా మైతీ కులస్తులనుంచి కూడా తరచూ సాయుధ బలగాలతో ఘర్షణలకు దిగుతున్నారని మిలిటరీ అధికారులు చెపుతున్నారు. కొండప్రాంతంలోని కుకీలు, మైతీ ప్రాబల్యం ఎక్కువ ఉన్న ఇంఫాల్‌లోయ సరిహద్దుల్లోనే ఎక్కువ ఘర్షణలు జరుగుతున్నాయి.

# జూన్12 సమావేశానికి 16 విపక్ష పార్టీల సంసిద్ధత

**న్యూఢిల్లీ, జూన్ 2:** దేశంలోని ప్రతిపక్షాలన్నింటినీ ఐక్యంగా ఒక్కటిచేసి ఒకేవేదికపైకి తీసుకురావడంతోపాటు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించే ఏకైక లక్ష్యంతో ఏర్పాటవుతున్న విపక్ష కూటమి ప్రత్యేక సమావేశానికి హాజరయ్యేందుకు ఆ పార్టీల నాయకులు సుముఖత వ్యక్తంచేసారు. వచ్చేనెల 12వ తేదీ పాట్నాలో జరిగే ఈ కూటమి ప్రత్యేక సమావేశానికి 16 పార్టీలు తాము హాజరవుతామని ధృవీకరించాయి. భావసారూప్యత కలిగిన పార్టీలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకురావడంద్వారా బిజెపిని కట్టడిచేయవచ్చన్నది విపక్షాల భావనగా ఉంది. కీలకప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్‌కూడా తాము సమావేశానికి హాజారవుతామని ప్రకటించింది. కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ జూన్12వ తేదీ సమావేశంలో తాము పాల్గొంటున్నామని ఎవరు హాజరవుతారనేది సీనియర్ నేతల అందుబాటులో ఉండటాన్ని బట్టి ఉంటుందన్నారు. మొదటిసారి జరుగుతున్న ఈ సమావేశంలో ఎనికల వ్యూహాన్ని చర్చించేందుకు కేటాయిస్తారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేసే వ్యూహంపైనే చర్చిస్తారు.

# తనతో గడిపితే చికిత్సకు సాయంచేస్తానన్నాడు

# బలవంతంగా కౌగలించుకుని వికృత వెకిలిచేష్టలు

**న్యూఢిల్లీ, జూన్ 2:** లైంగిక వేధింపులకు పాల్పడ్డ బిజెపి ఎంపీ, భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్ట్ చేయాలంటూ పలువురు దేశ అగ్రశ్రేణి రెజ్లర్లు ఢిల్లీలో గత నెల రోజులకు పైగా ఆందోళన చేస్తున్నారు. ఆయనపై చర్యలు తీసుకోకుంటే తమ పతకాలను గంగా నదిలో వదేస్తామని కూడా హెచ్చరించారు. రెజ్లర్ల లైంగిక వేధింపుల ఫిర్యాదుల ఆధారంగా ఢిల్లీ పోలీసులు బ్రిజ్‌పై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్‌లో ఈ కేసులో నమోదైన రెండు ఎఫ్ఐఆర్‌ల వివరాలు బయటకు వచ్చాయి. ఎఫ్ఐఆర్‌ల ప్రకారం బ్రిజ్ భూషణ్ లైంగిక ప్రయోజనాలను డిమాండ్ చేశారని, ఆయనపై 10 వేధింపుల ఫిర్యాదులు కూడా నమోదయ్యాయని తెలిపింది. మహిళా రెజ్లర్లను అనుచితంగా తాకడం, వారి ఛాతీపై చేయి వేయడం, వారిని వెంబడించడం చేశారని ఎఫ్ఐఆర్‌లో పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు రెజ్లర్లు ఏప్రిల్ 21న ఫిర్యాదు చేస్తే, అదే నెల 28న రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు. 354, 54(ఎ), 354(డి), 34 సెక్షన్‌ల కింద ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఇందులో నేరం రుజువైతే మూడేళ్ల జైలు శిక్ష పడనుంది. కాగా మొదటి ఎఫ్ఐఆర్‌లో ఆరుగురు ఒలింపియన్ల ఆరోపణలను పేర్కొనగా, మైనర్ రెజ్లర్ తండ్రి చేసిన ఆరోపణల ఆధారంగా రెండో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఫోటో దిగుదామనే సాకుతో బ్రిజ్ తనను గట్టిగా పట్టుకున్నాడని మైనర్ తన ఫిర్యాదులో పేర్కొంది. ఆయన భుజాన్ని గట్టిగా నొక్కడంతో పాటు, ఉద్దేశపూర్వకంగా తనను అనుచితంగా తాకాడని ఆమె ఫిర్యాదు చేసింది. తన వెంటపడొద్దని బ్రిజ్ భూషణ్‌కు స్పష్టం చేసినట్లు ఆమె తెలిపింది. బ్రిజ్‌భూషణ్‌కు భయపడి గదుల్లోనుంచి ఎప్పుడు బయటకు వచ్చినా బృందాలుగానే వచ్చేవారమన్నారు. అయినా కూడా మమ్మల్ని వేరుగా తీసుకెళ్లి అసభ్యకరప్రశ్నలువేసేవారని ఒక బాధితురాలు తన ఫిర్యాదులో వెల్లడించింది. బ్రిజ్‌భూషణ్ ఒకరోజు నన్ను పిలిచి నా ఒంటిపై టీషర్ట్ లాగారు, శ్వాసప్రక్రియను గమనిస్తున్నానంటూ నాఛాతీ పొట్టను అభ్యంతరకరంగా తాకారని, ఒకసారి నాకు తెలియని ఒక పదార్థం తీసుకొచ్చి తినమని చెప్పారని, దానివల్ల ఫిట్‌గా ఉంటావని ప్రదర్శన బాగా చేయొచ్చని చెప్పేవారని మరొక రెజ్లర్ ఆరోపించింది. కోచ్‌లేని సమయంలో తమవద్దకు వచ్చి ఇదేతీరులో ఉండేవాడని వెల్లడించింది. విదేశాల్లో జరిగిన పోటీల్లో గాయపడ్డానని, అప్పుడు ఆయన నాదగ్గరకు వచ్చి తనతో వస్తే చికిత్సకయ్యే ఖర్చులన్నీ ఫెడరేషన్ భరించేలా చూస్తానని లొంగదీసుకునే ప్రయత్నంచేసారన్నారు. ఫోటో తీసుకుందాం అంటూ తనను బలవంతంగా దగ్గరకు తీసుకుని గట్టిగా కౌగలించుకున్నారని మరో రెజ్లర్ ఆరోపించింది. అలాగే రెజ్లింగ్ సమాఖ్య కార్యదర్శి వినోద్ తోమర్‌పైనా ఒక మహిళా రెజ్లర్ ఆరోపణలుచేసారు. ఢిల్లీలోని డబ్ల్యు ఎఫ్ఐ కార్యాలయానికి వెళితే తోమర్ తనతో అభ్యంతరకరంగా వ్యవహరించాడని, అందరినీ బయటకు పంపించి తనను బలవంతంగా ఆయనవైపు లాక్కున్నారని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒకరోజు తాను రెస్టారెంట్‌లో డిన్నర్‌కి వెళుతుంటే నిందితుడు సింగ్ తన డిన్నర్ టేబుల్‌కి పిలిచాడని, నా అనుమతి లేకుండా నాఛాతిపై తన చేతిని ఉంచి గట్టిగా హగ్‌చేసుకున్నాడని,

అక్కడితో ఆగకుండా మళ్లీ తన చేతిని నా ఛాతిపైకి కదిలించాడని, ఛాతిపైనుంచి పొట్టవరకూ చేతిని మూడు నాలుగు సార్లు పదేపదే అసభ్యంగా తాకాడని మరో అథ్లెట్ తన ఫిర్యాదులో వెల్లడించింది. తనతో గడిపితే ఒక క్రీడాకారిణిగా అవసరమయ్యే సప్లిమెంట్ కొనుగోలుకు సాయం చేస్తానని ఆఫర్ చేసాడని, తన తల్లితండ్రులతో ఫోన్‌లో మాట్లాడుతుంటే తనను బలవంతంగా కౌగలించుకున్నాడని ఒక అథ్లెట్ ఆరోపించింది.



### బ్రిజ్ భూషణ్‌పై ఎఫ్ఐఆర్‌లోని వివరాలు బహిర్గతం!

# ఎన్నికల్లో ఇచ్చిన ఐదు హామీల అమలుకు కేబినెట్ ఓకే!

### జూన్, జులై నెలలనుంచే హామీల అమలు: సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, జూన్ 2:** ఎన్నికల్లో ఇచ్చిన ఐదు హామీలను ఈనెలనుంచే అమలుచేసేందుకువీలుగా కర్ణాటక కేబినెట్ అమోదం తెలిపింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధ్యక్షతన జరిగిన కర్ణాటక కేబినెట్ సమావేశంలో ఎన్నికల హామీలను అమలుచేసేందుకు ఆమోదం లభించింది. వాటిలో మహిళలకు బస్సుల్లో ఉచితప్రయాణం అనేది నారీశక్తిపేరిట అమలవుతున్న ఈపథకం ఈనెల 11వ తేదీనుంచే అమలుచేసేందుకు నిర్ణయించింది. ఉచిత విద్యుత్‌పథకం గృహజ్యోతి ఏడాదిపాటు ఆ ఇంట్లో వినియోగం ఆధారంగా నిర్ణయిస్తారు. నెలకు సగటున వారి బిల్లును లెక్కించి పదిశాతం అదనంగా అందిస్తామని చెప్పారు. తుది సంఖ్య 200 యూనిట్లకు దాటకుండా ఉంటే ఎవ్వరూ బిల్లులు చెల్లించనవసరంలేదని, ఈ పథకం జులై 2నుంచి ప్రారంబిస్తామని అన్నారు. జులై వరకూ చెల్లించకుండా ఉన్నవారు మాత్రం వెంటనే బిల్లులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇక మహిళలకు ఆర్థికసాయం కింద గృహలక్ష్మిపేరిట ఇస్తునన నెలవారీ రెండువేల రూపాయలు ఆకుటుంబంలో పెద్దగా ఉన్న మహిలకు వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమచేస్తారు. అయితే వారి బ్యాంకుఖాతాలు ఆధార్‌తో లింక్ అయి ఉండాలి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 267, మృతులు ఇద్దరు

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,91,143

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్2:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 267 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,91,143కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,55,533మంది కోలుకోగా 3736మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,874చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,294కి చేరగా,80,20,519మంది వరకు కోలుకున్నారు.1,48,552మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,255కి చేరింది.అందులో 68,32,657మంది కోలుకున్నారు.71,930మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,386కి చేరింది.అందులో 40,47,926మంది కోలుకున్నారు. 40,355మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,509కి చేరింది.అందులో 35,72,374మంది కోలుకున్నారు. 38,080మంది మరణించారు.

### ప్రపంచదేశాల్లో 68.97 కోట్లకు చేరిన వైరస్ బాధితులు

# 68.85 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, జూన్ 2:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. విభిన్న రకాల వేరియంట్లతో ప్రజలు సతమతం అవుతున్నారు. ఇప్పటికీ రోగులు ఆసుపత్రుల్లోనే సతమతం అవుతున్నారంటే వైరస్ ఉధృతిని అద్దంపడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా 68.97 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.85 లక్షలమందిచనిపోయారు. మరో 38,024 మందిపరిస్థితి సీరియస్‌గా ఉంది. రికవరీలు 66.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మ ఒత్తం 24.94 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.61 లక్షలమందిచనిపోయారు. మరో 5731 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.35 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.33 లక్షలమందిచనిపోయారు. మరో 6199 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.67 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.76కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 20.12కోట్లకుపైగా నమోదుకాగ ఆమరో 1.48 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. మరో 15,334 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి. దక్షిణ అమెరికా దేశాల్లో 6.87 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,113 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,07,411 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా వైరస్ బాధితులుంటే వారిలో 2,58,777 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లవరకూ నమోదుకాగా మరో 4,79,515 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లోమొత్తం 1.44కోట్లకుపైగా కేసులునమోదుకాగా 28,276 మందిచనిపోయారు. రికవరీలు 1.42కోట్లకుపైగా నమోదుఅయ్యాయి. మరో 1,45,573 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు వెలువరించాయి.

# బ్రిజ్‌భూషణ్ అయోధ్య ర్యాలీకి అనుమతి నిరాకరణ

**అయోధ్య, జూన్ 2:**
బిజెపి ఎంపి, రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ నిర్వహించతలపెట్టిన ర్యాలీకి అధికారులు అనుమతినిరాకరించారు. అయోధ్యలో ఈనెల 5వ తేదీ ర్యాలీ నిర్వహించాలనినిర్ణయించారు. అయితే అయోధ్య సర్కిల్ అధికారి ఎస్పి గౌతమ్ మాట్లాడుతూ ఇతర కార్యక్రమాలు ఆరోజు బిజీగా ఉన్నందున బిజెపి కౌన్సిలర్ ఛమేలాదేవి ఇచ్చిన అర్జీని తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. జూన్5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం కూడా ఉందని ఆరోజు అనేక కార్యక్రమాలకు అనుమతించి నందున బ్రిజ్‌భూషణ్‌సింగ్ తరపున చేసిన దరఖాస్తును అనుమతించలేమని అన్నారు. అయితే బ్రిజ్‌భూషణ్‌మాత్రం కేసు దర్యాప్తులో ఉందని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు న్నందువల్ల ర్యాలీని రద్దుచేసుకుంటున్నట్లు తెలిపారు. సింగ్‌కనుక ర్యాలీ నిర్వహిస్తే అయోధ్య, కాశీ, మధురా ప్రాంతాలనుంచి సాధువులు కూడా కొందరు వేదికపైకి ఉంటారని అంచనావేసారు.

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II, AT: TRIVENI COMPLEX, 1st FLOOR, ABIDS, HYDERABAD
O.A.No.11 of 2023
Between:
Indian Overseas Bank ....Applicant
VS.
M/S. Sri Venkatakrishna Industries Pvt. Ltd. & Others ....Defendant/s
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. M/s. Sri Venkatakrishna Industries Private Limited, 24-769/1/B, P.S.Colony, IDPL, Gandhinagar, Balanagar, Hyderabad-500037, T.S. rep. by its Directors Mrs. Vemuri Sri Vidya and Sri Vemuri Veera Vijay Bhaskar
2. Mrs. Vemuri Sri Vidya w/o Sri Vemuri Veera Vijay Bhaskar, Director, Major, M/s. Sri Venkatakrishna Industries Private Limited, R/o 8-34, Srinivasa Nagar, Poranki, (Rural), Krishna District, Andhra Pradesh-521137.
3. Sri Vemuri Veera Vijay Bhaskar s/o Sri V. Venkateswara Rao, Major,8-34, Srinivasa Nagar,Poranki, (Rural), Krishna District, Andhra Pradesh-521 137. and also at: R/o Plot No.15, H.No.24-838/2/1/NR, Panchsheel Colony, Ranga Reddy Nagar, Telangana-500037.
Please take the summons in the above OA No11/2023. filed by the applicant for recovery of money of Rs. 92,78,912.52ps. against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 13.07.2023
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief rayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such otherassets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 13.07.2023 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Tate Notice that in case of default the Application will be heard and determined in your absence.
(By order of the DRT-II, Hyderabad)
Registrar
Debts Recovery Tribunal-2, Hyderabad.

CSB Bank
PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS
The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 9th June 2023 at 12 noon. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 01-06-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | VIJAYAWADA | BAYANA ABBAIAH | 2740554 | 1 | 1771991.21 | 497.3 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branch.
Authorised Officer
CSB Bank
VIJAYAWADA | 3 June 2023

## రాష్ట్రంలో 8 జిల్లాలకు కొత్త రిజిస్ట్రార్లు

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 8 జిల్లాలకు కొత్త రిజిస్ట్రార్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.విజయనగరం,మచిలీపట్టణం, తిరుపతి, విశాఖ, వైఎస్సార్ కడప, ప్రకాశం(ఒంగోలు) జిల్లాల రిజిస్ట్రార్లరు, ఇతర జిల్లాలకు బదిలీ చేసారు. రిజిస్ట్రేషన్,స్టాంపుల శాఖ ప్రధాన కార్యాలయంలో అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ హోదాలోని ఇద్దరిని మచిలీపట్టణం(కృష్ణా) విజయనగరం జిల్లా రిజిస్ట్రార్లుగా నియమించారు. విశాఖ డీఆర్ మూర్తికి ప్రధాన కార్యాలయంలో పోస్టింగ్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తిరుపతి హథీరాం జీమఠం భూములు రిజిస్ట్రేషన్లల్లో అవకతవకలుజరిగాయన్న ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తిరుపతి డీఆర్ పీవీఎస్ బాబును కడపకు బదిలీ చేసారు.మరో వైపు జోన్-1లో ఆరుగురు,జోన్-3లో నలుగురు సబ్ రిజిస్ట్రార్లను బదిలీ చేసారు.

## మోక్షప్రదాయం గోవిందుని 'దివ్యరథం'



**తిరుపతి, జూన్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** 'రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మవిద్యతే" ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని చాటిచెప్పేలా తిరుపతిలోని గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులు ఉదయం రథంపై అధిరోహించి భక్తకోటిని కటాక్షించారు. భక్తులే అశ్వాలుగా గోవింద నామస్మరణల మధ్య అత్యంత భక్తివిశ్వా సాలతో లాగిన ఈ రథోత్సవం మాఢ వీధుల్లో కన్నులపండువగా సాగింది. టిటిడి ఆధ్వర్యంలోని గోవిందరాజస్వామి ఆలయంలో తొమ్మిదిరోజులపాటు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలలో ఎనిమిదవరోజు శుక్రవారం ఉదయం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుక్ను తరువాత ఆలయం నుంచి భూదేవిశ్రీదేవిసమేత గోవిందరాజస్వామి వెలుపలకు వచ్చి విశేషఅలంకృతులై దివ్యరథంపై కొలువుదీరారు. వేదమంత్రో చ్ఛరణల నడుమ స్వామివారిని బంగారుగొడుగు అమర్చిన మహోన్నరథంపై అధిరోహింపజేశారు. అర్చకులు కర్పూరహారతులిచ్చి ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. స్వామివారి రథంముందు భక్తులు గోవిందరాజా గోవింద నామస్మరణలతో స్వయంగా ఈ రధాన్నిలాగి భక్తిపారవశ్యంతో పునీతు లయ్యారు. మాఢవీధులలో అడుగడుగునా భక్తులు కర్పూరనీరాజనాలు సమర్పించారు. రథోత్సవం అన్నివిధాలా శ్రేష్టమైంది. ఆత్మరథికుడు, శరీరమే రథం. బుద్ధిసారధి, మనస్సు పగ్గం. ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంలో పోల్చడంతో స్థూలశరీరం వేరని, సూక్ష్మశరీరం వేరని ,ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. ఈ రథోత్సవంలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, కంకణభట్టార్ ఏపి శ్రీనివాసదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ రవికుమార్, సూపరింటెండెంట్ నారాయణ, ఆలయ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.



### పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీలో

## డిసెంబర్ నాటికి ఆరురకాల సేవలు

### రాష్ట్రప్రభుత్వ సిజె డాక్టర్ జవహర్‌రెడ్డి

**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం విద్య,వైద్యంకు అందిస్తున్న సేవల్లో భాగంగా తిరుపతిలో దాతల సహకారంతో ఆధునీకంగా నిర్మితమవుతున్న పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో స్పెషాలిటీ వైద్యసేవలు డిసెంబర్‌నాటికి అందూబాటులోకి రావాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆ దిశగా పనులు వేగంగా చేపట్టాలని, ప్రణాళికలు సిద్ధంచేయాలని సూచించారు. ఇప్పటికే తిరుపతిలో పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో పిల్లల గుండె శస్త్రచికిత్సలకోసం దేశంలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన పిల్లలకు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి ఉచితంగా అందించడం ఆనందంగా ఉందన్నారు. ఆస్పత్రిలో వైద్యుల పనితీరు, సేవలను డాక్టర్ జవహర్‌రెడ్డి అభినందించారు. తిరుమల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి భవనం నిర్మాణ పనులను సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి పరిశీలించారు. టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి ,ఆర్‌ఎంఒ డాక్టర్ భరత్‌తో కలసి సిఎస్ ఆస్పత్రిని సందర్శించి పనులను పరిశీలించారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి పద్మావతి సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో ఆరురకాల సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను అందించే దిశగా చూడాలన్నారు. అవసరమైన వైద్యులు, సిబ్బందిని నియమించుకుని ఆధునిక వైద్యపరికరాలు కొనుగోలుచేయనున్నట్లు తెలిపారు. హృదయాలయంలో జనరల్ వార్డులు, ఆపరేషన్ థియేటర్లు పరిశీలించారు. పద్మావతిలో కార్పొరేట్ స్థాయి కంటే మెరుగ్గా వైద్యసేవలందించడం ఆనందంగా ఉందన్నారు.



## శాస్త్రోక్తంగా గోవిందుని జ్యేష్ఠాభిషేకం

**తిరుమల,జూన్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** జ్యేష్టమాసంలో జ్యేష్టాపౌర్ణమికి ముగిసేలాగా మూడురోజులపాటు వైఖానస ఆగమోక్తంగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని సంపంగి ప్రాకారంలో జరిపించే జ్యేష్టాభిషేక ఉత్సవాలు శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా మొదలయ్యాయి. ఏడాదిపాటు ఏడుకొండలవాడి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి అనేక సేవలు, కైంకర్యాలు జరుగుతాయి. ఈ సేవల్లో స్వామివారి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షించేందుకు జ్యేష్టాభిషేకాలు నిర్వహించడం పరిపాటి. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం ఆలయంలోపల సంపంగిప్రాకారంలో ఉత్సవమూర్తులను వేంచేపుచేశారు. ఇక్కడ ఆలయ అర్చకులు, వేదపండితులు వేదోక్తంగా శ్రీసూక్తం, భూసూక్తం, పురుషసూక్తం,నీలాసూక్తం,నారాయణసూక్తాలను పఠిస్తూవేదపఠనాలతో బంగారుకవచాలను తొలగించి పాలు,పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలంతో పవిత్రంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. అనంతరం విశేషపూజాది కార్యక్రమాలు నిర్వహించారు. చివరగా ఉత్సవమూర్తులకు వజ్రకవచం ధరింపజేశారు. సాయంత్రం సహస్రదీపాలంకారసేవలోనూ శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి వజ్రకవచంలోనే వయ్యారంగా ఊయలలూగి ఆలయ మాఢవీధుల్లో ప్రదక్షణగా ఆలయంలోపలకు చేరుకున్నారు. గృహస్థభక్తులకు స్వామివారి ప్రసాదంగా చిన్నలడ్డూ బహుమానం అందజేశారు. ఈ తొలిరోజు కార్యక్రమాల్లో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, టిటిడి బోర్డుసభ్యుడు మారుతీప్రసాద్, ఆలయప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, కిరణ్‌దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒలోకనాథం,ఆలయ పేష్కార్ శ్రీహరి, ఆలయ అర్చకులు, గృహస్థ భక్తులు పాల్గొన్నారు.

## విపత్తులు ఎదుర్కొనేలా చర్యలు: జెఇఒ సదాభార్గవి

**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** విపత్తులు ఎదురైనపుడు వాటిని ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని టిటిడి జెఇఒ సదాభార్గవి అధికారులను ఆదేశించారు. విపత్తులు సంభవించినపుడు అనుసరించాల్సిన వ్యూహం, చర్యలు, ప్రకృతి విపత్తులు సంభవించే అవకాశాలున్న ప్రాంతాల ను గుర్తించాలని చెప్పారు.

# ప్రమాదాల నివారణకు ఆరు చెక్‌పాయింట్స్

### కాంక్రీట్ రీటైనింగ్ గోడల నిర్మాణం

### వాహనాల ఓవర్‌టేక్ నియంత్రణకు చర్యలు



**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** దేశంనలుమూలల నుండి తిరుమలకు వచ్చే యాత్రికులు గోవిందుని దర్శనానంతరం కూడా సురక్షితంగా తిరుపతికి దిగివెళ్లేలా ,ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. దీనిపై అవసరమైన చర్యలు తీసుకునేందుకు తిరుమల పోలీసు, విజిలెన్స్,రవాణా, ఆర్టీసి విభాగాలు ప్రణాళికలు రూపొందించుకోవాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆదేశించారు. మొదటిఘాట్‌లో తరచూ జరుగుతున్న ప్రమాదాల నివారణకు అనుసరించాల్సిన వ్యూహంపై శుక్రవారం టిటిడి ఇఒ ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి,వీరబ్రహ్మం,తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, టిటిడి సివిఎస్‌ఒ నరసింహకిశోర్, తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య,ట్రాఫిక్ డిఎస్‌పి కొండయ్యతో కలిసి సమీక్షించారు. మొదటిఘాట్‌లో తిరుమల నుంచి తిరుపతికి వాహనాలు దిగే సమయంలో 1వ మలుపు, 7వమైలు, లింకురోడ్డు, గరుడ ఆకారం, దివ్యారామం ప్రాంతాల్లో చెక్‌పాయింట్లు ఏర్పాటు, రెండో ఘాట్ తరహాలో కాంక్రీట్ రీటైనింగ్ గోడలు నిర్మాణం, ఘాట్‌రోడ్డులో వేగనియంత్రణ, వాహనాలు ఓవర్‌టేక్ తదితర వాటిపై చర్యలు తీసుకునేందుకు చూడాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగి క్షతగాత్రులైతే వారిని తిరుపతిలో స్విమ్స్,బర్డ్ ఆస్పత్రులకు తరలించేలా అంబులెన్స్‌లు, వైద్యులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# అవినీతి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

### రైల్వే అవినీతి నిర్మూలన ముఖ్య అధికారి అరవింద్ అల్లేడే..

**గుంతకల్లు రైల్వే, జూన్ 2 ప్రభాతవార్త:** సమాజంలో దృగ్విషయమైన అవినీతిని నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దక్షిణ మధ్య రైల్వేజోనల్ అవినీతి నిర్మూలన ముఖ్య అధికారి అరవింద్ అల్లేడే పేర్కొన్నారు. స్థానిక డిఆర్ఎం కారార్యలయంలో గురువారం అవినీతి అంశంపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసి సదస్సులో ఆయన మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంపై, సామాన్య ప్రజలపై, అవినీతి ప్రపంచ వ్యాప్తంగా విస్తృత ప్రభావాన్ని చూపుతూ అభివృద్ధి చెందుతున్న దేశాలకు పెను సవాలుగా మారిందన్నారు. అవినీతి వృశంఖల మవటానికి మూలకారణాలను గుర్తించి, అవినీతి నిర్మూలన చట్టానికి పక్కాగా అమలు చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సదస్సులో విజిలెన్స్ విభాగానికి చెందిన రైల్వేజోనల్ ఉన్నతాధికారులు, డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి, అదనపు ఎడిఆర్ఎంలు సూర్యనారాయణ, సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ ప్రభావతి గజలక్ష్మి, అక్కిరెడ్డి, ప్రశాంత్‌కుమార్, శ్రావణ్‌కుమార్, జయశంకర్ చౌహాన్, ప్రదీప్‌బాబు, సుదర్శన్‌రెడ్డి, గంగరాజు, పుష్పరాజ్ మంగాచార్యులు, శీతల్ బన్సల్, శివప్రసాద్ డివిజన్‌కు చెందిన ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్ణీత కార్యక్రమం ప్రకారం ఎస్‌డిజిఎం అరవింద్ అల్లేడే, డిఆర్ఎం వెంకట రమణారెడ్డి అదనపు డిఆర్ఎంలు, సంబంధిత అధికారులతో కలిసి స్థానిక రైల్వే స్టేషన్, గుత్తి డీజిల్ షెడ్‌లలో విస్తృత తనిఖీలు నిర్వహించారు.



అవినీతిపై రైల్వేలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న జోనల్ అవినీతి నిర్మూలన ముఖ్య అధికారి అరవింద్ అల్లేడే

# రవాణాశాఖలో రోస్టర్ కమ్ మెరిట్‌లో ప్రమోషన్స్ ఇవ్వాలి

### రాష్ట్ర రెవెన్యూను నష్టపరచిన అధికారులపై చర్యలు తీసుకోండి: దళిత సేనా సమతా సైనికదళ్ డిమాండ్

**విజయవాడ, జూన్ 2, ప్రభాతవార్త :** రవాణాశాఖలో రోస్టర్ కమ్ మెరిట్ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వాలని రాష్ట్ర రెవెన్యూకు నష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని దళిత జెఎసి నేత సమతా సైనిక దళ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బేతాళ సుదర్శనం డిమాండ్ చేశారు. శుక్రవారం గవర్నరుపేటలోని అంబేద్కర్ భవన్‌లో దళిత జెఎసి ఆధ్వర్యంలో రవాణాశాఖలోని అవకతవకలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖలో రోస్టర్ కమ్ మెరిట్ ప్రాతిపదికన కాకుండా ఉద్యోగులు ప్రమోషన్స్ కేవలం మెరిట్ ప్రాతిపదికన ఇస్తున్నారని మెరిట్‌కమ్ రోస్టర్ రిజిష్టర్ అనేది ఎస్సీ, ఎస్టీ, బిసి, పిహెచ్‌లకు కేటాయించిన రోస్టర్ ప్రకారం రిక్రూట్‌మెంట్లో మెరిట్ ర్యాంక్ డేట్ ఆఫ్ బర్త్ సహాయంతో తయారుచేయబడిన ప్రమోషన్ రిజిష్టర్ అని అన్నారు. ఏపి రాష్ట్ర మరియు సబార్డినేట్ సర్వీస్ రూల్స్1996లోని రూల్ 22 మరియు 22ఎ నిబంధనలు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన కులాలు, మహిళలు, శారీరక వికలాంగులు రోస్టర్ విధానం ప్రకారం చేయాలని, డిటిసి స్థాయి అధికారిని విజయవాడ హెడ్ ఆఫీసుకుపిలిపించి కొన్ని నెలలగా ఉద్యోగం ఇవ్వకుండా, అటెండర్ పనులు చేయిస్తూ మానసికంగావేదిస్తూ ఆనందం పొందే ఎస్సీ ఉద్యోగిని ఏ రూల్ లేనప్పటికి తనకు వ్యతిరేకంగా ఉన్నవారిని కక్షసాధింపు చర్యగా విజయవాడ నుండి అనంతపురం వేయడం జరిగింది. షెడ్యూలు కులాల ఉద్యోగికి మూడు ఇంక్రిమెంట్లు కట్ చేయడం, లాక్‌డౌన్‌లో సస్పెండ్ చేయడం, విజయవాడ నిడమానూరు టయోటా షోరూంలో లైఫ్ టాక్స్ కోట్ల కుంభకోణానికి బాధ్యతలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఎరుకల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మోహన్‌కుమార్ ధర్మ, ఎస్సీ, ఎస్టీ, బిసి ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ స్వరూప్‌దత్, బహుజన సంఘర్షణ సమితి నాయకులు చర్చిల్ తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న దళిత జెఎసి నేత సమతా సైనిక దళ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బేతాళ సుదర్శనం

# ఆదుకోవాలంటూ సిఎంను కలిసిన బాధితులు

### తక్షణమే సాయం అందించాలని కలెక్టర్‌కు ఆదేశం

### గంటల వ్యవధిలోనే చెక్కులు పంపిణీ చేసిన గుంటూరు జిల్లా కలెక్టర్

**గుంటూరు, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్ యంత్ర సేవా పథకం రెండో విడత ప్రారంభోత్సవానికి శుక్రవారం గుంటూరు సిటీకి విచ్చేసిన సిఎం జగన్ మోహన్‌రెడ్డిని ప్రాణాం తక జబ్బు సమస్యలతోకలిసి బాధితుల సమస్య లను తెలుసుకుని వారికి 24 గంటల్లోనే సహాయం అందించాలని జిల్లా కలెక్టర్‌ను సిఎం ఆదేశించారు. సిఎం జగన్ మోహన్‌రెడ్డి బాధితులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని విసి హాలులో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, జెసి. జి.రాజకుమారి, ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, డిఆర్వో కె.చంద్రశేఖరరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకటశివరామిరెడ్డి, జిడిసిసిబి ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులుతో కలసి అనారోగ్యంతో బాధపడుతున్న సయ్యద్ ఫరూఖ్ ఆలీ, షేక్ ఖాదర్ బాషాలకు తక్షణసాయం కింద ఒక్కొక్కరికి రూ.లక్ష చెక్కులను అందజేయటం జరిగింది.. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ యంత్రసేవా పథకం రెండో విడత ప్రారంభోత్సవానికి గుంటూరు నగరానికి విచ్చేసిన సిఎంకు అనారోగ్య సమస్యతోగుంటూరు నగరం శ్రీనివాసరావుపేటకు చెందిన 14 సంవత్సరాల వయస్సు ఉన్న సయ్యద్ ఫరూఖ్ ఆలీ, మరియు 15 సంవత్సరాల వయస్సు ఉన్న షేక్ ఖాదర్ బాష తల్లిదండ్రులు సిఎంను కలవటం జరిగిందన్నారు. సిఎం ఇరువురికి తక్షణసాయం కింద చెరో లక్ష అందించాల్సిందిగా జిల్లా యంత్రాంగాన్ని ఆదేశిం చటం జరిగిందన్నారు.. సయ్యద్ ఫరూఖ్ ఆలీ తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడని , థైరాయిడ్, లివర్ సమస్యలు కూడ ఉన్నాయని, ప్రభుత్వం నుంచి నెలనెలా తలసేమియా పెన్షన్ రూ.10 వేలు అందించటం జరుగుతుందన్నారు. మెరుగైన వైద్యం అందించేందుకు సిఎం కార్యాలయం స్పెషల్ సెక్రటరీ డాక్టర్ హరికృష్ణ బృందంచే వైద్యపరీక్షలు అందించి మెరుగైన వైద్య సేవలు అందిం చేందుకు ప్రభుత్వం కృషిచే స్తుం దని తెలిపారు. అలాగే గుంటూరు నగరం శ్రీనివాసరావుపేటకు చెందిన 15 ఏళ్ల వయసున్న షేక్ ఖాదర్ బాషా పుట్టుకతోనే మానసిక వికలాంగుడని, ఇతనికి వికలాంగుల పెన్షన్ నెలకు మూడువేలు అందించటం జరుగుతుందన్నారు. షేక్ ఖాదర్ బాషాకు మెడికల్ పెన్షన్ పొందటానికి అర్హత పరిశీలించి మెడికల్ పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామనానరు. అలాగే ప్రభుత్వ ఖర్చుతో పూర్తి వైద్యసాయం అందించటం జరుగుతుందన్నారు.



శుక్రవారం గుంటూరులో సిఎం జగన్‌ను కలిసిన బాధితులకు ఆర్థికసాయం కింద చెక్కులు అందించిన గుంటూరుజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి


# రోహిణి కార్తె విశ్వరూపం: వేకువ జాము నుంచే సెగలు

### తల్లడిల్లుతున్న జనం

**శ్రీకాళహస్తి,జూన్ 2 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రంలోని ప్రజలు ఎండలతో తల్లడిల్లుతున్నారు.రోహిని కార్తె తన విశ్వరూపాన్ని చూపుతుంది. రోహిణిలో రోళ్లు పగులుతాయనే నానుడి ఎందుకు వచ్చిందో ప్రస్తుతం భానుడు చూపుతున్న ప్రతాపాన్ని బట్టి తెలుస్తుంది.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఎండలు భయభ్రాంతుల్ని చేస్తున్నాయి. సూర్యోదయంకన్నా ముందు నుంచే ఎండ వేడిమి సెగలు ప్రారంభమౌతున్నాయి. మరీ మధ్యాహ్నం వేళల్లో ఎసిలు కూడా సరిపోవటం లేదంటే పరిస్థితి అర్థమౌతుంది.

**వాతావరణంలో మార్పు :** ఎండా కాలం. సాధారణంగా ఈ ప్రాంతాల్లో ఎండలు అధికంగా ఉన్నా చుట్టుపక్కల అడవులు. చల్లగా ఉంటుంది. గత కొన్నేళ్ళుగా వర్షాభావంతో నీటి మట్టాలు తగ్గాయి. పచ్చటి పొలాలు కనుమరుగయ్యాయి. అడువులు ఎండి పోయాయి. దీనికి తోడు రహదారులు మన నాగరికతకు నిదర్శనాలంటూ వాడవాడల్లో సిమెంటు రోడ్లు నిర్మించారు. దాంతో చినుకు పడితే పడిన నీరంతా నదుల పాలు,సముద్రం పాలౌతున్నాయి. ఎండలను తట్టుకునే పరిస్థితి లేక ముసలి ముతక ఆకాల మృత్యువు పాలౌతున్నారు. ఆసుపత్రులు నిండా జనం సెలైన్లు పెట్టించుకుంటున్నారు.

**రోజు రోజుకు పెరుగుతున్న ఎండలు:** ఏరోజు కా రోజూ ఎండలు తగ్గుతాయనే ఆశలు తప్ప రోహిణి కార్తె దడ పుట్టిస్తుంది. గతంలో రోహిణి కార్తెలో రోళ్ళు పగులుతాయనేనానుడి ఉంది.ఈ నేపథ్యంలో ఎండలు దడపుట్టిస్తున్నాయి. కానీ ఉదయం ఆకాశం మేఘావృతమైనా మధ్యాహ్ననానికి ఎండ 43-44దాటిన డిగ్రీల సెల్సియస్‌గా నమోదౌతుంది. ఇక రోడ్ల మీద నడక దుర్లభంగా మారింది.సెగల కారణంగా మధ్యాహ్నం 1 గంటల నుంచి జనం కనబడటం లేదు. ముఖ్యంగా మధ్యాహ్నం వేళల్లో రోడ్ల మీద నడిచే వారు ఇంటికెళ్ళగానే పడి పోతు న్నారు. గతంలో భూగర్భ జలాలు బాగున్న పుడు ఎండలున్నా చల్లటి గాలులతో ఉపశమ నం పొందుతున్నారు. కానీ నేడు పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. శివయ్యకే ధారా పాత్ర'ను ఏర్పాటు చేస్తున్నారంటే పరిస్థితి ఏమిటన్నది అర్థమౌతుంది.



శివయ్యకు ధారా పాత్ర ఏర్పాటు చేసిన దృశ్యం

**రోహిణి ప్రతాపం:** సాధారణంగా ఎండాకాలం లోనికార్తెల్లో రోహిణి' ప్రమాదకరమైనదనే వాదన ఉంది.పూర్వం రోహిణిలో రోళ్ళు పగు లుతాయనే నానుడిఉంది.అయితే ఈ ఏడాది రోహిణి ప్రతాపంచూపుతుంది.ఎండలు దడపు ట్టిస్తున్నాయి.ఎప్పుడు ఏంజరుగుతుందో తెలి యని స్థితిచోటుచేసుకుంది.బాబోయ్‌ఎండలు ఎప్పుడూ చూడలేదంటూవృద్ధులు వాపోతున్నారు.

## డబ్బు కోసం అత్తమామలపై దాడి

### మామ మృతి, ఆస్పత్రిపాలైన అత్త

**రాజమహేంద్రవరం బ్యూరో, జూన్ 2,ప్రభాతవార్త:** కొవ్వూరు మండలం పసివేదల గ్రామంలో అత్త, మామలపై అల్లుడు దాడి చేసిన సంఘటన జరి గింది. మంగళవారం ఉదయం జరిగిన సంఘటనకు సంబంధించిన వివరా లను పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. దొమ్మేరుకు చెందిన నందిగం గోపి అనే వ్యక్తి భార్యతో పాటు అత్తింటిలోనే గత కొంత కాలంగా మకాం ఉంటున్నాడు. పొలం విక్రయించిన సొమ్ము విషయంలో అత్తమా మలతో తగువుకు దిగి చిన్న గ్యాస్ సిలిండర్‌తో అత్తమామలపై అల్లుడు దాడి చేశారు. దీంతో బలమైన గాయం అయి మామ రాయంకుల శ్రీరామ కృష్ణ (63) సంవత్సరాలు అక్కడికక్కడే మృతిచెందారు. అత్త బేబికి గాయా లు కాగా ఆస్పత్రికి తరలించారు. కొవ్వూరు రూరల్ ఎస్సై జి. సతీష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు

### రాష్ట్రమంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్



**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కరుణా కటాక్షాలతో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాలవారికి అందుతున్నాయని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ ,వెనుకబడినతరగతుల శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు. నాలుగేళ్ళలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ పాలన పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. చేసిన మంచిపనులే మళ్ళీ వైసిపిని గెలిపిస్తాయని తెలిపారు. శుక్రవారం వేకువ జామున కుటుంబసభ్యులతో కలసి తిరుమలేశుని ఆలయంలోనికి చేరుకున్నారు. వేకువజామున గోవిందుని అభిషేకసేవలో పాల్గొన్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతికల్పన డిప్యూటీ ఇఒపి.హరీంద్రనాథ్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వెంట తిరుపతిజిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ అధికారి బాలకొండయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

## ప్రజలు ఆనందంగా ఉండాలి

### వెంకన్న అభిషేకసేవలో రాష్ట్ర సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి



**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేం కటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలలో ప్రజలకు అన్ని విధాలా మంచి జరిగేలా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సంతోషంగా జీవించాలని ప్రార్థించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి శుక్రవారం వేకువజామున తిరుమల ఆలయం వద్దకు చేరుకు న్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు సాంప్రదాయంగా స్వాగతం పలికారు. వేకువజామున శ్రీవేంకటేశ్వరస్వామి అభిషేకసేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.టిటిడి ఇఒ ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,వసతికల్పన డిప్యూటీఇఒ పి.హరీంద్రనాథ్ తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న దర్శనంతో ఆనందం

### సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టీస్ రామసుబ్రమణియన్



**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేసు కుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని,స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని వేడుకున్నట్లు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టీస్ వి.రామసుబ్రమణియన్ తెలిపారు. కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం ఉదయం ఆలయం వద్దకు చేరు కున్నారు. వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికి విఐపి బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారిదర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, రిసెప్షన్ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్,ఓఎస్‌డి రామకృష్ణ న్యాయమూర్తి వెంట ఉన్నారు.



## భక్తుల భద్రతకోసం అలిపిరిలో వాహనాల కండిషన్ తనిఖీలు

**తిరుమల,జూన్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశం నలుమూలల నుండి వచ్చే భక్తులు వాహనాలు తిరుమల ఘాట్‌లో ప్రమాదాలకు గురవుతుండటంతో ఇకనుండి అలిపిరి తనిఖీ కేంద్రంలో వాహనాల సామర్థ్యం పరీక్షించిన తరువాత అనుమతించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల పిట్‌నెస్ తనిఖీ చేసే అధునాతన పరికరాలను అమర్చేందుకు సిద్ధమయ్యారు. భక్తుల భద్రత దృష్ట్యా టిటిడి అనేక చర్యలు తీసుకుంటుంది. ఇందులో తిరుమలకు వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసేలా అధునాతన యంత్ర పరికరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే అలిపిరి తనిఖీ కేంద్రంలో వాహనాల తనిఖీ ఆలస్యం కావడం, యాత్రికులు ఇబ్బందులు పడటం జరుగుతోంది. తనిఖీ కేంద్రంలో విజిలెన్స్,ఎస్‌పిఎఫ్ క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నా వాహనాలు డ్రైవర్ల అనుభవంలేక ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇకపై ప్రమాదాలుజరగకుండా వాహనాల కండిషన్ కూడా తనిఖీ చేసేలా చూస్తున్నామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు.



## మొదటిఘాట్‌లో రైలింగ్‌ను ఢీకొన్న కారు

**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలస్వామి దర్శనానంతరం తిరుమల నుంచి తిరుపతికి కారులో దిగుతున్న తెలంగాణాప్రాంత భక్తుల వాహనం శుక్రవారం మధ్యాహ్నం చివరిమలుపువద్ద అదుపుతప్పి రైలింగ్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారుముందు భాగం ధ్వంసమైంది, ఎయిర్‌బ్యాగ్స్ తెరచుకోవడంతో కారులో ఉన్న నలుగురు భక్తులు ప్రమాదం లేకుండా బయటపడ్డారు. డ్రైవర్ కారును నడపడంలో అదుపుతప్పడంతోనే చిన్నపాటి ప్రమాదం జరిగింది. తెలంగాణ భక్తులు కారును తిరుపతికి తరలించారు. తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## నర్సాపూర్-యశ్వంతపూర్ మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జూన్ 2 ప్రభాతవార్త:** .ప్రస్తుత వేసవి సీజన్ ముగుస్తున్న తరుణంలో రిటర్న్ జర్నీ చేసే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మ ధ్య రైల్వే, నర్సా పూర్-యశ్వంతపూర్-నర్సా పూర్‌ల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నర్సా పూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07687 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనె 04న ఆదివారం మధ్యాహ్నం 3:10 గంటలకు నర్సా పూర్ నుంచి బయల్దేరి, సోమవారం ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07688 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 05న, సోమవారం మధ్యాహ్నం 3:50గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి మంగళవారం ఉదయం 8:30 గంటలకు నర్సా పూర్ చేరుకుంటుంది. ఈ రైలు మార్గ మధ్యంలో.. పాలకొల్లు,భీమవరం టౌన్,ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నర్స రావుపేట, దొనకొండ, మార్కాపురం,గిద్దలూరు,నంద్యాల, డోన్, అనంతపురం, ధర్మవరం, పెనుకొండ, హిందూపురం, యలహంక, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# రాష్ట్రంలో ఫ్యాక్షనిస్టు పాలన సాగిస్తున్న జగన్

## నిరుపేదలను అన్ని రకాలుగా ఆదుకుంటాం

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలో బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం

## వివిధ రంగాల మేధావుల ముఖాముఖిలో లోకేష్

**ప్రొద్దుటూరు, జూన్ 2 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఫ్యాక్షనిస్టు పాలన కొనసాగిస్తున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. యువగలం పాదయాత్ర నేపథ్యంలో ప్రొద్దుటూరులో వివిధ రంగాల మేధావులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లేవవెత్తిన సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేసి సైబర్ గ్రిడ్డును బలోపేతం చేస్తామన్నారు. అడ్వకేట్ గుమస్తాలలో నిరుపేదలున్నారని వారి కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. దీనికి సంబంధించి ఇప్పటికే టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు మహిళా శక్తి అనే పథకాన్ని ప్రకటించిన సంగతి గుర్తు చేశారు. అందులో భాగంగా 19 ఏళ్ల నుండి 59 ఏళ్ల వయసు గల మహిళలకు ప్రతి నెల రూ.1500లు ఆర్థిక సహాయం. దీపం పథకం ద్వారా ప్రతి సంవత్సరం మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయడం తల్లికి వందనం ద్వారా కుటుంబంలోని ప్రతి బిడ్డకు రూ.15వేలు ఆర్థిక సహాయం, అలాగే ఆర్టీసీ బస్సులో జిల్లా పరిధిలో ఉచిత ప్రయాణం ఇలాంటి పథకాల ద్వారా నిరుపేద కుటుంబాలకు ఊరట కల్పించాలని తెలుగుదేశం పార్టీ లక్ష్యమన్నారు. పేదవారిని గుర్తించి స్వయం ఉపాధి ద్వారా ఐదు సంవత్సరాలలో రెట్టింపు ఆదాయం పెంచే దిశగా టిడిపి బాధ్యత తీసుకుంటుందన్నారు. ఈ సంక్షేమ పథకాలన్ని ఎలా అమలు చేస్తారన్న వైసిపి నాయకుల వ్యాఖ్యలకు ఆయన సమాధానం ఇస్తూ జగన్ అప్పుల అప్పారావు అయితే చంద్రన్న సంపద సృష్టికర్త అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టుబడుల ద్వారా ప్రతి ఒక్కరికి చేతినిండా పని కల్పించడమే చంద్రబాబు లక్ష్యమన్నారు. టిడిపి అధికారం చేపట్టిన వెంటనే ఆర్థిక పరిస్థితులు మెరుగుపరిచేందుకు కృషి చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, ఆగడాలను ప్రశ్నిస్తున్న మీకు కూడా అవమానాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే టిడిపి అధికారంలోకి రాగానే ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం తరహాలో బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గత చంద్రబాబు పాలనకు నేటి జగన్ పాలన పరిస్థితులు ఎలా ఉన్నాయో గమనించాలని కోరారు. అన్ని రంగాల ప్రజలు వైసిపి ప్రభుత్వానికి బాధితులుగా మిగిలారన్నారు. అలాగే రాష్ట్రంలో పెంచిన కరెంటు చార్జీలు గ్యాస్ ధరలు ఆర్టీసి చార్జీలు అనేక రకాల పన్నుల వల్ల ప్రజలకు మోయలేని భారాన్ని జగన్ ప్రభుత్వం మోపుతోందని విమర్శించారు. ప్రముఖ వ్యాపార సంస్థలు ఇతర రాష్ట్రాలతో పోటీపడే పరిస్థితి నేడు లేదన్నారు. లారీలకు గ్రీన్ టాక్స్ పేరుతో ప్రక్క రాష్ట్రాలలో వందల రూపాయలతో పన్నులు వసూలు చేస్తే మన రాష్ట్రంలో వేలల్లో వసూలు చేయడం బాధాకరమన్నారు. 30 శాతం రోడ్ టాక్స్ పెంచబోతున్నట్లు తెలిపారు. గత చంద్రబాబు పాలనలో 40వేల పరిశ్రమలతో 6 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. కడప జిల్లాలో సిమెంట్ ఫ్యాక్టరీలు తెచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ప్రత్యేకంగా యువతపై పవిత్రమైన బాధ్యత ఉందన్నారు. అన్ని రంగాలలో రాష్ట్రం అగ్రభాగన నిలపాలంటే చంద్రబాబుకే సాధ్యమన్నారు. యువతలో చైతన్యం తెచ్చేందుకు 114 రోజులుగా ఇంటి ముఖం చూడక పాదయాత్ర కొనసాగిస్తున్నానని పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధిపై ఎమ్మెల్యేలను, ఎంపీలలను నిలదీస్తూ సోషల్ మీడియాలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని యువతకు పిలుపునిచ్చారు. 23 మంది ఎంపిలను ఇచ్చినా ప్రత్యేక హోదా హామీ తుంగలో తొక్కిన వైనాన్ని గుర్తు చేశారు. ఒక్క పరిశ్రమ అయినా తీసుకు రాగలిగారా కోడిగుడ్డు మంత్రి అని ఏద్దేవా చేశారు. ప్రక్క రాష్ట్రాల్లో పరిశ్రమలు పెట్టుబడులు వెల్లువెత్తుతుంటే మన రాష్ట్రంలో దానికి భిన్నంగా దాడులు ఆరాచక పాలన కొనసాగుతుందన్నారు. పొరపాటున 2024లో తిరిగి జగన్ ముఖ్యమంత్రిగా వస్తే భవిష్యత్తులో రాష్ట్రాన్ని కాపాడే వాడే లేరన్నారు. ప్రత్యేకంగా శాంతియుతంగా ఉండాల్సిన ప్రొద్దుటూరు పట్టణం నేటి పరిస్థితులు గమనించాలని విజ్ఞప్తి చేశారు. తాను చేస్తున్న యువగలం పాదయాత్రకు అడ్డంకులు సృష్టించే దిశగా స్థానిక ఎమ్మెల్యే చంద్రన్నను కించపరిచే విధంగా బ్యానర్లు ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇక్కడి పరిస్థితులను ప్రజలను గమనించాలని ఆయన కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రొద్దుటూరులో పసుపు జెండా ఎగరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. జనాభా ప్రాతిపదిన ప్రొద్దుటూరులో బీసీలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలని బిసి ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజేయులు కోరారు. స్వర్గీయ ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీతోనే నడుస్తున్నామని కాని బిసిలకు తగిన ఒత అవకాశాలు ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు.

దీనిపై స్పందించిన లోకేష్ బిసిలపై చిత్తశుద్ధి టిడిపికి ఉందని ప్రొద్దుటూరు పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే బిసి నేత నందం సుబ్బయ్యను హత్య చేస్తే నాడు బిసి సంఘాలు మాట్లాడకపోవడాన్ని ఆయన తప్పు పట్టారు. ఆ కుటుంబాన్ని ఆదుకొని ఇద్దరు పిల్లల చదువుల బాధ్యత టిడిపి తీసుకుందని గుర్తు చేశారు. కాని నాడు నేడు తెలుగుదేశం పార్టీలో బిసిలకు పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. అయినా ఉమ్మడి కడప జిల్లాలో చట్ట సభలలో ప్రత్యేక్షంగానూ పరోక్షంగానూ భాగస్వామ్యం కల్పించేందుకు తాను బాధ్యత తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, టిడిపి ఇన్‌చార్జి జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఇ.వి. సుధాకర్ రెడ్డి, వివిధ రంగాల మేధావులు, ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపిది మాయాఫెస్టో, మోసఫెస్టో : ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ రాబోయే ఎన్నికల కోసం ముందుగా ప్రకటించినది మేనిఫెస్టో కాదని అది మోసఫెస్టో, మాయాఫెస్టో అని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ఘాటుగా స్పందించారు. రుణమాఫీ సంగతి దేవుడెరుగు డ్వాక్రా రుణాల వడ్డీ మాఫీలే ఎగ్గొట్టి, కాల్ మనీ గ్యాంగ్స్‌తో వేధించిన వాళ్ళు, 18 ఏళ్ళు దాటిన మహిళలందరికీ 15 వందల ఇస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. సోషల్ మీడియా వేదికగా శుక్రవారం పలు అంశాలపై ఆయన తనదైన శైలిలో స్పందించారు. వైద్య విద్యలో నూతన అధ్యాయం రాష్ట్ర వైద్య విద్యారంగంలో నూతన అధ్యాయం ప్రారంభమైందని, ఈ ఏడాది ఏకంగా 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభం కానున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. ఈమేరకు మచిలీపట్నం, ఏలూరు, నంద్యాల, రాజమండ్రి, విజయనగరం మెడికల్ కాలేజీలకు ఎంసీఐ అనుమతి లభించిందని చెప్పారు. కొత్త మెడికల్ కాలేజీలు ప్రారంభంతో రాష్ట్రంలో ఒకేసారి 750 మెడికల్ సీట్లు పెరగనున్నట్లు తెలిపారు. అలేగే రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తూ రాష్ట్రంలో వైద్యరంగం అభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 16 వేల కోట్లు పైగా ఖర్చు చేసిందని విజయసాయిరెడ్డి తెలిపారు. వైఎస్సార్ యంత్రసేవా పథకంతో రైతులకు మరింత ప్రోత్సాహంవైఎస్సార్ యంత్రసేవా పథకం కింద రూ. 361.29 కోట్ల విలువ గల 2562 ట్రాక్టర్లు, 100 కంబైన్ హార్వెస్టర్లు అందించడంతో రైతులకు మరింత ప్రోత్సాహం లభించిందని అన్నారు. ఈమేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శుక్రవారం గుంటూరులో జెండా ఊపి ప్రారంభించారని అన్నారు. అలాగే రూ.125.48 కోట్ల సబ్సిడీని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

## ప్రతి ఒక్కరికీ వినోదాన్ని స్ఫూర్తినిచ్చే మంచి సినిమా ఐక్యూ

### - మాజీ మంత్రి డా.పల్లె రఘునాథరెడ్డి

**అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త బ్యూరో** ఐక్యూ సినిమా ప్రతి ఒక్కరిని ఆకట్టుకునేలా యువతకు స్ఫూర్తినిచ్చేలా మహిళలను మైమరిపించేలా చూడచక్కని సినిమా అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి అన్నారు. ఐక్యూ సినిమా విడుదలైన సందర్భంగా శుక్రవారం అనంతపురం నగరంలోని శాంతి థియేటర్‌లో ఐక్యూ సినిమాను తిలకించిన అనంతరం థియేటర్ ఆవరణంలో ఐక్యూ సినిమా యూనిట్ చిత్ర నిర్మాత కాయగూరల లక్ష్మిపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కలెక్టర్ పాత్ర పోషించిన మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. అనంతపురం జిల్లాలో ఐక్యూ సినిమాను చిత్రీకరించడం ఎంతో గర్వకారణమన్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో యువతీ యువకులకు స్ఫూర్తినిచ్చే విధంగా కథ సారాంశం ఉందన్నారు. అదే విధంగా మహిళలకు అన్ని వర్గాల వారికి మెప్పించే విధంగా సన్నివేశాలు సమాజానికి ఉపయోగపడే విధంగా సినిమాను చిత్రీకరించిన ఐక్యూ సినిమా బృందాన్ని నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సినిమాలో తనకు కలెక్టర్ పాత్ర ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఈ సినిమా లాగానే భవిష్యత్తులో మరికొన్ని సినిమాలు చేసేందుకు తనకు ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ.. అనంతపురంజిల్లాలో ఐక్యూ సినిమా మొత్తం చిత్రీకరణచేయడం ఎంతో సాహసంతో కూడిన విషయమన్నారు. అనంత జిల్లాలో అద్భుతమైన ప్రాంతాలు ఉన్నాయని సినిమా రంగానికి ఈ జిల్లా ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఇక భవిష్యత్‌లో మరెన్నో సినిమాలు ఈ జిల్లాలో చిత్రీకరణ జరగాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐక్యూ సినిమా ఎంతో బాగుందని చాలా ప్రాతాల నుంచి విజయవంతమైనట్టు ప్రేక్షకుల నుంచి తనకు ఫోన్ వచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఈ చిత్ర నిర్మాత లక్ష్మిపతి, దర్శకుడు ఘట్కచలం, హీరో సాయిచరణ్, హీరోయిన్ పల్లవి, టిడిపి నాయకులు రాయల్ మురళీ, కృష్ణకుమార్, డాక్టర్ హరిప్రసాద్, మణికంఠ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతరామన్ కమిషన్ నివేదిక నేటికీ మార్గదర్శకం:కేసన



సమావేశంలో మాట్లాడుతున్న కేసన శంకరరావు తదితరులు

**గుంటూరు, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ స్థాయిలో బిసిలను గుర్తించటానికి మొదటి కమిషన్ చైర్మన్‌గా 1953లో కాకా కాలేల్కర్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించగా, తన నివేదికలో బిసి కులాల జాబితాను ఆయా రాష్ట్రాల్లో రూపొందించుకోవాలని సూచించిందని ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు గుర్తుచేశారు..శుక్రవారం ఇక్కడి సంఘం కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా 1955 నుంచి అమల్లోకి రావాల్సిన బిసి రిజర్వేషన్లు అనేక సుడిగుండాల ద్వారా చరిత్ర సాగిందన్నారు. ఎక్కడికక్కడ ఆయా రాష్ట్రాల బిసిలను గుర్తించటానికి అనేక కమిషన్లు వేయటం జరిగిందన్నారు.. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో ఆర్టికల్ 340 అనుసరించి మొదటి కమిషన్ చైర్మన్‌గా రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి మనోహర్ పర్సదను 1968 ఏప్రిల్ 12న నియమించిందన్నారు. ఆ కమిషన్ వ్యక్తిగత కారణంతో 1969 అక్టోబర్‌లో రాజీనామా చేయగా, 1969 అక్టోబర్‌లో బిసి కమిషన్‌కు రిటైర్డ్ ఐఎఎస్ అధికారి కెఎస్ అనంతరామన్‌ను చైర్మన్‌గా నియమింపబడ్డారన్నారు. ఆ కమిషన్ 1970 జూన్‌లో తన నివేదికను అందజేసిందని అన్నారు. మొదటి బిసి కమిషన్ అనంతరామన్ కమిషన్ 92 కులాలు బిసిలుగా గుర్తించి జాబితాను ఎ,బి,సి,డిలుగా వర్గీకరించి తమిళనాడు, కర్ణాటక, బిసి కమిషన్లకు విధివిధానాలు, సిఫార్సులు దేశవ్యాప్తంగా స్ఫూర్తినిచ్చాయన్నారు. జస్టిస్ రోహిణి కమిషన్ దాకా అనంతరామన్‌కమిషన్ సిఫారసులను పరిగణలోకి తీసుకోవటం విదితమే నని అన్నారు. విద్య, ఉద్యోగ రంగాల్లో 30శాతం రిజర్వేషన్లు కల్పించాలని సిఫారసు చేయగా, 25శాతం మాత్రమే కుదించి ఎపి ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేసిందన్నారు. ఈ కమిషన్ సిఫారుసులు బిసిల అభివృద్ధికి బాసటగా నిలవటంలో ఒక మైలురాయి అన్నారు. అనంతరామన్‌కమిషన్ జాబితాలో చరణ్ కులాలవారు తమకు ఏ రిజర్వేషన్లు అందటం లేదని, బాధపడుతూ, విజ్ఞాపనలు చేయటం రిజర్వేషన్ శాతం పెంచటం వంటి డిమాండ్లు ముందుకు రావటంతో మురళీధరరావు అధ్యక్షునిగా ఏకసభ్య కమిసన్ నియమించటం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్రప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా అశోక్, రాష్ట్రయువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, రాష్ట్ర బిసి నాయకుడు ముప్పాన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రకు జన నీరాజనం గజమాలలతో స్వాగతం

**చాపాడు, జూన్ 2 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పాదయాత్ర 114వ రోజు ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి మైదుకూరు నియోజకవర్గంకు చేరుకుంది. ఈ సందర్భంగా మైదుకూరు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో పాదయాత్రకు జననీరాజనం పలికారు. బొజ్జవారి పల్లి దగ్గర గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండలంలోని ఖాదరపల్లి గ్రామంతో పాటు పల్లవోలు చాపాడు, చియ్యపాడు క్రాస్ వద్ద ప్రజలు వినతుతో పాటు నీరాజనం పలికారు. అనంతరం కేతవరం, భద్రపల్లె గ్రామాల వద్ద పెద్ద ఎత్తున నారా లోకేష్‌తో సెల్ఫీలు తీసుకునేందుకు ఎగబడ్డారు. పాదయాత్రలో భాగంగా రాజంపేట టిడిపి ఇన్‌చార్జి బత్యాల చంగల్ రాయులు, జిల్లా ముఖ్య నేతలు ఆర్. రమేష్ కుమార్ రెడ్డి, జమ్మలమడుగు టిడిపి ఇన్‌చార్జి భూపేష్ రెడ్డి, పుత్తా నరసింహారెడ్డి కుమారుడు కృష్ణ చైతన్య రెడ్డి పలువురు పాదయాత్రకు సంఘీభావం తెలిపి ఆయన వెంట నడిచారు.



విలేకర్లతో మాట్లాడుతున్న సిపిఐ నేత కె.రామకృష్ణ

## దేశంలో వైఎస్ జగన్‌ను మించిన పెత్తందారీ ఇంకొకరు లేరు

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త బ్యూరో** భారతదేశంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మించిన పెత్తందారీ ఇంకొకరు లేరని రాష్ట్రంలో ఆయన చేస్తున్నది వర్గపోరాటం కాదని కుల పోరాటమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం సంజీవరెడ్డి భవన్‌లో శుక్రవారం మీడియాతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతుల గురించి మాత్రమే కాకుండా తను పేదవారికి ప్రతనిధినని పెత్తందార్లతో పోరాడుతానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న 29 రాష్ట్రాల ముఖ్యమంత్రుల్లో అత్యంత ధనిక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎన్నికల సమయంలో తాను ఎలక్షన్ కమిషన్‌కు ఇచ్చిన ఆస్తుల వివరాలే ఇందుకు నిదర్శనమన్నారు. జగన్ చేస్తున్నది క్లాస్ వార్ కాదని క్యాస్ట్ వార్ అని ఎద్దేవా చేశారు. కేవలం కమ్మ కులానికి టార్గెట్ చేస్తూ ఇతర కులాలను రెచ్చగొట్టి సీఎం జగన్ కుల పోరాటం చేస్తున్నాడని ఉద్ఘాటించారు. అమరావతిరాజధాని అంశంలో కులాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంతటి దౌర్భాగయ స్థితికి పాల్పడుతున్నాడని జగన్‌పై విరుచుకు పడ్డారు. ఈ నాడు, మార్గదర్శి సంస్థలపై ఆర్థిక లావాదేవీలపట్ల ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు లేదని అయతే వైఎస్ జగన్ ఉద్దేశ్య పూర్వకంగానే పోలీసుల ద్వారా వాళ్లను బెదిరిస్తున్నాడని ఏకరువు పెట్టారు. అంతేకాకుండా సీఎం జగన్ తనకు దినపత్రిక, టివి మీడియా సంస్థ లేదని పచ్చి అబద్దాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ మీడియా సంస్థ ఏదో జనానికి తెలుసునని వారు అమాయకులు కాదన్నారు. ప్రజలకు ఏమి తెలియదని తాను ఏమి చెప్పినా వారు నమ్ముతారని సీఎం జగన్ అనుకోవడం తన మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు.

సీఎం జగన్ ముందస్తు ఎన్నికలకు వెళ్లేందుకు క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోబుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయని అదే జరిగితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్ పీడ ముందుగానే విరుగడ అవుతుందని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్,

జిల్లా కార్యదర్శిజాఫర్, సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్యారిస్ నగరం రోడ్ల కంటే విజయవాడ రోడ్లే బాగున్నాయి

### మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 2,ప్రభాతవార్త** ప్యారిస్ నగరం లోని రోడ్లతో పోల్చుకుంటే విజయవాడ నగరం లోని రోడ్లే బాగున్నాయని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. గత నెల 25 నుండి 28 వరకు యునైటెట్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రాం ఫ్రాన్స్ లోని పారిస్ నగరంలో జరిగిందని, నగరాల్లో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి అంతర్జాతీయ ఫోరం కాన్ఫరెన్స్ మీద ప్రెస్‌మీట్ నిర్వహించారని,హౌసింగ్ పట్టణ వ్యవహారాల శాఖ,భారత ప్రభుత్వ సన్నిహిత సహకారంతో ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్వహించడం,నగరాల్లో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే ప్రక్రియ దేశ వ్యాప్తంగా బలోపేతం చేయడమే ఈ ఫోరం యొక్క ప్రధాన లక్ష్యమని ఆ సదస్సుకు తాను హాజరయ్యానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం విజయవాడ,మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కాన్ఫరెన్స్‌కు దేశం నుండి మూడు నగరాలు ప్రాతినిధ్యం వహించాయని, అందులో విజయవాడ నగరం కూడ ఒకటని, ప్లాస్టిక్ నివారణపై సమావేశంలో చర్చ జరిగిందన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ తరపున మున్సిపల్ కమీషనర్‌గా తాను సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ విధానాన్ని వివరించడం జరిగిందన్నారు. విజయవాడ నగరంలో కాలుష్యాన్ని అరికట్టేందుకు విజయవాడ నగరపాలక సంస్థ సుస్థిరమైన,సమ్మిళిత విధానంపై దృష్టి సారించిందని, అందుకరసరమైన చర్యలు ఇప్పటికే తీసుకోవడం జరిగిందని, అందుకు గాను విజయవాడ నగరం చుట్టుపక్కల ప్రాంతాల్లో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించడంలో,నియంత్రించడంలో ప్రజలకవసరమైన అవగాహన కల్పించి వారిని చైతన్యవంతులను చేయడం జరుగుతుందని తాను వివరించానన్నారు. నగరాలు,రాష్ట్రాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లికంగ్,పునర్వినియోగాన్ని పర్యవేక్షించడం,వ్యర్థాల నిర్వహణ కోసం జాతీయ స్థాయి మార్గ దర్శకాలను అనుసరించడానికి గాను జాతీయ డిజిటల్ ప్లాట్‌ఫాంరంను ఏర్పాటు చేయాలని ఫోరంలో ప్రతిపాదించడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ రీ-సైక్లింగ్ చేయడం ద్వారి ప్లాస్టిక్ వాడకం చాలా వరకు తగ్గుతుందని, ఈపీఆర్ విధానం ద్వారా ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టవచ్చన్నారు. ఇందుకోసం నేషనల్ లెవల్ పోర్టల్ ఉండాలని, కాన్ఫరెన్స్ ద్వారా పంచుకున్న ఆలోచనలను నగరంలో అమలు చేస్తామన్నారు. ప్యారిస్‌లో అర్బన్ డెవలప్‌మెంట్‌ను పరిశీలించానని, ఫుట్‌పాత్స్,జీబ్రా క్రాసింగ్స్ వంటివి చాలా బాగున్నాయన్నారు. విజయవాడలో తడి,పొడి చెత్త రీసైక్లింగ్ విధానాన్ని మెచ్చుకున్నారని,ప్యారిస్ నగరం లోని రోడ్లతో పోల్చుకుంటే విజయవాడ నగరంలోని రోడ్లే బాగున్నాయని,శానిటేషన్ కూడ నగరంలోనే బాగుందన్నారు. ప్రజలు కూడ విజయవాడ నగర పాలక సంస్థకు సహకరించాలని, చెత్తను బయట పడేయకుండా శానిటరీ సిబ్బందికి ఇవ్వాలని పేర్కొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## కారులో ఇరుక్కున్న మహిళ, కాపాడిన ధర్మకర్తల మండలి చైర్మన్

### - అద్దాలు పగుల గొట్టిన భక్తులు

**శ్రీకాళహస్తి,జూన్ 2 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంలో వెలసిన భోళాశంకరుడు వాయులింగేశ్వరుని దర్శనానికి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు.ఈ నేపథ్యంలో అన్నమయ్యజిల్లా రాయచోటి నుంచి ఓ కుటుంబం కారులో శివయ్య దర్శనానికి వచ్చారు. అయితే మతి స్థిమితం సరిగ్గా లేని ఓ మహిళను ఆ కుటుంబం కారులో కూర్చొబెట్టి డోర్ లాక్ చేసి దర్శనానికి వెళ్ళారు. అయితే శుక్రవారం ఆలయంలో రద్దీ అధికంగా ఉంది.కాబట్టి దర్శనం ఆలస్యమైనట్లు ఉంది.తమ కారును సన్నిధివీధిలోని జలవినాయక ఆలయానికి సమీపంలోని కార్‌పార్కింగ్‌లో పార్క్ చేసి వెళ్ళారు. బంధువులు ఓ మహిళను తమ కారులో కూర్చొబెట్టి దర్శనానికి వెళ్లారు. రావటానికి ఆలస్యం కావటంతో ఆమె ఊపిరి ఆడక తల్లడిల్లింది. కారులోంచి



అరుపులు కేకలు. కారు తలుపు అద్దాలకు కాళ్ల అన్నింది. ఈ సంఘటన చూసిన అక్కడ భక్తులకు ముచ్చెమటలు పట్టాయి.లోపల ఉన్న మహిళ సొమ్ముసిల్లుతుంటే బయటవారు భయభ్రాంతులయ్యారు. శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్మిస్తున్న మరుగుదొడ్ల పనులను పరిశీలిస్తున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సమీపంలోని కార్‌పార్కింగ్ వద్ద జనం గుమి గూడటంతో స్పందించి ఏం జరుగుతుందో అని చూడటానికి వెళ్ళారు.అక్కడ పరిస్తితిని గమనించిన ఆయన కారులోపల మనిషి ప్రాణం కొట్టుమిట్టాడుతుందని గుర్తించి అక్కడ ఉన్న యువకులను కారు తలుపు అద్దాలు పగుల గొట్టమని సూచించారు. అయితే కారు వద్ద ఉన్న మరో మహిళ వారి బంధువులే ఆమెను లోపల కూర్చొబెట్టి వెళ్ళారు. అద్దాలు పగుల గొడితే కోప పడతారని మొండికేసింది. అయితే మనిషి ప్రాణాల కన్నా కారు అద్దాలు గొప్పా అని భావించిన చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు పగుల గొట్టి ఆమెను బయటకు తీసారు. ఆమెకు నీళ్ళు తాగించారు.చైర్మెన్ నిర్ణయం తీసుకోవటంలో ఏ మాత్రం ఆలస్యం చేసి ఉన్నా ఆ మహిళ బతికేది కాదని పలువురు తెలిపారు.ఈ సందర్భంగాచైర్మెన్ కార్‌పార్కింగ్ వద్ద ఉంటున్న సెక్యూరిటి సిబ్బందిని ఎవరైనా కారు పార్కింగ్‌చేసి వెళ్ళే సమయంలో లోపుల ఎవ్వరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.శుక్రవారం ఏదైనా జరిగితే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అయితే సకాలంలో స్పందించిన చైర్మెన్ చొరవను పలువురు ప్రశంసించారు.

## ప్రభుత్వం పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించాలి

### - అనంతపురంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆందోళన

**అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం నగరంలోని రాంనగర్‌లో గల సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు,



డాక్యుమెంట్ రైటర్లు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ప్రభుత్వం పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రిజిస్ట్రేషన్లు జరగకుండా సబ్ రిజిస్ట్రార్.. మిగిలిన సిబ్బందిని కార్యాలయం నుంచి బయటకు రావాలని డిమాండ్ చేశారు. మరోవైపు డాక్యుమెంట్ రైటర్ల కార్యాలయాలను కూడా బంద్ చేయించారు. ప్రభుత్వ జీవో ప్రకారం భూములు ధరలు పెంచితే తమకు అభ్యంతరం లేదని కానీ వాస్తవ రూపంలో అధికారులు ఎక్కువ భూముల ధరలు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం రూరల్ పరిధిలోని పలు గ్రామాల్లో వంద శాతం పైగా భూముల ధరలను పెంచారని దీని వల్ల భూములు కొనాలంటే ఎవరైనా వెనకడుగు వేసే పరిస్థితి వస్తుందని వారు అభిప్రాయపడ్డారు. అధికారులు ఎందుకు ఇలా చేశారని నిలదీశారు. ప్రభుత్వం తక్షణమే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సబ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందించారు. స్పందించని పక్షంలో ఆందోళనల్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## అబ్దుల్ కలాం వరల్డ్ రికార్డు పురస్కారం సాధించిన మూడేళ్ల బాలుడు హిమాన్ష



**జగ్గయ్యపేట, జూన్ 2, ప్రభాతవార్త :** పిట్ట కొంచెం కూత ఘనం అనే సామెత చందాన వయసుతో పనిలేకుండా ప్రతిభ సర్వత్రా వర్ధిల్లుతుందనేందుకు నిదర్శనం ఏమిటంటే మూడేండ్ల బాలుడు అబ్దుల్ కలాం వరల్డ్ రికార్డులో లెజెండ్ స్థానంతో ఉత్తమ పురస్కారం సాధించాడు. ఇంగ్లీష్ రైమ్ చూడకుండా అతి తక్కువ సమయంలో చెప్పి ఈ బాలుడు తన ప్రతిభతో అబ్బురపర్చాడు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన బండి ఉదయ్-ప్రియాంక దంపతుల మూడేండ్ల కుమార్డు హేమాన్ష ఆన్‌లైన్ ద్వారా అబ్దుల్ కలాం వరల్డ్ రికార్డు సంస్థ నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నాడు. ఇంగ్లీష్ రైమ్ చూడకుండా అతి తక్కువ సమయంలో చెప్పి సంస్థ ప్రతినిధులను మంత్రముగ్ధుల్నిచేశాడు. బాలుడి ప్రతిభను గుర్తించిన సంస్థ ప్రతినిధులు అబ్దుల్ కలాం వరల్డ్ రికార్డు లెజెండ్ స్థానం కల్పిస్తూ ఉత్తమ పురస్కారం అందించి బాలుడి తలిదండ్రులను అభినందించారు. ఈసందర్భంగా షేర్‌మహ్మద్‌పేట వాసులతోపాటు నియోజకవర్గ పరిధిలోని పలువురు విద్యావంతులు, మేధావులు బాలుడిని అభినందిస్తూ, తలిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీలంకను మట్టికరిపించిన అఫ్ఘాన్




## ఆరువికెట్ల తేడాతో శ్రీలంక ఓటమి

**కొలంబో:** మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌లోభాగంగా హంబన్‌తొట్టయిలో జరుగుతున్న తొలివన్డేలో ఆతిథ్య జట్టు శ్రీలంకపై ఆఫ్ఘనిస్తాన్ విజయం సాధించింది. రషీద్‌ఖాన్‌లాంటి స్టార్‌స్పిన్నర్ లేకపోయినా ఆఫ్ఘన్లు లంకేయులకు భారీ షాక్ ఇచ్చారు. యువ ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ 98 బంతుల్లో 98 పరుగులుచేసారు. 11 ఫోర్లు, రెండు సిక్స్‌లతో చెలరేగాడు. వన్‌డౌన్ బ్యాటర్ రహ్మత్‌షా 55 పరుగులు చేసాడు. తమకంటే పటిష్టంగా ఉన్న లంకజట్టును ఆరువికెట్ల తేడాతో ఓడించారు. ఫలితంగా మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆఫ్ఘనిస్తాన్ 1:0 ఆధిక్యంలోకి వెళ్లింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక చరిత్ అసలంక 95 బంతుల్లో 91పరుగులుచేసాడు. 12 ఫోర్లు తన ఖాతాలో వేసుకున్నాడు.

ధనుంజయ డిసిల్వా 59 బంతుల్లో 51 పరుగులు చేసి ఐదుఫోర్లు సాధించాడు. అర్థసెంచరీలతో రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 268 పరుగులుచేసి ఆలౌట్ అయింది. లంక ఇన్నింగ్స్‌లో పథుమ్ నిస్సంక 38, దుషన్ హేమంత 22 ఓమోస్తరుగా ఆడారు. మిగిలిన బ్యాటర్లంతా విఫలం అయ్యారు. ఆఫ్ఘన్ బౌలర్లలో ఫజల్ హక్ ఫారూకీ, ఫరీద్ అహ్మద్ మాలిక్ చెరో రెండు వికెట్లు, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, ముజీత్ ఉర్‌రెహ్మాన్ నూర్ అహ్మద్ మహ్మద్ నబీ తలో వికెట్ తీసాడు. ఒకమోస్తరు లక్ష్యంతో ఆఫ్ఘనిస్తాన్ తొలినుండే అద్భుతంగా ఆడి మరో 19 బంతులుండగానే విజయతీరాలకు చేరింది. ఓపెనర్ రహ్మనుల్లా గుర్బాజ్ 14 విఫలం అయినా ఇబ్రహీం జద్రాన్, రహ్మత్‌షా రెండో వికెట్‌కు 146 పరుగులుజోడించి ఆఫ్ఘనిస్తాన్ విజయాన్ని ఖరారుచేసారు. చివరిలో కెప్టెన్ హస్మతుల్లా షాహిది 38 మహ్మద్‌నబీ 27 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచారు.

అంతేకాకుండా ఆఫ్ఘన్‌ను గెలిపించారు. ఐపిఎల్‌లో సిఎస్కేకు ఆడిన మతీష పతిరణ ఈ మ్యాచ్‌లో తేలిపోయాడు. ఈమ్యాచ్‌ద్వారానే అంతర్జాతీయ వన్డేక్రికెట్‌లోకి అడుగిడిన పతిరణ 8.5 ఓవర్లలో 66 పరుగులిచ్చి ఒక వికెట్‌మాత్రమే తీసాడు. లంక బౌలర్లలో కసున్‌రజితరెండు లహీరుకుమార ఒక వికెట్ తీసాడు. పతిరణతోపాటు అరంగేట్రంచేసిన స్పిన్నర్ దుషన్ హేమంత కూడా భారీ పరుగులు ఇచ్చాడు. ఫలితంగా ఆఫ్ఘనిస్తాన్ 46.5 ఓవర్లలోనే 4 వికెట్లనష్టానికి 269 పరుగులుచేసి విజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్‌లో ఇదే వేదికపైనాలుగున రెండో వన్డే, జూన్ ఏడున మూడోవన్డే జరుగుతుంది.




## స్పిన్నర్ అశ్విన్‌ను ఊరిస్తున్న రికార్డు

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మరో ఐదురోజుల్లో ప్రారంభం కానుండగా టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఒక కీలకమైలురాయికి చేరుకున్నాడు. ఫైనల్‌మ్యాచ్‌లో అశ్విన్‌మూడు వికెట్లు తీస్తే రికార్డుసాధిస్తాడు. టీమిండియా తరపున 700 వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలుస్తాడు. భారత్ తరపున అన్ని ఫార్మాట్లలోకలిపి అనిల్‌కుంబ్లే, హర్భజన్‌సింగ్‌లు మాత్రమే 700 పైచిలుకు వికెట్లుతసారు. టీమిండియా తరపున అనిల్‌కుంబ్లే 956 వికెట్లు తీయగా హర్భజన్‌సింగ్ 711 వికెట్లుతీసి రెండో స్థానంలో ఉన్నాడు. 697 వికెట్లతో రవిచంద్రన్ అశ్విన్‌మూడో స్థానంలోనిలిచాడు. కుంబ్లే కేవలం టెస్టులు, వన్డేలు మాత్రమే ఆడాడు. హర్భజన్, రవిచంద్రన్ అశ్విన్‌లు టెస్టు,వన్డే, టి20 ఫార్మాట్లలో ఈవికెట్లుతీసారు. అశ్విన్ ఇప్పటివరకూ భారత్ జట్టులో 270 మ్యాచ్‌లు ఆడాడు. 350 ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌చేసి 697 వికెట్లు తీసాడు. ఇప్పటివరకూ మొత్తం 92 మ్యాచ్‌లు ఆడిన అశ్విన్ 174 ఇన్నింగ్స్‌లో 23.93 సగటుతో 474 వికెట్లుతీసాడు. అయితే ఓవల్ మైదానంఎక్కువగా పేస్‌కు అనుకూలంగా ఉండటంతో అశ్విన్‌కు తుదిజట్టులోఛాన్స్ ఉంటుందా అన్నది చూడాలి.

## ఎంతకాలం ఈ అవమానం?

### క్రికెట్ ఆస్ట్రేలియాపై వార్నర్ ధ్వజం



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్‌కు ముందు ఆస్ట్రేలియా స్టార్‌ఓపెనర్ డేవిడ్ వార్నర్ సంచలన వ్యాఖ్యలుచేసాడు. క్రికెట్ ఆస్ట్రేలియాపై మరోసారి విరుచుకుపడ్డాడు. తనపట్ల క్రికెట్ ఆస్ట్రేలియా అనుసరిస్తున్న తీరు అవమానకరంగా ఉందని అంతగా క్షమించలేని నేరం ఏంచేసానని ప్రశ్నించాడు. బాల్ ట్యాంపరింగ్ ఉదంతంలో వార్నర్‌పై క్రికెట్ ఆస్ట్రేలియా రెండేళ్ల నిషేధం విదించి కెప్టెన్సీపై జీవితకాలం నిషేధం విధించింది. బాల్ ట్యాంపరింగ్‌లో వార్నర్‌తోపాటు ఉన్న స్టీవ్‌స్మిత్‌ను మాత్రం క్రికెట్‌ఆస్ట్రేలియా చూసీ చూడనట్లు వదిలేసింది. దాంతో ఆతడు మళ్లీ టీమ్‌వైస్‌కెప్టెన్ అయి ప్యాట్‌కమిన్స్ గైర్హాజరీలో జట్టునుకూడా సారదిగా నడిపించాడు. దీనితో తీవ్ర అసహనానికి గురైన వార్నర్ క్రికెట్ ఆస్ట్రేలియా విధించిన కెప్టెన్సీ బ్యాన్‌పై రివ్యూ పిటిషన్‌ను దాఖలుచేసాడు. ముగ్గురుసభ్యులతోకూడిన ప్యానెల్ కేసును బహిరంగంగా విచారణచేపట్టాలని నిర్ణయించడంతో వర్నార్ ఆపిటిషన్ విత్‌డ్రాచేసాడు. మరిచిపోయే అంశాలను పదేపదే గుర్తుచేసుకోడం తనకు ఇష్టం ఉండదన్నాడు. నావిషయంలో సీఏ తీరు నవ్వులాటగా ఉంది. బోర్డులో ఒక్కరు కూడా పారదర్శకంగా లేరని, ఎవరూ జవాబుదారీగా ఉండకూడదని, ఎవరూ నిర్ణయం తీసుకోకూడదనుకున్నారని సీఏ పాలనలో స్పష్టంగా నాయకత్వ లోపం కనిపించిందని, వదిలేద్దామని అనుకున్న ప్రతిసారీ సీఏ పెద్దలు బయటకు తవ్వుతున్నారని ఆరోపించాడు. ఈవైఖరి నన్ను చికాకుకు గురిచేసాయని,అంతా అగౌరవం,అవమానంగా అనిపించిందన్నాడు. నాబ్యాటింగ్‌సత్తాను దెబ్బతీసిందని, ఆటపై దృష్టిపెటట్టలేకపోయానన్నాడు. ఫిబ్రవరిలో మొత్తం డ్రామా ప్రారంభంఅయిందని, ఇప్పటికీ కొనసాగిస్తున్నదని వార్నర్ అసహనం వ్యక్తంచేసాడు.




## టెస్ట్‌ఛాంపియన్ ఫైనల్‌కు కొత్తజెర్సీతో టీమిండియా

**న్యూఢిల్లీ:** టీమిండియా జెర్సీ స్పాన్సర్ మారింది. బైజూస్ కంపెనీ టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరించింది. ఇపుడు గ్లోబల్‌స్పోర్ట్స్‌వేర్ బ్రాండ్ అడిడాస్ ఆస్థానం భర్తీచేసింది. ఐదేళ్లకాలానికి జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. ఈ మేకు బిసిసిఐకి రూ.350 కోట్లను అడిడాస్ చెల్లిస్తోంది. టెస్ట్‌మ్యాచ్ జెర్సీలు నీలిరంగు ఫాంట్‌లో కొద్దిగా షేడ్స్‌తో ఉంటాయి. అలాగే వన్డే ఫార్మాట్ జెర్సీ భుజాలపై మూడు తెల్లటిచారలు ఉంటాయి. క్లాసిక్‌బ్లూకలర్‌తో ఈజెర్సీలుంటాయి. ఇక టి20 జెర్సీకి కాలర్‌లేదు. కొద్దిగా డార్క్ బ్లూకలర్‌తో షోల్డర్‌పై అదే తెల్లని చారలతో ఈ జెర్సీ ఉంది. అండర్19నుంచి భారత సీనియర్‌జట్టువరకూ పురుషులు, మహిళాక్రికెటర్లకు అడిడాస్ జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరిస్తుంది. జెర్సీలను ముంబయిలో ఆవిష్కరించారు. వాంఖడే స్టేడియంలో డ్రోన్లసాయంతో టీమిండియా మూడు పార్మట్లలో ధరించేజెర్సీలను ఎగురవేసారు. ఈ విడియోలు,ఫోటోలు సోషల్‌మీడియాలో చక్కర్లుకొట్టాయి. ఐసిసి ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌పోటీల్లో కొత్త జెర్సీతోనే టీమిండియా ఆడుతుంది.

## యాషెస్‌కంటే టెస్ట్‌ఛాంపియన్ మాకు ముఖ్యం

### స్లెడ్జింగ్ హీరో నాథన్ లైయాన్



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా క్రికెట్‌టీమ్ అంటేనే స్లెడ్జింగ్‌కు మారుపేరుగా చెపుతారు. ప్రతి సిరీస్‌కు ముందు సిరీస్‌లో మ్యాచ్ మధ్యలో మ్యాచ్‌పూర్తయ్యాక కూడా ఆసీస్ ఆటగాళ్లు స్లెడ్జింగ్‌కు పాల్పడతారని పేరుంది. ప్రత్యర్థి జట్ల ఆటగాళ్ల మానసిక స్థితిని దెబ్బతీసి ఏకాగ్రత కోల్పోయేలాచేయడంలో ఆ జట్టు ఆటగాళ్లు దిట్ట. ఆ జట్టు మాజీలు సైతం ఆసీస్ ఆడబోయే సిరీస్‌లకు ముందు తమదైన శైలిలో కామెంట్లు చేసి ప్రత్యర్థులను ఒత్తిడిలోకి నెట్టే ప్రయత్నాలుచేస్తారు. మరో ఐదురోజుల్లో భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో భారత శిబిరంపై ఒత్తిడిపెంచేలా ఆ జట్టు ప్రస్తుత ఆటగాళ్లు, మాజీలు కోచింగ్ సిబ్బంది గతంలోనే వ్యాఖ్యలుచేసారు. స్టీవ్‌స్మిత్, ఆసీస్ సహాయకకోచ్ డానియల్ వెటోరీ తదితరులు టీమిండియా తుదిజట్టుపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ సైతం పుజారా విరాట్‌కోహ్లీలతో జాగ్రత్తగా ఉండాలని ఆసీస్ ఆటగాళ్లను హెచ్చరించాడు. ఇదే జాబితాలో ఇపుడు స్పిన్నర్ నాథన్ లైయాన్‌కూడా చేరాడు. ఆసీస్‌సన్నద్ధతపై మాట్లాడిన ఇతడు యాషెస్‌కంటే తమకు వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌ఫైనల్ ముఖ్యమని అన్నాడు. ఫైనల్‌ముగిసాకే మేం యాషెస్‌సిరీస్ ఆడతామని, ప్రస్తుతం టెస్టుఛాంపియన్‌షిప్ ముఖ్యమని ఇదే అతిపెద్ద సవాల్ అన్నాడు. మా క్రికెట్‌సీజన్ ఈమ్యాచ్‌నుంచే ప్రారంభం అవుతుందని ఇందుకోసం సిద్ధంగా ఉన్నామని, అన్నాడు. భారత్‌తో జరిగిన గత టెస్టుసిరీస్‌లో ఓడిపోయామని ప్రస్తుతం ఇరుజట్లు నాణ్యమైన ప్లేయర్లతోనే మైదానంలోకి దిగుతున్నాయని ఇది మంచిపోరు అవుతుందన్నాడు. భారత టీమ్‌లో క్లాస్‌ప్లేయర్లున్నారని, మంచి పేస్ దళం కూడా ఉందని, మా జట్టులో కూడా కీలక ప్లేయర్లు ఉన్నారన్నాడు. విజయం సాధించేందుకే మేం యత్నాలుచేస్తామని లైయాన్ అన్నాడు.

# స్పైస్‌జెట్‌కు హైకోర్టు ఝలక్

**న్యూఢిల్లీ, జూన్ 2:** దేశీయ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ మాజీ యజమాని, సన్ గ్రూప్‌కు చెందిన కళానిధి మారన్‌కు రూ.380 కోట్లు చెల్లించాలని ఢిల్లీ హైకోర్టు బడ్జెట్ ఎయిర్‌లైన్‌ను ఆదేశించింది. కోర్టు వెలువరించిన తీర్పు అజయ్ సింగ్ నేతృత్వంలోని స్పైస్‌జెట్‌కు పెద్ద ఎదురుదెబ్బని చెప్పాలి. దీంతో పాటు స్పైస్‌జెట్ ఆస్తుల వివరాలను నాలుగు వారాల్లోగా సమర్పించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. అద్దెదారులతో స్పైస్‌జెట్ సమస్యలు కొనసాగుతున్నప్పటికీ, డిసెంబర్ త్రైమాసికంలో ఆదాయం నాలుగు రెట్లు పెరిగి రూ.106.8 కోట్లకు చేరుకుంది. స్పైస్‌జెట్ ప్రస్తుత ప్రమోటర్ అజయ్ సింగ్‌కు, కళానిధి మారన్ కుటుంబానికి మధ్య జరుగుతున్న సుదీర్ఘ కేసులో ఢిల్లీ హైకోర్టు తాజాగా తీర్పును వెలువరించింది. కళానిధి మారన్, అతని సంస్థ కెఎఎల్ ఎయిర్‌వేస్‌కు కాంట్రాక్ట్‌గా బకాయిపడిన కన్వర్టిబుల్




వారెంట్‌లు, ప్రాధాన్యత షేర్‌లను జారీచేయడంలో స్పైస్‌జెట్ వైఫల్యం కారణంగా నష్టపోయినట్లు ఆరోపిస్తూ కళానిధి మారన్ 2017లో స్పైస్‌జెట్‌పై దావా వేశారు. అయితే దావా తర్వాత విమానయాన సంస్థ స్పైస్‌జెట్ కళానిధి మారన్, కెఎఎల్ ఎయిర్‌వేస్‌కు చెల్లించాల్సిన 579.08 కోట్ల రూపాయలు అసలు మొత్తాన్ని చెల్లించింది. అయితే ఈ క్రమంలో చెల్లించాల్సిన వడ్డీ అలాగే మిగిలిపోయింది. అక్టోబరు 2020 నాటికి వడ్డీ బకాయి మొత్తం 242 కోట్ల రూపాయలకు చేరుకుంది. అది కాస్త 2023 ఫిబ్రవరిలో 362 కోట్ల రూపాయలకు పెరిగింది. అయితే ఈ మొత్తాన్ని వెంటనే చెల్లించాల్సిందిగా ఢిల్లీ హైకోర్టు తాజాగా ఆదేశించింది.

## టాప్‌గేర్‌లో ఈవీ-టూవీలర్ల సేల్స్

**ముంబై, జూన్ 2:** దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ పెరిగింది. కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ టూ వీలర్, త్రీ వీలర్, ఫోర్ వీలర్లను వాడకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. పలు రాయితీలను కూడా అందించడంతో నెల నెలకు వాటి అమ్మకాలు పెరుగుతున్నాయి. మరో పక్క జూన్ నుంచి వీటి ధరలు పెరగనున్నాయంటూ వచ్చిన వార్తల నేపథ్యంలో మే నెలలో వీటి అమ్మకాలు బాగా పెరిగాయి. ధరలు పెరగకముందే వాహనాలు కొనేసుకోవాలన్న ఉద్దేశం కస్టమర్లలో ఉండడంతో ముఖ్యంగా టూవీలర్ల అమ్మకాలు జోరందుకున్నాయి. ఈ నేపథ్యంలో మే నెలలో వాటి అమ్మకాలు 57శాతం పెరిగాయి. ఆ ఒక్క నెలలోనే లక్ష ఈ-టూవీలర్లు రిజిస్టర్ అయ్యాయి. జూన్ నెలలో ఎలక్ట్రిక్ టూ వీలర్ల ధరలు 15 నుంచి 20శాతం పెంచాయి. ఏథర్, ఓలా ఎలక్ట్రిక్, ఆంపెర్, టివిఎస్ మోటార్ సహా అన్ని ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులు ఈ నెల 1 నుంచే సగటున రూ.15 వేల నుంచి 30వేల వరకు ధరలను పెంచాయి.



ఇన్నాళ్లూ ఎలక్ట్రిక్ టూవీలర్స్ తయారీదారులకు ఇచ్చిన సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం కోత పెట్టడమే ధరల పెంపునకు కారణమైంది. కేంద్రం ఫాస్టర్ అడాప్షన్ అండ్ మాన్యుఫ్యాక్టరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ అండ్ హైబ్రిడ్ వెహికిల్స్ (ఫేమ్) 2 పథకంలో ఇపుడు సవరణలు చేసింది. ఈ మార్పులు జూన్ 1 నుంచే అమల్లోకి వచ్చాయి. దాంతో కంపెనీలకు ఇప్పటి వరకూ అందిన రాయితీలు భారీగా తగ్గిపోతుండగా ఆ భారాన్ని ఆయా సంస్థలు వినియోగదారులపైనే మోపనున్నాయి. వేరియంట్‌ను బట్టి టివిఎస్ ఎలక్ట్రిక్ 17-22 వేల రూపాయల మధ్యలో ధరలు పెంచింది.

## అదానీ భారీ డీల్ రద్దు

**ముంబై, జూన్ 2:** చాలా కాలం తర్వాత హిండెన్‌బర్గ్ నివేదిక ఆరోపణల నుంచి అదానీ గ్రూప్ కొంత ఉపశమనం పొందింది. అయితే ఆందోళనలు మాత్రం పూర్తిగా తొలగిపోలేదు. అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ విభాగమైన అదానీ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌లో మాక్వేరీ ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్‌కు చెందిన రెండు టోల్ స్ట్రెచ్‌లను వరుసగా రూ.3,110 కోట్లకు కొనుగోలు చేసే ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు వెల్లడైంది. దీనికి ముందు 2022 ఆసగ్టులో గుజరాత్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ లిమిటెడ్‌ని కొనుగోలు చేయనున్నట్లు అదానీ సంస్థ అప్పట్లో వెల్లడించింది. షేర్ పర్చేజ్ అగ్రిమెంట్ ప్రకారం




షరతులతో సంతృప్తి చెందని కారణంగా షేర్ కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేయాలని నిర్ణయించినట్లు స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ తెలిపింది. హిండెన్‌బెర్గ్ నివేదిక వల్ల అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ ధర చుట్టూ ఉన్న ప్రస్తుత అస్థిరత పరిష్కారమయ్యే వరకు కొత్త రోడ్ ప్రాజెక్ట్‌లలో తాజా పెట్టుబడులు పెట్టదని ఫిబ్రవరిలో నివేదిక వెల్లడించిన విషయం విదితమే. ప్రస్తుతం ఈ ప్రణాళికలో భాగంగానే అదానీ వెనకడుగు వేశారా అని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. చిక్కుల్లో ఉన్న సంస్థ కొత్త ప్రాజెక్టులను తీసుకోవడానికి ముందుగా గంగా ఎక్స్‌ప్రెస్‌తో సహా ఇప్పటికే ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంపై దృష్టిపెడుతుందని నివేదిక పేర్కొంది.

# గరిష్టస్థాయికి పాకిస్థాన్ ద్రవ్యోల్బణం

**వాణిజ్యం**


**ఇస్లామాబాద్, జూన్ 2:** ఆర్థిక పతనం అంచుకు చేరుకుని నానా కష్టాలు పడుతున్న పాక్‌లో ఇప్పుడు ద్రవ్యోల్బణం రాకెట్‌లా దూసుకెళుతోంది. మే నెలలో వార్షిక ద్రవ్యోల్బణం ఏకంగా 37.97 శాతానికి ఎగబాకినట్లు అధికారిక డేటా వెల్లడించింది. నిల్వ ఆహారాలు, రవాణా ధరలు మే 2022 కంటే 50శాతానికిపైగా పెరిగాయి. గత 12 నెలల్లో సగటు ద్రవ్యోల్బణం 29.16గా ఉన్నట్లు పాకిస్థాన్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ గణాంకాలు చెబుతున్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుదల ప్రభావం పేదలు, మధ్యతరగతి కుటుంబాలపై దారుణ ప్రభావం చూపిస్తోందని, వారి ఆదాయం ఆవిరైపోతోందని కరాచీ ఫైనాన్షియర్ మొహమ్మద్ సోహైల్ తెలిపారు. పాకిస్థాన్‌లో యేళ్ల తరబడి జరిగిన ఆర్థిక దుర్వినియోగం ఆ దేశాన్ని ప్రమాదపుటంచుల్లోకి తీసుకెళ్లింది. దేశంలో నెలకొన్న రాజకీయ సంక్షోభం దీనికి మరింత ఆజ్యం పోసింది. ప్రతిపక్ష నేత, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ను గత నెలలో అరెస్టు చేయడం దేశవ్యాప్తంగా తీవ్ర హింసకు దారితీసింది. కొన్ని రోజుల పాటు మొబైల్ ఇంటర్నెట్‌ను బ్లాక్ చేశారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)తో ఒప్పందం చేసుకున్న 6.5 బిలియన్ డాలర్ల రుణం నెలల తరబడి నిలిచి



పోయింది. మరోవైపు పాకిస్థాన్ విదేశీ మారక నిల్వలు 4.2 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. ఈ సొమ్ము నెల రోజుల దిగుమతులకు కూడా సరిపోదు. ఈ నేపథ్యంలో ఈ సంక్షోభం నుంచి బయటపడే మార్గం తెలియక పాక్ ప్రభుత్వమే కాదు ప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. ప్రధాన మంత్రి షెబాజ్ షరీఫ్ ప్రభుత్వం వచ్చే వారం వార్షిక బడ్జెట్ సమర్పించనున్న నేపథ్యంలో జూన్30తో ముగిసే యేడాదికి ఇప్పటికే దాని వృద్ధి అంచనాలను ఐదు శాతం నుంచి 0.3శాతానికి తగ్గించింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలకు మధ్య మధ్యలో అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. చివరికి



సెన్సెక్స్ 118.57 పాయింట్లు పెరిగి 62,547.11 వద్ద నిలవగా, నిఫ్టీ 46.35 పాయింట్లు పెరిగి 18,534.10 పాయింట్ల వద్ద నిలిచింది. టాటాస్టీల్, మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి, భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, నెస్లే ఇండియా, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ, టిసిఎస్, ఇండస్‌ఇండ్‌బ్యాంకు, టెక్‌మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. తాష్కెంట్, నైరోబీ సహా ఆఫ్రికా, సెంట్రల్ ఏషియాలోని ఆరు కొత్త ప్రాంతాలకు నేరుగా విమానాలను నడపనున్నట్లు ఇండిగో తెలిపింది. ఈ యేడాదిలోనే సేవలు ప్రారంభం కానున్నట్లు వెల్లడించింది. కంపెనీ షేరు 1.50శాతం పెరిగి రూ.2,379 వద్ద నిలిచింది. హోం రెంటల్ ప్లాట్‌ఫాం నెస్ట్‌అవేను రూ.90 కోట్లకు ఆరమ్ ప్రాప్‌టెక్ పూర్తిగా కొనుగోలు చేయనుంది. శుక్రవారం ఆరమ్ ప్రాప్‌టెక్ షేరు విలువ 7.91శాతం పెరిగి 126.80 రూపాయల వద్ద నిలిచింది.

## హెచ్‌సిఎల్ టెక్‌లో వేతనాల కుదింపు

**ముంబై, జూన్ 2:** ప్రముఖ ఐటి కంపెనీ హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌లో ఉద్యోగులకు షాక్ తగిలింది. ఉద్యోగులకు యేటా వేతనాలు పెంచడం ఒక ఆనవాయితీ. కానీ ఇక్కడ దీనికి విరుద్ధంగా ఈ యేడాది కొందరు ఉద్యోగులకు సంస్థ వేతనాలు తగ్గించనుంది. 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో హెచ్‌సిఎల్ టెక్ లాభం 11శాతం పెరగడం విశేషం. కంపెనీ ఆశించిన మేర లాభాలు రాకపోవడమా లేక మరొక కారణమో కానీ వేరియబుల్ పే తగ్గించాలని నిర్ణయించింది. అయినప్పటికీ, సంస్థ నిర్ణయాన్ని సమర్థించే వారు కూడా లేకపోలేదు. ఎందుకంటే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితుల నేపథ్యంలో చాలా టెక్నాలజీ సంస్థలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. కానీ హెచ్‌సిఎల్ టెక్నాల.ఈ ఉద్యోగులను తొలగించకుండా, వేతన సవరణతోనే సరిపెడుతోంది. ఇందుకు సంబంధించి సంస్థ నుంచి ఉద్యోగులకు మెయిల్ అందింది. ఎంగేజ్‌మెంట్ ఫర్ ఫార్మెన్స్ బోనస్ (ఇపిబి)ను బెంచ్‌పై ఉన్న ఉద్యోగులకు ఇవ్వడం లేదని తెలిపింది. కరోనా సంక్షోభ సమయంలో అర్హులైన ఉద్యోగులకు 100 శాతం ఇపిబిని చెల్లించామని, కరోనా వైరస్ సమసిపోవడంతో ఈ విధానంలో మార్పులు చేసినట్లు సంస్థ స్పష్టం చేసింది. దీంతో కొందరు ఉద్యోగులకు వేతనాలు తగ్గనున్నాయి.



## వాటాదారులకు ఇన్ఫోసిస్ డివిడెండ్

**ముంబై, జూన్ 2:** మార్చ్‌తో ముగిసిన త్రైమాసిక ఫలితాలను వెలువరించిన ఇన్ఫోసిస్ తన ఇన్వెస్టర్లకు ఒక్కో షేరుపై రూ.17.50 ఫైనల్ డివిడెండ్ అందిస్తున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం అర్హత కలిగిన వాటాదారులకు కంపెనీ బోర్డు జూన్ 2, 2023న రికార్డు డేట్‌గా నిర్ణయించింది. షేర్ హోల్డర్ల ఖాతాల్లో జులై 3, 2023న డివిడెండ్ జమ అవుతుంది. కంపెనీ తీసుకున్న తాజా నిర్ణయం బ్రిటన్ ప్రధాని భార్యగా ఉన్న అక్షతా ముర్తికి భారీ మొత్తాన్ని అందించనుంది. రికార్డు తేదీలో కంపెనీ షేర్లను కలిగి ఉన్నవారు లిస్టెడ్ ఎంటిటి ప్రకటించిన డివిడెండ్ చెల్లింపుకు అర్హులు. అందువల్ల కంపెనీలో 1.07 శాతం వాటాలను కలిగి ఉన్న అక్షతా మూర్తి వద్ద 3,89,57,096 ఇన్ఫోసిస్ షేర్లు ఉన్నాయి. ఇవి ఆమెకు దాదాపు రూ.68,17,49,180 లేదా రూ.68కోట్లను డివిడెండ్ ఆదాయంగా పొందనున్నారు. 2023లో ఇన్ఫోసిస్ మొత్తంగా ఒక్కో షేరుకు రూ.34 డివిడెండ్ చెల్లించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14